RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :179 ఆదివారం , అక్టోబర్ 19, 2025, పేజీలు -20 వెల :5/-

# గ్రూప్-2 ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి: గ్రూప్-2 పరీక్షలో విజేతలకు ఇవాళ ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. విద్యార్థి,

## 783 మందికి గ్రూప్-2 నియమాక పత్రాలు అందజేత

నిరుద్యోగ యువత ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్న సీఎం.. అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో పదేళ్లు అధికారం చెలాయించిన వాళ్లు ఒక్కక్షణం కూడా నిరుద్యోగుల గురించి ఆలోచన చేయలేదని విమర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ పలు అంశాలపై మాట్లాడారు. 'అమరుల ఆశయ సాధనపై వాళ్లు ఆలోచన చేసి ఉంటే మీకు ఎనిమిదేళ్ల క్రితమే ఉద్యోగాలు వచ్చేవి. వాళ్ల కుటుంబంలో పదవులు భర్తీ చేసుకున్నారు తప్ప, గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదు. పదిహేనేళ్లుగా గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ జరగలేదంటే, ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా? ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మేం గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేశాం. గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించి ఇవాళ నియామక పత్రాలను అందిస్తున్నాం.' అని సీఎం రేవంత్ అన్నారు.



- మిగతా2లో



## పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరిస్తున్నాం

○ పంచాయతీ కార్యదర్శులకు మంత్రి సీతక్క హామీ

హైదరాబాద్, అక్టోబర్ 18, తెలంగాణ పత్రిక: ప్రజాభవన్‌లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్కను తెలంగాణ పంచాయత్ సెక్రటరీస్ ఫెడరేషన్ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు సమావేశమయ్యారు. దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరిస్తూ, సానుకూలంగా స్పందిస్తున్న మంత్రి సీతక్కను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ తమకు రూ. 104 కోట్ల బిల్లులు విడుదల చేయించడం,- మిగతా2లో

## బీసీలకు న్యాయం చేయాలంటే కేంద్రం బీసీ బిల్లును ఆమోదించాలి



హైదరాబాద్, అక్టోబర్ 18, తెలంగాణ పత్రిక:రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బీసీ బంద్ ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ప్రజాభవన్‌లో పర్యవేక్షించారు. ఆమెతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి కూడా పాల్గొన్నారు. అనంతరం ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఇతర నేతలతో కలిసి బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొన్నారు. రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నేతలు "జై బీసీ", "బీసీల ఐక్యత వర్ధిల్లాలి", "బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధిద్దాం" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క -మిగతా2లో

## బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మద్దతు ఇచ్చాక బిసి రిజర్వేషన్ల పెంపు ఆపే వారు ఎవరు..?



తెలంగాణ పత్రిక ప్రతినిధి: బిసి రిజర్వేషన్ల పెంపుపై ఢిల్లీలో కొట్లాడాల్సిన రెండు జాతీయ పార్టీలు బిసిలను మభ్యపెడుతూ గల్లీలో డ్రామాలు చేస్తున్నాయని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు విమర్శించారు. ఆ రెండు పార్టీలు బిసిలను అవమానిస్తున్నాయని అన్నారు.బిసి రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్, బిజెపి పార్టీలు డ్రామాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ మేరకు శనివారం ఎక్స్ వేదికగా రెండు పార్టీలపై విరుచుకుపడ్డారు. బిజెపి కేంద్రంలో అధికారంలో ఉంది... కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉంది.. ఈ రెండు పార్టీలు మద్దతు ఇచ్చాక, బిసి రిజర్వేషన్ల పెంపు ఆపే వారు ఎవరు..? అని ప్రశ్నించారు.. పార్లమెంట్‌లో బిజెపికి 240 మంది ఎంపిలు, కాంగ్రెస్‌కు 99 ఎంపిల -మిగతా2లో

## దండుపాళ్యం పాలన ఎవరిదో అందరికీ తెలుసు

బీఆర్ఎస్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఫైర్..



దండుపాళ్యం పాలన ఎవరిదో అందరికీ తెలుసని, అధికారంలేదన్న అసహనంతో కేబినెట్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్గత కుమ్ములాటలు కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై కట్టుకథలు అల్లి ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గత పాలనా వైఫల్యాలను దాచేందుకు మైండ్ గేమ్ ఆడుతున్నారని తెలిపారు. -మిగతా2లో

## ఖమ్మంలో బీసీ బంద్.. బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

2లో

## పోక్సో కేసుల పరంపర

●తల్లిదండ్రుల ఆందోళన

తెలంగాణ పత్రిక ప్రతినిధి: నగరంలోని సైదాబాద్‌లో పోక్సో కేసుల పరంపర కొనసాగుతోంది. సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో వరుసగా పోక్సో కేసులు నమోదు అవుతుండటం కలకలం రేపుతోంది. ఇటీవల జువైనల్ హోంలో ఆశ్రయం పొందుతున్న బాలురపై స్టాఫ్ గార్డ్ రెహమాన్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన రాష్ట్రంలో సంచలనం రేపింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు రెహమాన్‌ను అరెస్ట్ చేసి..అతడిపై సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఐదు పోక్సో కేసులు నమోదు అయ్యాయి. -మిగతా2లో

## మొజాంబిక్ ఘోర ప్రమాదం..

●బోటు బోల్తా పడి ముగ్గురు భారతీయుల మృతి



తెలంగాణ పత్రిక ప్రతినిధి: మొజాంబిక్‌లోని బీరా పోర్టు తీరంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భారతీయులతో ప్రయాణిస్తున్న ఒక బోటు బోల్తా పడటంతో ముగ్గురు ప్రాణాలు మృతి చెందారు. మరో ఐదుగురు గల్లంతయ్యారు. ఈ ఘటనను మొజాంబిక్‌లోని భారత హైకమిషన్ అధికారికంగా ధ్రువీకరించింది. సముద్రంలో లంగరు వేసి ఉన్న ఒక ఆయిల్ ట్యాంకర్‌లోకి సిబ్బందిని తరలించేందుకు 14 మంది భారతీయులతో ఒక బోటు బయలుదేరింది. శుక్రవారం బీరా పోర్టు సమీపంలో ఈ సిబ్బంది బదిలీ ప్రక్రియ జరుగుతుండగా 2లో

## పాకిస్థాన్‌పై రషిద్ ఖాన్ తీవ్ర ఆగ్రహం

క్రికెటర్లు రషీద్ ఖాన్, మహ్మద్ నబీ తీవ్రంగా ఖండించారు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిలో ముగ్గురు ఆఫ్ఘనిస్థాన్ క్రికెటర్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటనపై క్రికెటర్లు రషీద్ ఖాన్, మహ్మద్ నబీ తీవ్రంగా ఖండించారు. పాకిస్థాన్ వైమానిక దాడిలో ముగ్గురు క్రికెటర్లు సహా 10 మంది ప్రాణాలు కోల్పోవడం చాలా బాధగా ఉందని రషీద్ ఖాన్ అన్నారు. ప్రపంచ వేదికపై దేశం కోసం ప్రాతినిధ్యం వహించాలని కలలు కన్నారని.. కానీ వారు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదం అని రషీద్ ఖాన్ పేర్కొన్నారు. మరో అంతర్జాతీయ ఆటగాడు మహ్మద్ నబీ మాట్లాడుతూ.. -మిగతా2లో

## బంద్‌తో ప్రధానికి కనువిప్పు కలగాలి



తెలంగాణ పత్రిక ప్రతినిధి: బిసి రిజర్వేషన్ల విషయంలో ఇదే చిత్తశుద్ధితో కేంద్రం వరకు వెళ్దామని తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అన్ని పార్టీలు అంగీకరించాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం బిసి ఐకాస నిర్వహించిన ధర్నాలో మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిసి సంఘాల బంద్‌కు అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తుందని అన్నారు. ఈ బంద్‌కు ఇతర పార్టీల మద్ధతును స్వాగతిస్తున్నామని తెలిపారు. బిసి రిజర్వేషన్లను తమిళనాడులో అడ్డుకోనప్పుడు తెలంగాణలో అడ్డుకోవడం న్యాయమా? అని ప్రశ్నించారు. బిసి రిజర్వేషన్ల అంశం కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని ప్రజలకు తెలుసని అన్నారు. కేంద్రం తలుచుకుంటే ఒక్కరోజులో చట్టరూపం దాల్చుతుందని పేర్కొన్నారు. సంపూర్ణ బంద్ వల్ల ప్రధానికి కనువిప్పు కలుగుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా బిసి రిజర్వేషన్ల అంశాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లతో 50 శాతం దాటినప్పుడు బిసి రిజర్వేషన్లకు అడ్డంకి ఎందుకు: మంద



తెలంగాణ పత్రిక ప్రతినిధి: బిసి రిజర్వేషన్ల అంశం బలహీనవర్గాల డిమాండ్ అని మంద కృష్ణ మాదిగ తెలిపారు. బిసి రిజర్వేషన్లు తెలంగాణ పౌర సమాజం అంగీకరిస్తున్న అంశమని, తెలంగాణ సంపూర్ణ బంద్‌తో దేశానికి సంకేతం పంపినట్లుగా ఉందని పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్ల కోసం చేసిన ధర్నాలో మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అగ్రకులాల పేదల పేరుతో ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు అమలు చేశారని, ఇడబ్లుఎస్ రిజర్వేషన్లలో భాగంగా పది శాతం అమలు చేస్తున్నారని,అగ్రకులాల పేదల జనాభాకు మిగతా2లో



## బీసీ రాజ్యాధికారం కోసం ఉద్యమాలు చేద్దాం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యమైందో బీసీ రాజ్యాధికారం కూడా అలాగే సాధ్యం అవుతుందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆశయాన్ని ముద్దాడే వరకు ఐక్యంగా ఉద్యమాలు చేద్దామని బీసీ వర్గానికి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని జూబ్లీ బస్ స్టేషన్, సికింద్రాబాద్ లో బీసీల బంద్ లో ఈటల పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలిపిందని చెప్పారు. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద 'తెలంగాణ బంద్ (బీసీ బంద్)' లో పాల్గొని మద్దతు తెలిపినట్లు వివరించారు. -మిగతా2లో

## బీసీగా మారిన ప్రధాని మోదీ.. బీసీ రిజర్వేషన్లకు అడ్డు పడుతున్నారు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: కులగణన ఆధారంగా బీసీల రిజర్వేషన్ల కోసం శాసన సభలో అన్ని పార్టీల ఆమోదం తీసుకొని హైకోర్టు, సుప్రీం కోర్టు ద్వారా న్యాయం కోసం ముందుకెళ్లామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. సత్తుపల్లిలో చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజల మనోభావాలకు తగ్గట్టుగా రాజ్యాంగబద్ధంగా అందరి కీ సమన్యాయం జరిగి, రాజ్యాధికారం కల్పించాలనేదే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉద్దేశమని పేర్కొన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టారని మంత్రి తుమ్మల గుర్తు చేశారు.అందరికీ విద్యా, ఉద్యోగం కల్పించాలనే గొప్ప సామాజిక విప్లవం కోసం రాహుల్ గాంధీ మేనిఫెస్టో రూపొందించారని మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. కొద్ది తేడాతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేక పోయిందని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలకు ఇచ్చిన మాట ప్రకామరమే..బీసీ రిజర్వేషన్ల కోసం -మిగతా2లో

## దండుపాళ్యం పాలన ఎవరిదో అందరికీ తెలుసు..

-మొదటి పేజీ తరువాయి: ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులందరిదీ ఒకటే జెండా, ఒకటే అజెండా అని, గత 20 నెలల్లో రాష్ట్రానికి రూ. 3.2 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని శ్రీధర్ బాబు గుర్తు చేశారు. తమ పాలన అభివృద్ధే లక్ష్యంగా నడుస్తుందని, ఎలీ లిల్లీ లాంటి అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణకు రావడం తమ కృషికి నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలోని అంతర్గత కుమ్ములాటల్ని కప్పిపుచ్చుకోవడానికి తమపై బురద చల్లడం మానాలని హితవు పలికారు . విజ్ఞులైన ప్రజలు మీ మైండ్ గేమ్‌లను నమ్మరని గుర్తుంచుకోవాలని, రాజకీయాలను పక్కన పెట్టి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని బీఆర్ఎస్ నేతలకు విజ్ఞప్తి చేశారు. గత ఆర్థిక సంవత్సరం తొలి 6 నెలల్లో రూ. 12, 864 కోట్ల ఎఫ్‌డీఐలు తెలంగాణకు వచ్చాయన్నారు. 33 శాతం పెరుగుదలతో దేశంలో టాప్ 3 అర్బన్ ఎఫ్‌డీఐ కేంద్రాల్లో హైదరాబాద్ ఉందని తెలిపారు. పరిశ్రమల జీఎస్‌వీఏ రూ. 2.77 లక్షల కోట్లకు పెరిగిందని, ఇది జాతీయ సగటు కంటే ఎక్కువని పేర్కొన్నారు.

## గ్రూప్-2 ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి

-మొదటి పేజీ తరువాయి: 'మిమ్మల్ని తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేసే బాధ్యత టీజీపీఎస్సీ తీసుకుంది. మీరు.. మేము వేరు కాదు. మీరే మేము.. మేమే మీరు. చీకటి రోజులు పోవాలి.. నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని గ్రూప్ 1 విషయంలో సమస్యలన్నింటినీ ఎదుర్కొని నియామక పత్రాలు అందజేశాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. గత పాలకులు ఉద్యోగాల భర్తీని అడ్డుకునేందుకు కేసులు వేసి అక్రమ సంపాదనతో ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా వ్యవస్థతో మాపై బురద జల్లే ప్రయత్నం చేశారు. అలాంటి ఏ వ్యవస్థ మాకు లేదు.. మా వ్యవస్థనే మీరు.. ఆ వ్యవస్థలో మీరే మా కుటుంబ సభ్యులు. ఇప్పటి వరకు మీరు సామాన్యులు.. ఈ రోజు నుంచి మీరు ఆఫీసర్స్. మీ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి రైజింగ్ తెలంగాణ 2047 విజన్ డాక్యుమెంట్ కు అనుగుణంగా పనిచేయాలి. దేశంలోనే తెలంగాణను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలి. రక్తం చెమటగా మార్చి మిమ్మల్ని ఇంతవాళ్లను చేసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు. నిస్సహాయులకు సహాయం చేయండి.. పేదలకు అండగా నిలవండి. గత పాలకుల పాపాల పుట్ట పగులుతోంది. వాళ్ల దోపిడీ గురించి మేం చెప్పడం కాదు..వాళ్ల కుటుంబ సభ్యులే చెబుతున్నారు. హాస్టల్స్ లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయితే వాళ్లు పైశాచిక ఆనందం పొందుతున్నారు. సెంటిమెంట్ తో మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్నారు. అలాంటి వారి పట్ల మీరు జాగ్రత్తగ ఉండాలి. ఎలాంటి ప్రమాద ఘటనలు జరగకుండా, ఫుడ్ పాయిజన్ తో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా చూడాలి. సమర్థవంతంగా పనిచేసి ఆదర్శంగా నిలవాలి.' అని కొత్తగా ఉద్యోగాల్లో నియమితులైన వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరిస్తున్నాం

-మొదటి పేజీ తరువాయి: డిప్యూటేషన్‌లకు అనుమతి ఇవ్వడం వంటి నిర్ణయాలు తీసుకున్నందుకు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ. శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర కోశాధికారి ఎం. శశిధర్, రాష్ట్ర నాయకులు ఎం. హరికృష్ణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి. శివకుమార్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సాపాటి పాండు తదితరులు మంత్రి సీతక్కను కలసి పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ కాలం గణన, ప్రొబేషన్ డిక్లరేషన్, ఔట్సోర్సింగ్ విధానం రద్దు చేసి ఓపిఎస్ లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరణ, స్పోర్ట్స్ కోటా కింద ఎంపికైన 98 మంది అభ్యర్థులను విధుల్లోకి తీసుకోవడం, టిఆర్ఎస్ హయంలో 16 రోజుల సమ్మె కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించడం, మెడికల్ బిల్లుల క్లియరెన్స్, స్పౌస్, మ్యూచువల్ ట్రాన్స్ఫర్లకు అనుమతి, ఎక్స్ సర్వీస్ మెన్ పే ఫిక్సేషన్ వంటి అంశాలను వివరించారు. పంచాయతీ కార్యదర్శుల వినతి పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజనకు సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాఖ స్థాయిలో పరిష్కరించదగిన సమస్యలపై వెంటనే ఫైలు సిద్ధం చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యలన్నింటికీ న్యాయమైన పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, త్వరలోనే పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అన్ని అంశాలపై నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్కకు పంచాయతీ కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీలకు న్యాయం చేయాలంటే కేంద్రం బీసీ బిల్లును ఆమోదించాలి

-మొదటి పేజీ తరువాయి: అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చే ఉద్దేశ్యంతో శనివారం బీసీ బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని బందును విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ "బీసీ రిజర్వేషన్ల కోసం మా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. అందుకే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి, కులగణన ప్రక్రియను ఎక్కడా లోపం లేకుండా పూర్తి చేశాం. బీసీ రిజర్వేషన్ల పెంపు కోరుతూ అసెంబ్లీలో బిల్లును ఆమోదించామని, కానీ ఆ బిల్లు ఆరు నెలలుగా కేంద్రం వద్ద పెండింగ్లో ఉందని పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయకుండా బిల్లును నిలిపి వేస్తోందని ఆమె విమర్శించారు. బిజెపి పార్టీ రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తోందన్నారు. తెలంగాణలోని బిజెపి నేతలు బీసీ రిజర్వేషన్లకు మద్దతిస్తామంటారు, కానీ ఢిల్లీలో వారి పెద్దలు 'నో' అంటారు. బీసీ అని చెప్పుకునే ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ బీసీ బిల్లుకు వెంటనే ఆమోదం తెలపాలని సీతక్క డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో బిజెపి, బిఆర్ఎస్ నేతలకు మాట్లాడే నైతిక హక్కు లేదు. కులగణనలో పాల్గొనని వారు బీసీల హక్కులపై మాట్లాడడం హాస్యాస్పదం. వారికి ప్రజలే సమాధానం చెబుతారని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మద్దతు ఇచ్చాక బిసి రిజర్వేషన్ల పెంపు ఆపే వారు ఎవరు..?

-మొదటి పేజీ తరువాయి: రిజర్వేషన్ల బిల్లు అడ్డుకునేది ఎవరు..? అని అడిగారు. ఆరుసార్లు జనాభా లెక్కింపు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏనాడూ బిసి గణన చేయలేదని, బిజెపి అయితే ఏకంగా జన గణనను నాలుగేళ్లుగా వాయిదా వేస్తూ వస్తున్నదని పేర్కొన్నారు. - రాజమండ్రిలో దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ పై కేసు మరిన్ని కనుగొనండి లైఫ్ స్టైల్ బ్లాగ్ వ్యవసాయ ఉత్పత్తులు ఈ-పేపరు చందా క్రీడా పరికరాలు కెరీర్ మార్గదర్శకత్వం వీడియో వార్తలు సేవ ఆధ్యాత్మిక కంటెంట్ స్థానిక టూర్ ప్యాకేజీలు ఆరోగ్య బీమా జిల్లా వార్తలు గడిచిన 35 ఏళ్లల్లో ఈ దేశాన్ని కాంగ్రెస్ 15 ఏళ్లు, బిజెపి 17 ఏళ్లు పాలిస్తే ఏనాడు ఈ రెండు పార్టీలకు బిసిలు గుర్తుకు రాలేదని విమర్శించారు. కానీ, ఇప్పుడు రెండు జాతీయ పార్టీలు బిసిలపై కపట ప్రేమ నటిస్తున్నాయని ఆరోపించారు. కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖ ఉండాలని 2005లోనే కోరిన ఏకైక నేత కెసిఆర్ అని, రిజర్వేషన్లు పెంచాలని రెండుసార్లు అసెంబ్లీలో తీర్మానం చేసి పంపారని, స్వయంగా ప్రధానిని కలిసి విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. అయినా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చలనం రాలేదని, ఇప్పటికీ రిజర్వేషన్లు పెంచలేదు... బిసి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయలేదని అన్నారు. 'జితానీ ఆబాదీ ఉత్నా హక్' అని నినదించే రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ప్రైవేట్ మెంబర్ బిల్లు ఎందుకు పెట్టడం లేదు..? అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి గానీ, బండి సంజయ్ గానీ, ఎనిమిది మంది బిజెపి ఎంపిలు గానీ ఎందుకు కేంద్రంపై ఒత్తిడి తేవడం లేదని అడిగారు. %సూశ్రీంశీ =ముం% - క్రెడిట్‌కార్డులకు ఇక కాలం చెల్లు రాజకీయ లబ్ధి పొందేందుకు ఇప్పుడు ఒకరిని మించి ఇంకొకరు నటిస్తున్నారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా బిసి రిజర్వేషన్ల పెంపు సాధించాల్సింది పోయి కాలయాపన చేస్తున్నాయని ఆరోపించారు. ఏ పార్టీ బిల్లు పెట్టినా దానికి బిఆర్ఎస్ పూర్తి మద్దతు ఉంటుందని, ఎలాంటి పోరాటానికైనా బిఆర్ఎస్ కలిసి వస్తుందని పునరుద్ఘాటించారు. ఇప్పటికైనా గల్లీలో డ్రామాలు కట్టిపెట్టి.. ఢిల్లీ వేదికగా బిసి రిజర్వేషన్ల పెంపు కోసం పోరాటం మొదలు పెట్టాలని కాంగ్రెస్, బిజెపి పార్టీలను హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లతో 50 శాతం దాటినప్పుడు బిసి రిజర్వేషన్లకు అడ్డంకి ఎందుకు: మంద

-మొదటి పేజీ తరువాయి: అగ్రకులాల పేదల జనాభాకు మించి రిజర్వేషన్ల అమలు జరుగుతోందని మండిపడ్డారు. ఇడబ్లుఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చినప్పుడే 50 శాతం రిజర్వేషన్లు దాటిపోయాయని, 50 శాతం రిజర్వేషన్లు నిబంధన బిసి ప్రజలకు మాత్రమేనా? అని ప్రశ్నించారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లతో 50 శాతం దాటినప్పుడు బిసి రిజర్వేషన్ల కోసం అడ్డంకి ఎందుకు అని అడిగారు. ఇడబ్లుఎస్ రిజర్వేషన్లకు రాని అడ్డంకులు బిసి రిజర్వేషన్లకు ఎందుకు అని నిలదీశారు. రాష్ట్రానికి ఒకతీరుగా రిజర్వేషన్ల అంశం ఉండొద్దని, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అన్ని పార్టీలు అంగీకరించాల్సిన పరిస్థితి ఏర్పండిందన్నారు. తమిళనాడులో అడ్డుకోనప్పుడు తెలంగాణలో అడ్డుకోవడం న్యాయమా? అని మంద కృష్ణ ప్రశ్నించారు.

## బీసీగా మారిన ప్రధాని మోదీ.. బీసీ రిజర్వేషన్లకు అడ్డు పడుతున్నారు..

-మొదటి పేజీ తరువాయి: బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగబద్ధంగా ఉన్న అధికారాలతోనే చట్టం చేశామని పేర్కొన్నారు. చట్టబద్ధత ఇవ్వాల్సిన గవర్నర్లు, రాష్ట్రపతి పట్టించుకోవడం లేదని తుమ్మల ఆరోపించారు. న్యాయబద్ధంగా చట్టసభల్లో అమలు చేసిన కూడా సాంకేతిక కారణాలతో బీసీ రిజర్వేషన్ల అమలుకు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు.గుజరాత్ రాష్ట్రంలో చట్ట సవరణ ద్వారానే ప్రధానమంత్రి మోదీ బీసీగా కన్వర్ట్ అయ్యారని మంత్రి తుమ్మల తెలిపారు. నరేంద్ర మోదీ కులం బీసీ కాకపోయినా అక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఆయన సామాజిక వర్గాన్ని బీసీలో చేర్చిందని పేర్కొన్నారు. బీసీగా ప్రధానమంత్రి స్థానం దక్కించుకున్న మోదీ, తెలంగాణలో బీసీలకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు డిమాండ్ చేశారు.

# బీసీ రాజ్యాధికారం కోసం ఉద్యమాలు చేద్దాం

-మొదటి పేజీ తరువాయి: బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో చెప్పారని.. అన్నీ తెలిసినా బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసిందని చెప్పారు. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయని అన్నారు. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్లపాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చారని గుర్తు చేశారు. తెలంగాణలోనూ కేసీఆర్ ఒకసారి సర్వే చేసి బీసీ కమీషన్ వేశారని.. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి అమలు కాలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం కూడా పేరుకు కమిషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదని దుయ్యబట్టారు ఈటల. లెక్కలు తీశారు.. కానీ అవన్నీ తప్పుల తడక అని విమర్శించారు. 52 శాతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారని మండిపడ్డారు. తాను చెప్పేది అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. తాను మాట్లాడిన మాటలపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. తామెంత మంది ఉన్నామో.. తమకు అంత కావాలని అన్నారు. యాచించే స్థాయిలో కాదు శాసించే స్థాయిలో బీసీలు ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా.. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ, ఒక ట్రైబల్ ముఖ్యమంత్రి కాలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో బీసీలు 8మంది మంత్రులుండాలని కానీ, ముగ్గురే ఉన్నారని ధ్వజమెత్తారు. ఉన్నా వారికి ఇచ్చిన మంత్రి శాఖలు చిన్నవే అని పేర్కొన్నారు. బీసీల పట్ల మొసలికన్నీరు కాకపోతే నామినేటెడ్ పోస్టుల్లో ఎందుకు బీసీలకు స్థానం కల్పించలేదు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణలో బీసీని సీఎం చేస్తానని ప్రకటించిన ప్రధాని మోదీ క్యాబినెట్ లో 27మంది మంత్రులు ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీ నిజాయితీని ఎవరు శంకించలేరని అన్నారు. మాదిగ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి ప్రధాని అమలు చేశారని గుర్తు చేశారు. తమిళనాడులో ఏ పద్ధతి ప్రకారం చేశారో అదే పద్ధతిలో ఇక్కడ కూడా చెయ్యాలని రేవంత్ సర్కార్ ను డిమాండ్ చేశారు. ఈ బంద్ కి పిలుపు ఇచ్చింది బీసీ జేఏసీ అని.. అనివార్యంగా అన్ని పార్టీలు పాల్గొనాల్సిన పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని చెప్పారు. బీసీ బంద్ విజయవంతం కావడం తొలిసారని చెప్పుకొచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల స్థానిక సంస్థలలో మాత్రమే కాదు.. చట్టసభల్లోనూ వచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణపై సరైన సమయంలో నిర్ణయం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ పై సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్ విషయంలోనూ ప్రజలు లేవనెత్తిన డిమాండ్లపై కూడా 'మంచి తీర్మానం' చేస్తామని హామీ ఇచ్చారు. పాట్నాలో శనివారంనాడు జరిగిన మీడియా కాంక్లేవ్‌లో హోం మంత్రి మాట్లాడుతూ, ఉగ్రవాదం గుప్పిట్లో చిక్కిన జమ్మూకశ్మీర్ 370వ అధికరణ తర్వాత యూటర్న్ తీసుకుందని, గత తొమ్మిది నెలల్లో లోకల్ టెర్రరిస్ట్ రిక్రూట్‌మెంట్ ఒక్కటి కూడా చోటుచేసుకోలేదని అన్నారు. '1990 నుంచి వేర్పాటువాద చీడపీడల్లో చిక్కుకున్న జమ్మూకశ్మీర్‌లో గుణాత్మకమైన మార్పు వచ్చింది. గతంలో సరిహద్దులకు ఆవల నుంచి టెర్రరిస్టులను పంపాల్సిన అవసరం లేదని పాక్ భావించేది. మన పిల్లల చేతుల్లో ఆయుధాలు ఉంచేది. ఇప్పుడు పరిస్థితి మారింది. జమ్మూకశ్మీర్ ప్రజలంతా తాము దేశంతో ఉన్నామని, యావత్ దేశం తమ వెంట ఉందని బలంగా విశ్వసిస్తున్నారు' అని అమిత్‌షా చెప్పారు. జమ్మూకశ్మీర్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగిందని, పంచాయతీలు, మున్సిపాలిటీలతో పాటు అసెంబ్లీకి ఎన్నికలు కూడా జరిగాయని, రాజ్యసభ ఎన్నికలు కూడా త్వరలో జరగనున్నాయని అమిత్‌షా చెప్పారు. తాను సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత కూడా ఇంతవరకూ రాష్ట్ర హోదా పునరుద్ధరణ జరగలేదంటూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాజకీయ అనివార్యతల వల్ల ఆయన అలా చెప్పి ఉండొచ్చని అన్నారు. కానీ రాష్ట్ర హోదా పునరుద్ధరణ సరైన సమయంలో జరుగుతుందని, సీఎంతో కూడా చర్చిస్తామని చెప్పారు. లద్దాఖ్‌లో ఇటీవల జరిగిన ఆందోళనను ప్రస్తావిస్తూ, లెహ్, కార్గిల్ కమిటీలతో కేంద్రం సంభాషణలు జరుపుతోందని చెప్పారు. ప్రజలు ఓర్పుతో ఉండాలని కోరారు. వారి న్యాయపరమైన డిమాండ్లపై మంచి తీర్మానం జరుగుతుందని వివరించారు. సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ విడుదల అవకాశాలపై అడిగినప్పుడు, ప్రజల డిమాండ్లపైనే తాను మాట్లాడుతున్నానని, వ్యక్తుల డిమాండ్ల గురించి కాదని అన్నారు. ఆయనకు (వాంగ్‌చుక్) సంబంధించిన కేసు కోర్టు ముందు ఉందని, సాక్ష్యాల ఆధారంగా కోర్టు నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

## ఖమ్మంలో బీసీ బంద్.. బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

-మొదటి పేజీ తరువాయి: సత్తుపల్లిలో బీసీ బంద్‌లో భాగంగా బీసీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి పాల్గొనేందుకు వచ్చిన బీజేపీ కార్యకర్తలను కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకున్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ముందుకు వెళ్లకుండా అడ్డుకుంటూనే మరోపక్క ర్యాలీకి ఎలా వస్తారంటూ బీజేపీ కార్యకర్తలను కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఖమ్మం: సత్తుపల్లి బస్టాండ్ సెంటర్‌లో కాంగ్రెస్, బీజేపీ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ముస్లింలకు 42% బీసీ రిజర్వేషన్‌లలో స్థానం కల్పించటంపై నాయకుల మధ్య రగడ చెలరేగింది. దీంతో ఇరు పార్టీ నాయకుల మధ్య మాటమాట పెరిగి తోపులాట జరిగింది. సత్తుపల్లిలో చేపట్టిన బీసీ బంద్‌లో భాగంగా బీసీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చిన బీజేపీ కార్యకర్తలను కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకున్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ముందుకు వెళ్లకుండా అడ్డుకుంటూనే మరోపక్క ర్యాలీకి ఎలా వస్తారంటూ.. కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. అనంతరం ముస్లింలకు 42% బీసీ రిజర్వేషన్‌లలో స్థానం కల్పించటంపై బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. ఆందోళనకు దిగారు. ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తే.. మీకేంటి అభ్యంతరం అంటూ కాంగ్రెస్ శ్రేణులు ధ్వజమెత్తారు. దీంతో ఇరు పార్టీల నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. కొద్దిసేపటి వరకు అక్కడ ఉద్రిక్త వాతావరణం కొనసాగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు పార్టీల నాయకులను చెదరకొట్టారు.

## పోక్సో కేసుల పరంపర..

-మొదటి పేజీ తరువాయి: అయితే ఈ ఘటన మరువక ముందే ముగ్గురు చిన్నారులపై పొరుగింట్లో ఉండే ఇర్ఫాన్ అనే లైంగిక దాడికి పాల్పడం సంచలనం రేపింది. ముగ్గురు చిన్నారులకు చాక్లెట్లు ఆశ చూపి అశ్లీల వీడియోలు చూపించి లైంగిక దాడికి పాల్పడ్డాడు ఇర్ఫాన్. ఆగస్టులో స్కూల్ సెలవుల సమయంలో ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారులను చాక్లెట్ ఆశ చూపించి లైంగిక దాడి చేశాడు కామాంధుడు. అయితే స్కూల్లో పిల్లలు ఎలా పుడతారో తెలుసా అంటూ చిన్నారులు మాట్లాడుకుంటుండగా.. స్కూల్ టీచర్ విని చిన్నారుల తల్లిదండ్రులకు సమాచారం అందించింది. వెంటనే పిల్లలను నిలదీయగా ఇర్ఫాన్ లైంగిక దాడి వెలుగులోకి వచ్చింది. దీనిపై తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక మరో ఘటనలో బాలికపై అత్యాచారం చేసి వేధింపులకు గురి చేస్తున్న యువకుడుపై పోక్సో కేసు నమోదు అయ్యింది. భర్తతో విభేదాల కారణంగా ఓ మహిళ పదిహేనేళ్లుగా కూతురితో కలిసి ఒంటరిగా ఉంటోంది. ఏడాది క్రితం ఒంటరిగా ఉన్న బాలికపై విజయ్ అనే యువకుడు అత్యాచారం చేశాడు. ఆ సమయంలో తీసిన ఫోటోలు, వీడియోలు చూపించి పలుమార్లు అత్యాచారం చేశాడు నీచుడు. చివరకు విషయం బాలిక తల్లికి తెలియడంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. బాలిక తల్లి ఫిర్యాదుతో విజయ్‌పై సైదాబాద్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు.

## మొజాంబిక్ ఘోర ప్రమాదం..ముగ్గురు మృతి

-మొదటి పేజీ తరువాయి: అనుకోని రీతిలో బోటు నీటిలో బోల్తా పడింది. ఈ ఘటనలో ఆరుగురు భారతీయులను సురక్షితంగా బయటపడ్డారు. వీరిలో ఒకరు ప్రస్తుతం బీరాలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు భారతీయులు మరణించినట్లు పేర్కొంది. గల్లంతైన మరో ఐదుగురు సిబ్బంది ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపింది. "ఈ దురదృష్టకర ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. మృతుల కుటుంబాలతో మేం టచ్‌లో ఉన్నాం. వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తున్నాం" అని భారత హైకమిషన్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఒక ప్రకటనలో పేర్కొంది.

## పాకిస్థాన్‌పై రషీద్ ఖాన్ తీవ్ర ఆగ్రహం

-మొదటి పేజీ తరువాయి: "ఈ సంఘటన పాక్టికాకు మాత్రమే కాదు.. మొత్తం ఆఫ్ఘన్ క్రికెట్ కుటుంబానికి.. దేశం మొత్తానికి విషాదం" అని తెలిపారు. ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిలో ముగ్గురు క్రికెటర్లు కబీర్, సిబ్ఘతుల్లా, హరూన్ ప్రాణాలు కోల్పోయారు. వచ్చే నెలలో పాకిస్థాన్-శ్రీలంకతో జరిగే త్రి-దేశాల సిరీస్‌లో పాల్గొనడానికి ఆటగాళ్లు పాకిస్థాన్ సరిహద్దులోని తూర్పు పాక్టికా ప్రావిన్స్‌లోని ఉర్గున్ నుంచి షరానాకు వెళ్లినట్లుగా ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు తెలిపింది. ఒక సమావేశంలో ఉండగా క్రికెటర్లను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ వైమానిక దాడికి పాల్పడడంతో ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది. ఇది పిరికి దాడిగా ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు అభివర్ణించింది. ఈ ఘటన తర్వాత ఆఫ్ఘనిస్థాన్ త్రి-దేశాల సిరీస్ నుంచి వైదొలిగింది.

# బీసీలకు 42% రిజర్వేషన్ కోసం ప్రగతినగర్ బంద్ విజయవంతం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 18:

బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్‌తో బీసీ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిచ్చిన బంద్ ప్రగతినగర్‌లో ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బంద్ సాఫీగా కొనసాగింది. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ సంయుక్త కార్యదర్శి దండుగుల స్వామి మాట్లాడుతూ, “బీసీలు రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన భూమిక పోషిస్తున్నారని, నేటికి బీసీలు రాజకీయంగా, ఆర్థికం



గా, విద్యా పరంగా పక్కన పెడుతున్నారని, బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడం సమాజ న్యాయం కోసం తప్పనిసరి అన్నారు. ఇది ఏ ఒక్క వర్గానికి వ్యతిరేకంగా కాదని, సమాన అవకాశాల కోసం చేసే న్యాయమైన పోరాటమన్నారు. ఈ ఉద్యమం బీసీల భవిష్యత్తు కోసం మలుపు తిప్పే దిశగా సాగుతుందన్నారు. ప్రభుత్వం బీసీల ఆవేదనను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలి” అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అరిగే ముత్యాలు, ఉప్పు జస్వంత్, నీరుడి యాదగిరి, రామ్ చరణ్, యాదగిరి, బిక్షపతి, గౌస్ తదితరులు పాల్గొన్నారు. బంద్‌కి స్థానిక ప్రజలు, వ్యాపారవేత్తలు, యువత విస్తృత మద్దతు తెలిపారు.

# అఖిలపక్ష బీసీ సంఘాల బందు విజయవంతం

– టిడిపి నేత మండవ వెంకటేశ్వర్లు గౌడ్

హుజూర్ నగర్ (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 18

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగానే బీసీలకు తెలంగాణ రాష్ట్రంలో అన్యాయం జరిగిందని తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ విమర్శించారు. శనివారం అఖిలపక్ష బీసీ సంఘాల బందు పిలుపుమేరకు హుజూర్ నగర్ పట్టణంలో వర్తక,వాణిజ్య సంస్థలను మూయించారు. అనంతరం అఖిలపక్ష నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నిందలు వేసుకొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుపడడం అన్యాయం



అన్నారు. బీసీలను ఓటు బ్యాంకు రాజకీయాలకు ఉపయోగించుకుంటూ చట్టసభలకు వెళ్లకుండా విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలలో అవకాశాలు రాకుండా అగ్రవర్ణ పెత్తందారులు బీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గిరిజన సంఘం నాయకులు బానోత్ వెంకట్రాంనాయక్, బీసీ ఐక్యవేదిక నియోజకవర్గం అధ్యక్షులు పిల్లుట్ల లింగయ్య లు మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. అగ్రవర్ణాల ఉచ్చులో పడి బీసీలకు అన్యాయం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో బీసీ సంఘాలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమి స్తామని హెచ్చరించారు. టిడిపి పట్టణ ప్రధాన కార్య దర్శి జక్కుల కిరణ్ యాదవ్, టిఎన్టియుసి అధ్యక్షులు గుండెబోయిన వెంకన్న యాదవ్, నజీర్, సైదా నాయక్, అంజయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సేవ సమితి బీసీ బంద్‌కి మద్దతు

కామారెడ్డి టౌన్, అక్టోబర్ 18 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డిలో నిర్వహించిన బీసీ బందుకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సేవాసమితి ఇంటర్నేసినల్ ఆధ్వర్యంలో మద్దతు తెలియజేయడం జరిగింది కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ద్యమని భూపతి మాట్లాడు తూ రాష్ట్ర వ్యాప్తంగా రెండున్నర కోట్ల జనాభా ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్ కలిపిస్తాం అంటూ చేపిన వాగ్దాన్నని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి అని ప్రభుత్వాన్ని అంబేద్కర్ సేవ సమితి ఇంటరనేషనల్ తరుపున



డిమాండ్ చేస్తున్నం ఇట్టి బీసీల బందుకు అన్నీ అని రాజకీయ పార్టీలు మరియు కుల సంఘాలు ప్రజా సంఘాలు మద్దతు తెలుపుతున్నపుడు బీసీ సంఘాల పోరాటం ఇంకా ఎవరి పైన అని ప్రశ్నిస్తున్నాం ఇకనైనా బీసీలకు అన్యాయం జరుగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము అని తెలియజేసారు ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ సేవాసమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ద్యమని భూపతి, ఉపాధ్యక్షులు నడిమిదొడ్డి ముత్యం ప్రధాన కార్యదర్శి సెర్పల్లి కృష్ణ మరియు శ్రీనివాస్ తదితరులు పాల్గొని మద్దతు తెలియజేయడం జరిగింది.

# జన్నారం నర్సింగాపూర్ గుస్సాడీల దీక్ష దండారి సంబురం

– నిధుల పెంపు కోసం గిరిజనుల ఆకాంక్ష!

– సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వ చేయూత కావాలి: ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్

– జన్నారం నర్సింగాపూర్: ఆదివాసీ గుస్సాడి – దండారి ఉత్సవాలకు నిధుల పెంపు కోరిన గిరిజన సంఘం

తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సి, అక్టోబర్ 18:

మంచిర్యాల జిల్లా, జన్నారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ప్రతి సంవత్సరం దీపావళికి వారం రోజుల ముందుగా, భోగి పండుగ రోజున గుస్సాడి నృత్యాలు మరియు దండారి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ ఆదివాసీ యువకులు గుస్సాడి వేషధారణతో ప్రత్యేక నృత్యాలు చేస్తూ, తమ సంప్రదాయ కళలను ప్రదర్శించారు. అనంతరం వారం రోజుల పాటు దండారి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, నియమ నిష్టలతో జరుపుకోనున్నారు.





ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. నిధుల పెంపునకు విజ్ఞప్తి ఈ ఉత్సవాల సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు ఎస్కే అబ్దుల్లా మాట్లాడుతూ... ప్రతి ఏటా ఆదివాసుల దండారి ఉత్సవాలకు ప్రభుత్వం కేవలం పదివేల రూపాయలు మాత్రమే చెల్లిస్తుందని, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ మొత్తం ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సాంస్కృతిక సంప్రదాయాలను, కులవృత్తిని కాపాడుకోవడానికి ఈ నిధులు సరిపోవని, కావున ప్రభుత్వం తమకు అదనంగా 40 వేల రూపాయలు కలిపి, మొత్తంగా 50వేల రూపాయలు మంజూరు చేయాలని ఎస్కే అబ్దుల్లా ప్రభుత్వాన్ని కోరారు. తమ తరతరాల సంప్రదాయాలను, ప్రత్యేకమైన గుస్సాడి నృత్య కళను నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం మరింత కృషి చేయాలని, నిధుల కొరత లేకుండా చూడాలని గ్రామ ఆదివాసులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో ఉప సర్పంచ్ మెస్రం జగన్, గ్రామ పెద్దలు మెస్రం గంగు దేవరి, మెస్రం జంగు, పెంద్రం బారిక్ రావ్, మెస్రం కృష్ణ, ఇతర యువకులు, ఆదివాసీలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్స్ కోసమై నేటి బీసీ సంఘాల బంద్ విజయవంతం





నర్సంపేట అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘము పిడిఎస్ యు భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం బిఆర్ ఎస్వీ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎమ్ఎస్ఎఫ్) వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట లోని వివిధ పాఠశాలలను, కళాశాలలను బంద్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్ య రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్, బి ఆర్ఎస్వి డివిజన్ కన్వీనర్ సదరం వినయ్, బిఆర్ఎస్వి నర్సంపేట పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిద్దు మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి (జెఎసి) యిచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్కు వామపక్ష విద్యార్థి సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించి బందులో పాల్గొనడం జరిగింది అని అన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెం.9 పై హైకోర్టు స్టే విధించడంతో చల్లని జీవోను తీసుకొచ్చి బీసీలపై కపట ప్రేమ చూపిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం..ఇప్పటికైనా పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్ బీజేపీ బీసీలకు చేసిన వాగ్దానాలు మాటలకే పరిమితం అయ్యాయి. తెలంగాణ రాష్ట్రం నుంచి ఉన్న 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బీజేపీ ఎంపీలు కాలయాపన చేస్తూ బీసీ ప్రజలను మోసం చేస్తున్నారు..ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 తెలంగాణ బీసీ ప్రజల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టింది..కామారెడ్డి సభలో రాహుల్ గాంధీ , సోనియా గాంధీ , ప్రియాంక గాంధీ తెలంగాణకు వచ్చి ప్రసంగించడం కాదు ..నిజమైన చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో బీసీల కోసం బిల్లు ప్రవేశపెట్టాలి, పోరాటం చేయాలి. లేకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలు, తెలంగాణ ప్రజలు ఈ రెండు జాతీయ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు, బిఆర్ఎస్వి, ఎమ్మెస్ ఎఫ్, విద్యార్థి సంఘాల నాయకులు, నవదీప్,భార్గవ్,నిమ్మల రాకేష్, కళ్యాణ్, సందీప్, రాజు తదితరులు పాల్గొన్నారు. విప్లవ అభినందనలతో బిఆర్ ఎస్వి పట్టణ అధ్యక్షులు, దేవోజ్ హేమంత్..

# బీసీ బందుకు మద్దతుగా కుడుమల

మంగపేట,అక్టోబర్18(తెలంగాణ పత్రిక)



బీసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంధుకు మద్దతు తెలిపి బంధులో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ మంగపేట మండలం రాజుపేట నుండి కమలాపురం వరకు నిర్వహించిన బైక్ లతో ర్యాలీలలో పాల్గొన్న మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పార్టీ సీనియర్ నాయకులు, చిలకమర్రి రాజేందర్, మాలికంఠ శంకర్, గాదె శ్రీనివాస చారి, గ్రామ కమిటీ అధ్యక్షులు, యాగ్గడి అర్జున్, మునిగేల సాంబులు, పార్టీ నాయకులు లోడి కృష్ణ, పూసల నర్సింహా రావు, నక్క యాకయ్య, యూత్ నాయకులు ముప్పా రావు సందీప్, కేక్కం జగదీష్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసిన బోధన్ తాసిల్దార్ విట్టల్



తెలంగాణ పత్రిక. బోధన్. అక్టోబర్ 18.

నిజాంబాద్ జిల్లా సాలూరు మండలం. హున్సా మందర్న గ్రామాల నుండి ఇసుక టా క్టర్ల ద్వారా పదుల సంఖ్యలో ప్రతిరోజు ఇసుకను తరలిస్తున్నారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న తాసిల్దార్ ఈరోజు చెక్కి క్యాంప్ గ్రామం వద్ద ఇసుక ట్రాక్టర్లను పట్టుకోని ఎమ్మార్వో కార్యాలయానికి తరలించారు. ఇసుక అక్రమ రవాణాలో సాలూరు మండలానికి చెందిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని లేనియెడల అక్రమ రవాణా యదేచ్ఛగా వ్యవహారం నడుస్తుందని ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా టీజీవీబీ ఆధ్వర్యంలో బంద్



భిక్నూర్, అక్టోబర్ 18 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

బిక్నూర్ పట్టణ కేంద్రంలో బీసీ రిజర్వేషన్ కి మద్దతుగా టీజీవీబీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరిగింది దానిలో భాగంగా పాఠశాలలను బంద్ పెట్టడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో టీజీవీపి కార్యకర్తలు సంజయ్ భరత్ సమీర్ అబ్బాస్ పాల్గొన్నారు.

# 23న పెరం శివ నాగేశ్వరరావు గౌడ్ సన్మాన కార్యక్రమం



సత్తుపల్లి, అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక)

భారత ప్రభుత్వం యొక్క సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ నేషనల్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పెరం శివ నాగేశ్వరరావు గౌడ్ ఘన సన్మాన కార్యక్రమం ఈ నెల 23వ తేదీన దమ్మపేట మండలం సరోజనపురం గ్రామంలో నిర్వహించనున్నట్లు భారతీయ యువ సేవ సంఘ్ జాతీయ యువ మోర్చా అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, అనుచరులు, కార్యకర్తలు, అలాగే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులందరినీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ఈ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మద్దిశెట్టి సామేలు కోరారు.

## హైదరాబాద్ వేదికగా ఘనంగా జరిగిన తుంబూరు దయాకర్ రెడ్డి కుమార్తె నిశ్చితార్థ వేడుక

**- పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ కుటుంబ వేడుకకు రాష్ట్ర మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేల హాజరు**



తెలంగాణ పత్రిక అక్టోబర్ 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కుమార్తె నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు రాష్ట్ర గౌరవ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అతిథిగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి, పినపాక శాసన సభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు, అలాగే పలు నియోజకవర్గాల ఎమ్మెల్యేలూ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే కార్పొరేషన్ చైర్మన్ మొవ్వ విజయబాబు , తెల్లం వెంకట్రావు తదితరులు వేడుకలో పాల్గొని తుంబూరు కుటుంబ సభ్యులను అభినందించారు. సాంప్రదాయ, సాంస్కృతిక సోయగాలతో అలరించిన ఈ వేడుకలో ప్రముఖులు, బంధుమిత్రులు, రాజకీయ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

## సుల్తానాబాద్‌లో “బిసి బంద్” విజయవంతం



పెద్దపల్లి, నియోజకవర్గ అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ,బిసి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ పిలుపు ఇవ్వడం జరిగినది. దానిలో భాగంగా సుల్తానాబాద్ లో బిసి జేఏసీ ఆధ్వర్యములో అన్నీ రాజకీయ పార్టీలు బిజెపి, కాంగ్రెస్, తెరాస, బి.ఎస్.పి, టిడిపి వివిధ కుల సంఘాలతో వర్తక వాణిజ్య సంఘాలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు బంద్ చేయడం జరిగింది.ఈ బిసి బంద్ పార్టీలకు అతీతంగా విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సహకరించిన అన్ని వ్యాపార సంఘాలకు,పాత్రికేయ మిత్రులకు, పోలీస్ శాఖకు బిసి సంఘం తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## అబ్బోజు వారి ఓణీల పంచె కట్టు వేడుకలో పాల్గొన్న తాడోజు వెంకటాచారి నాగమణి



తెలంగాణ పత్రిక అక్టోబర్ 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం, రెడ్డిపల్లి గ్రామం మారెమ్మ గుడి సమీపంలోని అమ్మ ఫంక్షన్ హాల్‌లో గన్నోజు గోవిందమ్మ, బ్రహ్మం కూతురు అల్లుడు అబ్బోజు నరేష్ - వర్షితల కూతురు భావనప్రియ ఓణీల అలంకరణ మరియు కుమారుడు ఉదయ్ తరుణ్ పంచకట్టు వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా విచ్చేసిన తాడోజు వెంకటాచారి నాగమణి దంపతులు పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించి, వారికి బహు మతులను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ పత్రిక సిబ్బంది, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయానికి చెందిన ముఖ్య నాయకులు మరియు పలువురు ప్రముఖులు హాజరై వేడుకను మరింత విశిష్టంగా తీర్చిదిద్దారు. సాంప్రదాయ వాతావరణంలో సాగిన ఈ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్దసంఖ్యలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.

## బిసి రిజర్వేషన్ల బంద్ విజయవంతం

సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 18, తెలంగాణ పత్రిక



జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు బీసీ సంఘం మండల అధ్యక్షుడు గుంటీ మహేష్ ఆధ్వర్యం లో ఇల్లంతకుంట మండల కేంద్రంలో అన్ని రకాల వర్తక వాణిజ్య వ్యాపారులు స్కూలు యాజ మాన్యాలు బంద్‌లో పాల్గొనటం జరిగింది. ఈ బంద్ కు సహకరించిన అన్ని పార్టీలకు బీజేపీ, కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులకు ధన్యవాదాలు తెలుపుకుంటు ఈ బంద్ తో కాకుండా ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తు రాబోయే రోజుల్లో బీసీలకు 42% రిజర్వేషన్ సాధించేవరకు ఈ పోరాటం ఇలాగే కొనసాగు తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంఘం జనరల్ సెక్రటరీ బత్తిని స్వామి. బీసీ సంఘం మండల మహిళా అధ్యక్షురాలు తీగల పుష్పలత మరియు బీసీ సంఘం నాయకులు తిప్పారాపు శ్రవణ్ మహిళా ఉపాధ్యక్షులు ప్రమోద.కార్యదర్శి వనజ పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో బీసీ సంఘాల రాస్తారోకో

వాంకిడి,అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక):

బీసీ సంఘాల ఆధ్వర్యంలో బంద్ సందర్భంగా శనివారం వాంకిడి మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భం గా బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు ఆర్థిక, రాజకీయ,విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అవసరమన్నారు. బీజేపీ ప్రభుత్వం ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరిపి, రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీజేపీ పార్టీ తన వైఖరిని స్పష్టంగా ప్రకటించాలని వారు కోరారు. బీసీల హక్కుల కోసం అన్ని రంగాల్లో ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.రిజర్వేషన్ల అమలు తప్పనిసరి అని, అవి అమలు కాకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం అవుతాయని హెచ్చరిం చారు. పార్టీలకతీతంగా బీసీ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ సంఘీభావం ప్రకటించాలని పిలుపునిచ్చారు. సమాజ





పురోగతికి బీసీలకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని వాసు అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మండల నాయకులు ఈ కార్యక్రమానికి హాజరుకాక పోవడాన్ని నాయకులు తీవ్రంగా తప్పుపట్టారు. వారి చర్య బీసీల పట్ల చిత్తశుద్ధి లేనిదిగా అభివర్ణించారు. పార్టీలకతీతంగా బీసీ నాయకులుగా మద్దతు ఇవ్వాల్సిందని తెలిపారు. ఈ ఉద్యమం బీసీ హక్కుల పరిరక్షణకు పెద్ద ఎత్తున సమ్మేళనం కావాలని నాయకులు అభిప్రాయ పడ్డారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలలు వ్యాపార వాణిజ్య సముదాయాలు స్వచ్ఛందంగా బందును పాటించాయి. రాస్తారోకో లో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ ఆరె సంఘ నాయకుడు బట్టుపల్లి జై రాం ,బీసీ జిల్లా జేఏసీ వైస్ చైర్మన్ ముండే దీపక్ ఆసిఫాబాద్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు దుర్గం జీవన్, బీసీ సెల్ అధ్యక్షుడు గణేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జమల్ పూరి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ 42 శాతం కోసం బంధు నిర్వహణ

**- జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు జినుకల కృష్ణ యాదవ్ సమక్షంలో.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబరు 18.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు జినుకల కృష్ణ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ జనాభా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని. బిసి సంఘం జేఏసీ జాతీయ మరియు రాష్ట్ర సభ్యులు ఆర్ కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ సమక్షంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించాలనే మేరకు రాష్ట్రవ్యాప్తంగా



నిరసనలు ధర్నాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలను దృష్టిలో పెట్టుకొని 42 శాతం రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని మీడియా ద్వారా డిమాండ్ చేసినారు. బిసి రిజర్వేషన్ కోసం మద్దతు తెలుపుతున్న వివిధ పార్టీలకు,అన్ని కుల సంఘాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు . ఈ కార్యక్రమంలో కొడితల నాగరాజు,మద్రి వెంకన్న, బాసని శ్రీనివాసు,బత్తిని నాగేష్ గౌడు, కళ్లెం ఉదయ్, పాండాల శ్రీను,బోళ్ల ఐలయ్య, బత్తినిమధు, పోలపాక మధు, సారగండ్ల మత్స్యగిరి, ఎండి అస్లాం, తదితరులు పాల్గొని గ్రామంలో ఉన్న కెనరా బ్యాంకు, పెట్రోల్ బంకు, వైన్స్, గ్రామంలో ఉన్న కిరాణా షాపులను పూర్తిగా బంద్ నిర్వహింప చేసినారు. వలిగొండ మండల కేంద్రంలో బీసీ సంఘం ఆధ్వర్యం లో ధర్నా రాస్తారోకా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చేతిలో లేని అధికారంతో బీసీ రిజర్వేషన్ల పెంపు

**- 42 శాతం బిసి రిజర్వేషన్లను అమలు చేయాలి.**
**- బిసి బంద్ లో పాల్గొన్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు.**

నర్సంపేట/దుగ్గొండి, అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక

ఎన్నికల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలోలేని అధికారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం చట్టసభల్లో రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టగా ఆ రిజర్వేషన్ పట్ల సుప్రీంకోర్టు స్టే విధించిందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు,నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి ముదిరాజ్ ఆరోపించారు. బీసీ బందు కార్యక్రమంలో భాగంగా దుగ్గొండి మండలంలోని గిర్నిబావి గ్రామం ప్రధాన రహదారి పై ముదిరాజ్ మహాసభ దుగ్గొండి మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం మొగిలి



మాట్లాడుతూ విద్య ఉద్యోగాలు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రిజర్వేషన్ బిల్లు మంచిదే కానీ అది అమలు కాకపోవడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తం ఉన్నదని ఆరోపించారు. రిజర్వేషన్ల అమలు కోసం వివిధ బిసి కుల సంఘాలు రోడ్డెక్కాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తంచేశారు. 42 శాతం బిసి రిజర్వేషన్ అమలు పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినా నేటికీ బీసీ వర్గాలకు ఇలాంటి రిజర్వేషన్ల ప్రకారం ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ నుండి కేంద్రంలో ఉన్న మంత్రులు, పార్లమెంటు సభ్యులు బిసి రిజర్వేషన్ల పట్ల ఆలోచించాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఎన్నారై సెల్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ ముదిరాజ్,దుగ్గొండి మండలం అధ్యక్షులు పల్లె రమేష్ ముదిరాజ్, సార రాములు ముదిరాజ్, బీసీ జాక్ కన్వీనర్ బండారి ప్రకాష్ ముదిరాజ్, మాజీ ఉప సర్పంచ్ నేదురి రాజేందర్ ముదిరాజ్, వరంగంటి తిరుపతి, నీరటి మురళి, ఒరంగంటి కుమారస్వామి, గొర్రె శీను, దండు రాజు, మేక అనిల్, జెట్టబోయిన రాజు, తెప్ప శంకర్, పొన్నం వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి పేట గ్రామపంచాయతీలో ప్లానింగ్ ప్రాసెస్ సమావేశం

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 18, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో సత్తయ్య ప్రత్యేక అధికారి అధ్యక్షతన సమావేశం జరిగింది. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జాతీయ ఉపాధి హామీ పథకం కార్మిక బడ్జెట్‌ను తయారు చేయడం కోసం, అలాగే కొత్త పనులను గుర్తించి అమలులోకి తేవడం కోసం ఈ గ్రామ సభలో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను గతంలో పంపించిన తర్వాత, కేంద్ర ప్రభుత్వం అదనంగా బడ్జెట్‌ను మంజూరు చేసినందున, ఆ సంవత్సరానికి సంబంధించిన జీపీడీపీ యాక్షన్ ప్లాన్‌ను సవరించి తిరిగి పంపించబడింది.ఈ గ్రామ సభలో ఏపీవో కొమరయ్య, ఉపాధి హామీ ఇంజనీర్ రాజు, సాంకేతిక సహాయకుడు ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కొనేటి నరేష్, కార్మికులు, గ్రామ సభ సభ్యులు హాజరయ్యారు. హాజరైన వారందరూ ఏకగ్రీవంగా ఆమోదించి పై అధికారులకు పంపించాలని కోరారు.



## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బీసీ 42% శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బందుకు సంపూర్ణ మద్దతు

**- బీసీలకు 42% శాతం రిజర్వేషన్ అమలు చేయాలి**

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 18, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా డివిజన్ కేంద్రంగా ఉన్న వేములవాడలో సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బస్సు డిపో వద్ద బీసీ సంఘాలు బందు ఇచ్చిన సందర్భంలో సిపిఎం పార్టీ పక్షాన బందుకు పూర్తి సంపూర్ణమద్దతు తెలియజేసి తెల్లవారుజామునే 5 గంటలకు, బస్సు డిపో వద్ద ధర్నా చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, అలాగే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లోబీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్ట రూపకంగా అమలు చేయాలని సిపిఎం పార్టీగా కార్యక్రమంలో పాల్గొని,డిమాండ్ చేయడం జరిగింది. ఈరోజు బందు పిలుపుకు సహకరించిన అన్ని వర్గాల వ్యాపారస్తులకు, సాధారణ ప్రజలకు, సిపిఎం పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేములవాడ సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు ఎగమాటి ఎల్లారెడ్డి, ముక్తి కాంతా



అశోక్, గురిజల శ్రీధర్, రామంచ అశోక్, చిలుక బాబు, కదారి శివ, పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లను అడ్డుకునే వారికి మంచి బుద్ధి ప్రసాదించు

**– బంద్ సందర్భంగా అంబేద్కర్ కి వినతి పత్రం సమర్పించిన బీసీ నాయకులు**

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక



అణగారిన వర్గాలను ఆదుకోవటానికి, సామాజిక న్యాయం కోసం రాజ్యాంగంలో రిజర్వేషన్లు పొందు పరిచిన రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో నీవు పెట్టిన 360 ఆర్టికల్ ద్వారానే బలహీన వర్గాల రిజర్వేషన్లని చట్టాల పేరుతో ప్రభుత్వాలు తూట్లు పొడుస్తుంటే రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నాడు ఉద్యమించిన వారే నేడు రిజర్వేషన్లు పొందుతూ బీసీల రిజర్వేషన్లకు అడ్డ పడుతూ సామాజిక న్యాయానికి విఘాతం కల్పిస్తున్న వారికి మంచి బుద్ధి కలగాలని కనువిప్పు కలగాలని బలహీన వర్గాల సమాజం కోరుకుం టుంది. రిజర్వేషన్ల లక్ష్యాలను ఉద్దేశాలను అర్థం చేసు కోలేని వారు తమ దశాబ్దాల రాజకీయ ఆధిపత్యానికి గండిపడకుండా రిజర్వేషన్లను అడ్డుకుంటూ బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని బంద్ ఫర్ జస్టిస్ సందర్భంగా బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేష బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్ బీసీ ఐక్య సంఘర్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎదునూరి రాజమౌళి కాకతీయ యూనివర్సిటీ బీసీ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గడ్డం కృష్ణయ్య బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్ రావు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వరంగల్ జిల్లా ఇన్ చార్జ్ డాక్టర్ కొంగ వీరస్వామి ప్రజా వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ధారబోయిన సతీష్ జాగృతి వరంగల్ జిల్లా అధ్యక్షులు పార్లపల్లి శ్రీశైలం తెలంగాణ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు చిన్నాల యశ్వంత్ యాదవ్ బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం అధ్యక్షులు బొమ్మ రంజిత్ అంబేద్కర్ కి వినతి పత్రం అందజేశారు. స్థానిక సంస్థలలో బీసీలకి 42శాతం రిజర్వేషన్లు సాధించేవరకు వివిధ రూపాలలో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుంటామని తెలియజేశారు. బంద్ విజయవంతం కావాలని బీసీ జాక్ ఆధ్వర్యంలో బీసీ నాయకులు అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీభావంగా పాదయాత్ర నిర్వహించారు. బంద్ విజయవంతానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు ఈ సందర్భంగా బీసీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేసినారు.

# బీసీల రిజర్వేషన్ బిల్లు కై శాంతియుత బందు

**– బీసీల రిజర్వేషన్ బిల్లు కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలి**
**– జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ ఇంచార్జ్ ఇంగిలే రామారావు,**
**– బీసీ సంఘాల జేఏసీ నేతలు**

హుజురాబాద్ అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక)





ఇల్లందకుంట మండల కేంద్రంలో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శాంతియుత బందు చేపట్టడం జరిగింది. ఈ బందులో బీసీ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ, సీపీఐ పార్టీ, ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది కుమార్, ఇంగ్లే రామారావు, అన్నం ప్రవీణ్, గుండ్ల గణపతి, తిరుమల మాట్లాడుతూ 42% శాతం బీసీల రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనాభాలో సగ భాగానికి పైగా ఉన్న బీసీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తే సహించేది లేదన్నారు. 56% శాతం ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే కొన్ని వర్గాలు ఎందుకు అడ్డుకుంటున్నాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి, కుల గణన ప్రక్రియ పూర్తి చేసి, శాసన సభలో బిల్లు ఆమోదం పొంది గవర్నర్ పంపిందని, గవర్నర్ కేంద్రానికి పంపడం జరిగిందని పంపి 3 నెలలు గడుస్తున్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించకపోతే బీసీలు అత్యంత వెనుకబాటుకు గురవుతున్నారని, కనీస ప్రాతినిధ్యం లేక బీసీలు ఎంతో నష్టపోతున్నారని అన్నారు. మీమేంతో మాకంతా, రిజర్వేషన్లు బీసీల న్యాయమైన హక్కు, 56% ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల ఎవరి హక్కులు కాలరాయట్లేదని, ఈ రిజర్వేషన్లు ఎవరికి వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. కొంత మంది రెడ్డి మిత్రులు కావాలని రిజర్వేషన్లు అడ్డుకుంటూ రాక్షస ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం గల్లీలో ఓ మాట ఢిల్లీలో ఓ మాట మాట్లాడుతూ బీసీల రిజర్వేన్ల అంశాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, బీసీ సమాజాన్ని తప్పు దోవ పట్టిస్తున్నారని అన్నారు. పార్లమెంటులో వెంటనే చట్టం చేసి, 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఉద్యమ కార్యాచరణతో కేంద్ర ప్రభుత్వంపై రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు బీసీ నాయకులు మోత్కూరి శ్రీనివాస్, పెద్ది కుమార్, అన్నం ప్రవీణ్, మాదారపు రత్నాకర్, రావుల రాజబాబు, కనుమల్ల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు మా హక్కు బంద్‌లో రాస్తారోకో, బీసీ వర్గాల మద్దతు

పటాన్ చెరు నియోజకవర్గం అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక






తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలు పై రాజ్య వ్యాప్తంగా నిర్వహించిన బీసీ బంద్ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ ఇస్నాపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు, బీసీ సముదాయాలు భారీగా పాల్గొన్నారు. బీసీ నినాదాలతో ఉంటున్న పల్కార్లు, బీసీ మహనీయుల స్ఫూర్తితో స్థానిక నేతలతో కలిసి పెద్ద ఎత్తుతో బంద్ నిర్వహించారు. కాంగ్రెస్ పక్షానికి చెందిన మెదక్ ఎన్నికల అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తెలిపారు. "బీసీ రిజర్వేషన్లు మా న్యాయ బద్ధ హక్కు. కాంగ్రెస్ ప్రభుత్వం 42% రిజర్వేషన్ల రుణమిస్తూ బిల్లులు చట్టసభలో ఆమోదించిందని, బీఆర్ఎస్, బీజేపీ ఇవి ఆమోదం కావకుండా అడ్డంకులు సృష్టిస్తున్నాయని ప్రజలు గమనిస్తున్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలైతే తెలంగాణలో ప్రజాస్వామికంగా సముచిత అవకాశాల వినియోగం సాధ్యమవుతుందని మా విశ్వాసం."బంద్ సమయం లో ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతూ తన వాణిజ్య స్థాపనలను మూసివేసినట్టు కార్యక్రమ నిర్వాహకులు తెలియజేశారు. రాస్తారోకో చేపట్టుతూ స్థానిక నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు బీసీ నినాదాలతో వీధుల్లో ఒక్కసారిగా నిలబడ్డారు. నీలం మధు మాట్లాడుతూ,"గత ఎన్నికల ముందు 'మేముతో మాకంత' అని అంటూ పోరాటం మొదలెట్టామని గుర్తు చేసుకుంటున్నాము. బీసీల ఐక్యతతో, సామాజిక న్యాయం సాధించడానికి ఈ పోరాటం కొనసాగు తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తే బీసీ సమాజం సంపూర్ణ మద్దతుగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా INTUC అధ్యక్షుడు కొల్కురి నరసింహారెడ్డి, ఎంపీటీసీ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు కుమార్ గౌడ్, పటాన్ చెరు బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీశైలం, TPCC ప్రోటోకాల్ మెంబర్ ఆదిత్య రెడ్డి, TMAPS రాష్ట్ర అధ్యక్షుడు మహేష్, మాజీ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు సుంకరి రవీందర్, ముత్తంగి అశోక్, దినసంఘాల, బీసీ సంఘాల నాయకులు మరియు స్థానిక ప్రజాస్వామ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, గుండు సుధారాణి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు ( కేయూ క్రాస్ నుంచి ములుగు రోడ్ వరకు)



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 18



ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ఫర్ జస్టిస్ (తెలంగాణ బంద్). ఈరోజు కాకతీయ యూనివర్సిటీ వద్ద జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కి పూలమాల వేసి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన మద్దతు చేకూరాలని అనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. అనంతరం పార్టీ నేతలతో కలిసి కాకతీయ యూనివర్సిటీ చౌరస్తా నుంచి ములుగు రోడ్డు చౌరస్తా వరకు ర్యాలీ చేసారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్నా మా నిర్ణయం సామాజిక న్యాయానికి, ప్రజాస్వామ్యానికి అదంపట్టే నిర్ణయం. అందుకే నేడు నేను బిసి జేఏసీ పిలుపు మేరకు ఈ తెలంగాణ బందులో పాల్గొంటూ సంఘీభావం ప్రకటిస్తు న్నాను. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాసరావు, మున్సిపల్ ఫోర్ లీడర్ తోక వెంకటేశ్వర్లు, కార్పొరేట జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, విజయశ్రీ రాజాలి, ఆర్టిఏ సభ్యులు పల్లకొండ సతీష్, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు, బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## బీసీలకు రాజ్యాంగబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి




కూకట్‌పల్లి అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లిలోని వివేకానందనగర్ వద్ద నేషనల్ హైవేను బీసీ నాయకులు శనివారం దిగ్బంధం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు జిల్లా గణేష్ నేత, ఉప్పల ఏకాంత్ గౌడ్, నామాల శ్రీనివాస్ నేత, పి.శివశంకర్ నేత, కూన అమ్రేష్ గౌడ్, తెల్ల హరికృష్ణ ప్రభృతులు మాట్లాడుతూ, దేశంలో జనాభా దమాషా ప్రకారం ఎస్.సీ, ఎస్.టీ లకు రిజర్వేషన్ తోపాటు అగ్రవర్ణ పేదలకు ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ ఇచ్చినట్టు తెలంగాణలో 60 శాతం ఉన్న బీసీలకు రాజ్యాంగబద్ధంగా 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని బీసీ నాయకులు డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా అమలు చేసే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు గాని, ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఇవ్వకూడదని అన్ని రాజకీయ పార్టీలకు తెలంగాణ బీసీ సమాజం తరుపున వారు మనవి చేశారు.

## బందులో పాల్గొన్న మోకుదెబ్బ నాయకులు.



నర్సంపేట /దుగ్గొండి, అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక

42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పట్ల బీసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర బంద్ కార్యక్రమం దుగ్గొండి మండలం గిర్నిబావి గ్రామంలో గల ప్రధాన రహదారిపై నిరసన,ధర్నా కార్యక్రమం చేపట్టగా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ మండల అధ్యక్షుడు తడుక కొమురయ్య గౌడ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. విద్య, ఉపాధి తోపాటు అన్ని విధాల బీసీ కులస్తులకు న్యాయం జరగాలంటే 42శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గుండెబోయిన రమేష్ గౌడ్, జిల్లా నాయకులు మోడెం విద్యాసాగర్ గౌడ్, మహేష్ గౌడ్, కాసగాని చందూగౌడ్, సుధీర్ గౌడ్, తడుక కాంత్రి కుమార్ గౌడ్ వివిధ గ్రామాల గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్‌ను అమలు చేయాలి

**– ముథోల్ బీసీ బంద్ విజయవంతం**



ముథోల్ 18అక్టోబర్ (తెలంగాణ పత్రిక)

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని రాష్ట్ర బీసీ సంఘాల పిలుపుమేరకు శనివారం మండల కేంద్రమైన ముథోల్‌లో బీసీ జేఏసీ సంఘాలు, ఆయా పార్టీల ఆధ్వర్యంలో నాయకులు దుకాణాలు,వ్యాపార సముదాయాలు సంపూర్ణంగా బంద్ ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. బీసిలకు సకల హక్కులు, అన్ని రంగాల్లో సరైన ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాల అమలలో సరైన వాట కల్పించాలన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ వచ్చే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ అఖిలపక్ష,కుల సంఘాల నాయకులు రోళ్ళ రమేష్, బోయిడి అనిల్,తాటివార్ రమేష్, కిషన్ పటేల్, రావుల శ్రీనివాస్, రావుల గంగారెడ్డి,కోరి పోతన్న, గడ్డం సుభాష్,దేవోజీ భూమేష్, లక్ష్మి నారాయణ,సాపే వార్ కిష్టయ్య, పోలస సుధాకర్, ముత్యం రెడ్డి,జీవన్, మైత్రి సాయినాథ్, వంశీ,ధర్మ పూరి శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ మ్యాచ్‌లో అదరగొట్టిన తిలక్ వర్మను కలిసిన రాపోలు నవీన్ కుమార్



నేరేడుచర్ల అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక

పాకిస్తాన్ మ్యాచ్ లో అదరగొట్టిన తిలక్ వర్మను శుక్రవారం రోజు హైదరాబాద్ లో కలిసి అభినందనలు తెలియజేసి పూల మొక్కను అందజేసిన బిఆర్ యస్ హుజుర్నగర్ నియోజకవర్గం నాయకులు రాపోలు నవీన్ కుమార్ తిలక్ వర్మ ని సత్కరించిన పిదప మాట్లాడుతూ ఇది కేవలం మ్యాచ్ గెలుపు కాదు, ఇది మనం గెలిచిన గౌరవం అసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్‌పై కీలక ఇన్నింగ్స్ తో భారత్ విజయంలో భాగస్వామి అయిన తిలక్ వర్మ రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో గొప్ప విజయాలు అందుకోవాలని ఇది కేవలం క్రికెట్ కాదు ఇది మన సంస్కృతి, గౌరవం, మరియు మనసుల గెలుపు అని కొనియాడారు. అభినందనలు తెలిపిన వారిలో ముస్లిం నాయకులు కలిమ్, హుస్సేన్ తకెళ్ళ నాగార్జున ఉన్నారు.

# మండలంలో బి సి బంద్ విజయవంతం



మఠంపల్లి, అక్టోబర్ 18(తెలంగాణ పత్రిక)

తెలంగాణ బి సి సంఘం పిలుపు మేరకు బి సి లకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటూ శనివారం జరిగిన బంద్ లో అన్ని రాజకీయ పార్టీలు, కులసంఘాలు, వివిధ స్వచ్ఛంద సంఘాలు పాల్గొన్నారు. హుజుర్ నగర్, మఠంపల్లి ప్రధాన రహదారి పై శాంతి యుతంగా నిరసన తెలిపారు. వ్యాపారస్థులు, వివిధ పాఠశాలల యాజమాన్యం స్వచందగా తమ పాఠశాల కు సెలవు ప్రకటించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి నాయకులు మఠంపల్లి మాజీ ఉపసర్పంచ్ జాల కిరణ్ యాదవ్, గ్రంథాలయం చైర్మన్ భద్రంరాజు రామా రావు, వల్లపుదాస్ జోష్ గౌడ్, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రామ చంద్రయ్య బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య, టి డి పి మండల అధ్యక్షులు నాగేశ్వరరావు నాయక్, స్పందన యువజన సంఘం అధ్యక్షులు భరత్ నాయక్, మఠంపల్లి మాజీ సర్పంచ్ కర్నె వెంకటేశ్వర్లు,ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఏసుమల్ల రాములు, వల్లపూదాస్ సత్యం గౌడ్, బి జె పి మండల ఎస్సి సెల్ అధ్యక్షులు ఆరాల సైదులు, బి ఆర్ ఎస్ బి సి సెల్ నాయకుడు నరాల శెట్టి గోపి నాయుడు, ఎం ఆర్ పి ఎస్ మఠంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు కూరాకుల సైదులు,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులు



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక

ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి – గోదావరి దంపతులు శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తమ కుమారుడు అనీష్ రెడ్డి వివాహం ఈ నెల 24వ తేదీన హైటెక్స్‌లో జరగనున్న సందర్భంగా, ముఖ్య మంత్రికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు

**– 60 కిలోల లేబుల్ లేని ఆహార పదార్థాలు సీజ్**

**– ఫుడ్ సేఫ్టీ అధికారి,డాక్టర్ బట్టి ప్రభాకర్.**

సూర్యాపేట జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 18





ఆహార భద్రత అమలులో భాగంగా, శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని స్వీట్ షాపులు మరియు బేకరీల పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు ఫుడ్ సేఫ్టీ అధికారి, డాక్టర్ బట్టి ప్రభాకర్ తెలిపారు. ఈ తనిఖీల్లో కింది సంస్థలను పరిశీలించడం జరిగిందని వెల్లడించారు. బెంగళూరు అయ్యంగార్ బేకరీ, డాల్ఫిన్ బేకరీ, ఎల్.ఎస్. బేకరీ, ఫేమస్ బేకరీ, మిఠాయి పోట్లం శ్రీ మిత్ర శివ బేకరీ, తనిఖీలలో గుర్తించిన లోపాలు బేకరీలలో పరిశుభ్రత (శానిటరీ మెయింటెనెన్స్) మరియు సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత (పర్సనల్ హైజీన్) పాక్షికంగా మాత్రమే పాటించబడుతున్నట్టు గుర్తించారు. సిబ్బందికి సంబంధించిన వైద్య ధృవపత్రాలు (మెడికల్ సర్టిఫికెట్స్) నిర్వహించడం లేదు. తీసుకున్న చర్యలు సింథటిక్ రంగులు వాడకం వల్ల కలిగే హానికర ప్రభావాల గురించి షాపుల యజమానులకు, సిబ్బంది కి అవగాహన కల్పించారు. అనుమానం ఉన్న కొన్ని నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలను వెంటనే ధ్వంసం చేయించారు. లేబులింగ్ లేకుండా నిల్వ ఉంచిన సుమారు 60కిలోల ఆహార పదార్థాలను సీజ్ చేశారు. ఆహార భద్రతా అధికారి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్తులోనూ ఇటువంటి తనిఖీలు కొనసాగు తాయని తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లు అమలయ్యే వరకు విప్లవాత్మక ఉద్యమంగా చేపట్టాలి

**– బి.మల్లేష్, సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి.**

**– బీసీ సంఘాల బంద్ పిలుపు మేరకు**

**– బోధన్ బంద్‌లో పాల్గొన్న సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) నాయకులు.**

తెలంగాణ పత్రిక : అక్టోబర్ 18.





రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా బోధన్ పట్టణంలో ఉదయం 6 గంటల నుండి కొత్త బస్టాండ్, శక్కర్ నగర్ చౌరస్తా, ఆచనపల్లి చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, రైల్వే గేట్, రాకాసిపేట్, రాకాసిపేట్ రైల్వే స్టేషన్ చౌరస్తా, పాత బస్టాండ్, హెడ్ పోస్ట్ ఆఫీస్, రాఘవుల రైస్ మిల్ వరకు బైకుల పై ర్యాలీగా వెళ్లి బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద బీసీ ఐక్య సంఘాల నాయకులు, కాంగ్రెస్, బీ ఆర్ ఎస్, బీజేపీ, సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీల నాయకులు మాట్లాడారు. సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లును తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర గవర్నర్, ఢిల్లీలో రాష్ట్రపతి ఆమోదించని వైఖరిని నిరసిస్తూ, జీవో నంబర్ 9 ఆర్డినెన్స్ పై రాష్ట్ర హైకోర్టు స్టే విధించడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని బీసీ సంఘాలు ఐక్యంగా రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న ఆందోళన కార్యక్రమాలను సీఈఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంతా పార్టీ బలపరుస్తూ మద్దతు నిస్తుందని అన్నారు. నాడు ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోతే తమ మనుగడకే ప్రమాదమని పాలకులు గ్రహించడం వల్లే నాడు తెలంగాణ ఏర్పడిందని, అదే స్ఫూర్తితో ఇప్పుడు బీసీ రిజర్వేషన్లు అమలయ్యే వరకు విప్లవాత్మక ఉద్యమంగా బీసీలు అందరినీ కలుపుకొని ఉద్యమాన్ని చేపట్టాలని బి.మల్లేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంతా పార్టీ మండల కార్యదర్శి పడాల శంకర్, ఎస్ సాయిలు, ఎస్.బాలయ్య, డి.నాగేశ్వర్, బి. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా బంద్ ఘన విజయం

పటాన్‌చెరు నియోజకవర్గం అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక





బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాల పిలుపు మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బీసీ సంఘాలు ఘనంగా మద్దతు తెలిపారు. పటాన్‌చెరు నియోజక వర్గంలోని ఇస్నాపూర్, గుమ్మడిదల, జిన్నారం మండలాల్లో ఆందోళనలు, ధర్నాలు, రాస్తా రోకోలు నిర్వహించారు. ఇస్నాపూర్ మున్సిపల్ చౌరస్తాలో మాజీ జెడ్పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గడీల శ్రీకాంత్ గౌడ్ “బీసీ రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ మద్దతు తెలపడం అంతకులే వచ్చి నివాళులు అర్పించినట్టే. బీసీ లను అడ్డుపెట్టుకొని కాలయాపన చేస్తున్న రేవంత్ సర్కార్, హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో కూడా నిలబెట్టు కోలేకపోయి ప్రజలను మోసం చేస్తోంది.” అని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు వాగ్దానాలు చేసి, తరువాత అమలు చేయకపోవడం ప్రజా మోసమని, చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గుమ్మడిదల మండలంలో కూడా బంద్ విజయవంతమైంది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ “కామారెడ్డి డిక్లరేషన్‌లో 42% రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు అదే బిల్లు పై తానే కేసులు వేసి స్టే తెచ్చుకోవడం దారుణం” అన్నారు. బీసీ సంఘాలు, బీఆర్ఎస్ కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, బొంతపల్లి కమాన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఇక జిన్నారం మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు స్థానిక నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ “రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలను మోసం చేసింది. బీసీ వర్గాల న్యాయం కోసం బిల్లు వెంటనే అమలు చేయాలి. బీసీలకు చట్టబద్ధ రక్షణ కల్పించి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని” డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు శివరాజ్, మాజీ సర్పంచులు జనార్దన్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నరేందర్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం

పెద్దపల్లి, నియోజకవర్గ అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక)



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆపేది లేదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాల ఆద్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త బంద్ పెద్దపల్లి జిల్లాలో విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. శనివారం పెద్దపల్లిలో జరిగిన బంద్‌లో ముఖ్య అతిథి గా హాజరైన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు సింగారపు రవికుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి కొమురయ్య యాదవ్, గుర్రాల వీరేశం, జిల్లా జనరల్ సెక్రెటరీ కందుల అశోక్ పటేల్, జిల్లా సలహాదారుడు మంద భాస్కర్ యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి మండల అధ్యక్షుడు నల్లవెల్లి అశోక్, మాజీ ఎంపీటీసీ రాపోలు హనుమంతరావు, కాపులపల్లి, గోపయ్యపల్లి గ్రామ అధ్యక్షులు పెండెంఅంజి, నేరెళ్ల లక్ష్మణ్, తాడ వేన రవి, బుర్రగడ్డ అనిల్, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో బందు పర్యవేక్షించారు.బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టి నినాదాలు చేశారు.

# వరంగల్ బంద్ ప్రైవేటు వాహనాల డ్రైవర్ల దందా

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 18



బీసీ సంఘాల పిలుపు మేరకు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రశాంతంగా బంద్ కొనసాగుతోంది. ఈ మేరకు వ్యాపార, వాణిజ్య యజమానులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు. బస్సులు RTC డిపోల్లోనే ఉండటంతో రవాణా వ్యవస్థ స్తంభించింది. బస్టాండ్లో వేచి చూస్తున్న ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. బంద్ను అదును గా చేసుకొని వరంగల్, హనుమకొండ నుంచి హైదరాబాద్ ఉప్పలు రెట్టింపు డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.

## కన్నాయిగూడెం మండలంలో బీసీ బంధు ర్యాలీలో పాల్గొని బీసీ వారికీ సంపూర్ణ మద్దతు పలికిన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు

కన్నాయిగూడెం. (తెలంగాణ పత్రిక)అక్టోబర్ 18,జిల్లా బ్యూరో, కన్నాయిగూడెం

మండలంలోని కిరాణ షాపులు, జిల్లా పరిషత్ స్కూల్స్, ఎంపీపీఎస్. పాఠశాలలు, తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ ఆఫీస్ మరియు ఇతర షాపులను బంధు చేపించడం జరిగింది. శనివారం రోజునా టీపీపీసీ అధ్యక్షుడు. బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మరియు మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు ములుగు డీసీసీ అధ్యక్షుడు పైడకుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో బీసీ బందు పిలుపుతో కన్నాయిగూడెం మండలంలోని బీసీ సంఘాల నాయకులతో కలిసి బీసీ బందుకు పూర్తి మద్దతుతో బంధు విజయవంతం చేసిన కన్నాయి గూడెం మండల కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భం గా కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ ఇంచార్జి జాడి రాంబాబు గారు మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ ప్రకారం స్థానిక ఎన్నికలకు వెళ్ళొద్దని హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ సుప్రీం కోర్టుకు వినతి ఇస్తే ఆ వినతిని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేయడంపై కేంద్ర ప్రభుత్వం యొక్క కుట్ర ఉంది గవర్నర్ దగ్గర బీసీ రిజర్వేషన్ బిల్లు ఇంకా పెండింగ్లో ఉండడం బీజేపీ ప్రభుత్వం యొక్క పనితీరు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ వాటా







కల్పిస్తూ తీసుకున్న నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉండాలని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం సమాన వాటా దక్కాలి అనేది కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని, వెంటనే కేంద్ర ప్రభుత్వం గవర్నర్ దగ్గర పెండింగ్లో ఉన్న బిల్లును వెంటనే ఆమోదించి బీసీలకు సత్వర న్యాయం చేయాలని కోరారు రాజకీయంగా బీసీలు కూడా ఎదగాలని, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తూ ఎన్నికలకు వెళ్ళాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కమిషన్ ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ వేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ పార్టీకి బీసీలు రాజకీయంగా ఎదగడం ఓర్చుకోలేక గవర్నర్ దగ్గర బీసీ రిజర్వేషన్ బిల్లును పెండింగ్లో పెడుతున్నారని వాపోయారు. వెంటనే గవర్నర్ దగ్గర పెండింగ్లో ఉన్న బిల్లును చేయించాల్సింది కేంద్ర ప్రభుత్వం ఎందుకు అలసట ప్రదర్శిస్తుంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ ప్రధానిని ఇచ్చిన అని జబ్బలు చరచుకునే బీజేపీ పార్టీ ఇవ్వాళ బీసీలకు మాత్రం సమాన వాటా అందకుండా కుట్రలు పన్నుతుందని, అందుకే బీసీ జేఏసీ సంఘాల తరుపున కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తున్నాం అని,అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోట నాగేష్, కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు చిదరీ సుమన్, మాజీ వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్, జేఏసీ అధ్యక్షుడు ముదురు కొల్లా బిక్షపతి, కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు, మంగళరాపు సత్యం, పూజారి సత్యనారాయణ, బొగ్గుల సుధాకర్, ఎర్రల సర్వేష్, తాటి యాదగిరి, ఎండీ సాయాక్, ఆకుతోట సత్య నారాయణ, జేఏసీ నాయకులు చిట్యం శ్రీనివాస్, అబ్బు సతీష్, సంజీవ,బద్రి,భీమని నరేష్,రాజేశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలి: మండల బీఆర్ఎస్ నాయకులు



వాంకిడి, అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలో బీసీ హక్కుల కోసం నిర్వహించిన బంద్కు బీఆర్ఎస్ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ అజయ్ కుమార్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన 42% రిజర్వేషన్ హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలను విస్మరించి నట్లయితే, స్థానిక సంస్థల ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో బీసీ వర్గాలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పేలా ఓటు వేస్తాయని హెచ్చరించారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలోనూ, మండలంలోనూ మెజారిటీ స్థానాలు సాధించగలదని అజయ్ కుమార్ జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జాబోరే పెంటయ్య, మాజీ సర్పంచ్ బండే తుకారాం, పిప్పర్ గొంది మాజీ సర్పంచ్ బాబూలాల్, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరాటే వేణు - పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్బిజీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు

తెలంగాణ పత్రిక అక్టోబర్ 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

సమాజ సేవా కార్యక్రమాల్లో ముందుండే ప్రముఖ దంపతులు కరాటే వేణు శైలజ వివాహ వార్షికోత్సవం సందర్భంగా, ఆర్బిజీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎల్ఐసి ఎండీఆర్టీ ఏజెంట్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి స్వయంగా వారిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ "కరాటే వేణు సమాజంలో చైతన్యం కలిగించే వ్యక్తిత్వం. ఆయనకు తోడుగా శైలజ అద్భుతమైన ఆత్మీయత, ఆదర్శం చూపిస్తూ ఉన్నారు. వీరి దాంపత్య జీవితం అనేది



ప్రేమ, నమ్మకం, పరస్పర గౌరవం అనే విలువలకు ప్రతీకగా నిలుస్తుంది," అని అన్నారు. వివాహ వార్షికోత్సవం సందర్భంగా కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై దంపతులను ఆశీర్వదించారు. హర్షోత్సాహ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలో నవ్వులు, ప్రేమ, ఆనందం నిండుగా వెల్లివిరిశాయి. కరాటే వేణు తన సామాజిక బాధ్యతతో, నిబద్ధతతో ప్రజల్లో ఆదర్శంగా నిలుస్తుండగా, శైలజ సౌమ్య స్వభావంతో కుటుంబానికి బలంగా నిలుస్తున్నారు. వీరి జీవిత ప్రయాణం అనేది ఒకరిపై ఒకరికి ఉన్న ఆత్మీయతకు ప్రతీకగా, ప్రేమపూర్వకమైన బంధానికి నిదర్శనంగా నిలుస్తోంది. నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి దంపతులకు చిరకాల సుఖశాంతులు, ఆరోగ్యంతో నిండిన ఆనందమైన దాంపత్య జీవితం సాగాలని ఆకాంక్షించారు.

## శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



మఠంపల్లి, అక్టోబర్ 18(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు శనివారం శ్రీస్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హెూమములు జరిగినవి. తదుపరి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కల్యాణంలో పీటల పై పాల్గొన్న దంపతులు డి నరేందర్ గౌతమ్ వారలు పాల్గొన్నారు. ఈరోజు దేవాలయం నిత్య అన్నదానంలో 290 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.

## మండలంలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో బిసి బంద్ విజయవంతం

అక్టోబర్ 18 కొనిజర్ల (తెలంగాణ పత్రిక)

కొనిజర్ల మండల కేంద్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొనిజర్ల మండల కేంద్రంలో విజయ వంతంగా ముగిసింది.ఈ సందర్భంగా కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, సిపిఐ(ఎంఎల్ మాస్ లైన్) టిడిపి ల ఆధ్వర్యం లో కొనిజర్ల సెంటర్ల లో రాస్తారోకో నిర్వహించారు అఖిల పక్ష పార్టీల నాయకులు వడ్డే నారాయణరావు, కోసూరి శ్రీనివాసరావు, ఎర్ర బాబు, గోసు మధు, తాళ్లపల్లి కృష్ణ, తాత సుధాకర్, పాశం అప్పారావులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయాలని 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మోకాలు



అడ్డుపెట్టి బీసీలకు అన్యాయం చేసిందన్నారు తక్షణమే పార్లమెంట్లో బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకై జీవో నెంబర్ 9ని సవరించి దేశవ్యాప్తంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు బిజెపి మోసపూరిత వాగ్దానాలతో దేశంలో అధికారంలోకి వచ్చిందని రాష్ట్రంలో కూడా కల్లబొల్లి కబుర్లు చెబుతూ బిజెపి నాయకులు ఇక్కడో మాట ఢిల్లీలో ఓ మాట చెబుతు న్నారన్నారు బీసీ బిల్లు అమలు చేయకపోతే ప్రజల వారీగా దేశవ్యాప్తంగా పోరాటం నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమం లో వివిధ పార్టీల నాయకులు రాయల పుల్లయ్య, బిసి సెల్ అద్యక్షులు అవుల రామ కృష్ణ, ఉపాధ్యక్షులు సురేందర్, బోయిన పల్లి శ్రీనివాసరావు, పరికపల్లి శ్రీను, చింతనిప్పు నరసింహారావు, కోనకంచి మోషే షేక్ మస్తాన్ చల్లగుండ్ల సురేష్, మూడు సురేష్, మిట్టపల్లి స్వర్ణ రమేష్ పొట్లపల్లి గోపి, కొలిపాక వెంకటేశ్వర్లు, దర్మసోత్ కోటేశ్వరావు, చల్లా బోస్,కాశిమళ్ల భాస్కర్, మున్నా దేవర వెంకన్న, చల్లా బాబు, కందుల ఏడుకొండలు, పందిళ్ళ బస్వాయ్య,కృష్ణ, ముత్తయ్య రాములు, ఎల్లరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బంద్ ఇది ఎవరి పై పోరాటం




తెలంగాణ పత్రిక కొల్చారం రాష్ట్ర

బంద్ ఎవరి పై పోరాటం చేస్తున్నట్లు? అన్నది మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది. 42% శాతం రిజర్వేషన్ల కోసం BC సంఘాలు బంద్ చేపట్టాయి. దానికి కాంగ్రెస్, ప్రతిపక్ష BRS, BJP సహా అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. అన్ని పార్టీలు సపోర్ట్ చేస్తే మరి బంద్ ఎవరికి వ్యతిరేకంగా జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వానికా రాష్ట్ర ప్రభుత్వానికా అసలు పోరాటం ఎవరి పై మీ అభిప్రాయం కామెంట్ చేయండి.

## చేప పిల్లలు విడుదలకు చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి అక్టోబర్ 18(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

సంగారెడ్డి జిల్లాలో చేపల ఉత్పత్తి పెంపుతో పాటు మత్స్యకారుల ఆర్థిక స్థితి మెరుగుపరచడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లాకలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లాలోని నీటిమనరులైన చెరువులో కుంటలు ప్రాజెక్టులలో చేప పిల్లలు విడుదలకు చేయాల్సిన ఏర్పాట్లపై సన్నాహక సమావేశం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, మత్స్యశాఖ అధికారి మధుసూదన్, నీటి పారుదల శాఖ అధికారి జనార్ధన్, డి పి ఓ సాయి బాబాలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ చేప పిల్లల విడుదల ద్వారా మత్స్యకారులకు ఆర్థికంగా ప్రయోజనం కలగడం తో పాటు వారి జీవన వారి జీవన విధానం బలోపేతం అవుతుందని తెలిపారు. జిల్లాలో




మొత్తం 1025 సీజనల్ చెరువులు, అలాగే 79 దీర్ఘకాలంగా నీరు నిల్వ ఉండే చెరువులు ఉన్నాయని, వీటిలో సింగూరు ప్రాజెక్టు, సదాశివపేట మండలం, తంగడపల్లి నీలగిరి ప్రాజెక్టులు, నారాయణఖేడ్ డివిజన్, పరిధిలోని సిర్గాపూర్ మండలంలోని నల్లవాగు ప్రాజెక్టులలో చేప పిల్లల విడుదలకు అనుకూల మైన నీటి వనరులు పుష్కలంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. చేప పిల్లల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. మత్స్యశాఖ అధికారులు క్వాలిటీ చెక్ ప్రక్రియను ఖచ్చితంగా పాటించాలని, నాణ్యమైన చేప పిల్లలే చెరువుల్లో విడుదల చేయాలన్నారు. ఎంపీడీవోలు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసి, ప్రతి పంచాయతీ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులకు బాధ్యతలు అప్పగించి ఈ కార్యక్రమం విజయవంతం కోసం కృషి చేయాల న్నారు. పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ మత్స్య శాఖల అధికారులు బాధ్యతగా సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మత్స్యశాఖ అధికారులకు సమన్వయం, రికార్డు నిర్వహణ, చెరువుల ఎంపిక, నీటి స్థాయిల పరిశీలన, విత్తనాల నాణ్యత వంటి అంశాల పై స్పష్టమైన మార్గ దర్శకాలు ఇచ్చారు. అధికారులు సమగ్ర ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. చేప పిల్లల విడుదల కార్యక్రమం, పారదర్శకంగా ఉండేలా మత్స్యకారుల సంఘాల సమక్షంలోనే చేప పిల్లలు నీటి వనరులలో విడుదల చేయాలని ఆదేశించారు. అలాగే ప్రజా ప్రతి నిధులను తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో భాగ స్వామ్యం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం హనుమకొండలో భారీ ర్యాలీ



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 18

తెలంగాణ బంద్లో భాగంగా మేమెంతో మాకంతా అనే నినాదంతో బీసీ రిజర్వేషన్ల సాధనకై మాజీ కుడా ఛైర్మన్, ఓబీసీ ఛైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జంక్షన్ నుంచి అమరవీరుల స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు ఉద్యోగులు, అధ్యాపకులు, మేధావులు, కవులు, కళాకారులు, బీసీ కులసంఘాల నేతలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## కాంగ్రెస్, బీజేపీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకం

– బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రాజనర్సయ్య.




పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని బీఎస్పీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా బీఎస్పీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,కాకా కాలేల్కర్ కమిషన్ని అడ్డుకున్నది కాంగ్రెస్ అని విమర్శించారు. కాన్షీరామ్ పోరాటం వలనే బీసీలకు 27% శాతం రిజర్వేషన్లు అమలు అయ్యాయని తెలిపారు. రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రంలో బందుకు మద్దతు ఇవ్వడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. లోపభూయిష్టమైన జీవో నెం.9 తెచ్చి బీసీలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, బీసీ రిజర్వేషన్ల అంశంను 9వ షెడ్యూల్ లో చేర్చే అధికారం ఉన్న బీజేపీ ఎందుకు చేర్చడం లేదని నిలదీశారు. రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు బీసీ రిజర్వేషన్ల అంశంను 9వ షెడ్యూల్లో చేర్పించాలని డిమాండ్ చేశారు.చేర్చడం చేతకాక పోతే నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జి జింక ఉదయ్, నియోజకవర్గ అధ్యక్షులు జనగామ లింగయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జనగామ మల్లేష్ ,సీనియర్ నాయకులు సలిగంటి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



తెలంగాణ పత్రిక రేగోడు అక్టోబర్ 18

బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలనికోరుతూ శనివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రమైన రేగోడులో వ్యాపారాలను స్కూళ్లను బంద్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో మోసం చేస్తున్నాయని మండిపడ్డారు, ఈ కార్యక్రమంలో రేగోడు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండల కేంద్రంలో బీసీ బంద్‌ను విజయవంతం చేసిన బీసీ సంఘాలు




గొల్లపల్లి అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండల కేంద్రంలో బీసీ సంఘాల పిలుపు మేరకు మండలంతో పాటు వివిధ గ్రామాల బీసీ సంఘాల నాయకులు, యువత, మహిళలు, కార్మికులు కర్షకులు యువకులు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల ప్రాముఖ్యత బీసీలు సమాజంలో పెద్ద సంఖ్యలో ఉన్నా, రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల లో తమ సంఖ్యకు తగిన ప్రాతినిధ్యం లభించడం లేదు. అందుకే బీసీ రిజర్వేషన్ 42% కల్పించాలని డిమాండ్ చేస్తు ఇది సామాజిక న్యాయం కోసం, సమాన అవకాశాల కోసం కీలకమైన అడుగు అవుతుంది బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు. బీసీ జనాభా కు అనుగుణంగా హక్కులు, అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ వర్గాల ఐక్యతను చూపించడం మరియు తమ హక్కుల కోసం నినాదాలు చేశారు.ఈ బంద్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బీసీ కుల సంఘాలకు నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, బీసీల హక్కుల సాధనలో ఐక్యతతో ముందుకు సాగాలనీ కోరారు.

## బిసి 42 రిజర్వేషన్ల అమలు చేయాలని బిజెపి పై కదం తొక్కిన అఖిలపక్షల బంద్ విజయవంతం

తెలంగాణ పత్రిక అక్టోబర్ 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రాస్తారోకో. బంద్‌లో భాగంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో తిమ్మిడి హనుమంతరావు అధ్యక్షతన జరిగిన బంద్ లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, కాంగ్రెస్, సిపిఎం, బిఆర్ఎస్, తెలుగుదేశం. బీఎస్పీ.పార్టీల.బీసీ సంఘాల ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం. బచ్చోడు. బీరోలు. పిండిప్రోలు గ్రామంలోని ప్రవేట్ స్కూల్ .ప్రభుత్వ పాఠశాలలు, బ్యాంకులను భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ .అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మాజీ జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ . కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు తిమ్మి డి హనుమంతరావు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను. టిఆర్ఎస్ మండల నాయకులు గంట కృష్ణ. న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్. జర్నలిస్టుల సంఘం జిల్లా నాయకులు పప్పుల శ్రీనివాసరావు. బీసీ సంఘాల మండల అధ్యక్షుడు మేకల సైదులు. ఎన్నబోయిన రమేష్ లు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వమే అమలు చేయాలని దీంట్లో నిర్లక్ష్యం బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉందని అన్నారు, ప్రజలను అయోమయానికి గురి చేయడానికి నేటి బంద్ లో బిజెపి పాల్గొనడం కూడా విడ్డూరంగా ఉందని అన్నారు, ఇప్పటి ఇప్పటికైనా తెలంగాణలోని ఇద్దరు కేంద్ర మంత్రులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపీలు కేంద్రంతో మాట్లాడి బీసీ రిజర్వేషన్లు సాధించాలని ఆయన వారిని డిమాండ్ చేశారు, లేకపోతే భవిష్యత్తులో జరిగే బీసీలకు 42 రిజర్వేషన్ల కోసం ఉద్యమాలను అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఉద్యమాలన్ని చేపడతామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పులఅశోక్. కొలిశెలం స్వామి. ఉన్నం రాజశేఖర్. యూత్ కాంగ్రెస్ మండల నాయకులు నల్లమల్ల నిరన్ కుమార్ బీసీ సంఘం మండల అధ్యక్షులు మేకల సైదులు తురక దినేష్ తురక వేణు రేఖ రామారావు నెర్సుల వెంకటేశ్వర్లు. కొప్పుల వెంకట్రావు. ఆలేటి రంగయ్య.గుగ్గిళ్ళ అశోక్. సర్దార్. పోలే పొంగు వెంకటేశ్వర్లు. మట్టే నాగేశ్వరరావు. మైనార్టీ సంఘం నాయకులు షేక్ ఇమామ్ ఎస్ డి ఇమామ్. గోళ్ళ లింగయ్య. తాటికొండ కిరణ్. కొమ్ము వీరబాబు. పరికపల్లి శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటను పరిశీలించిన ఏవో డి. బాలాజీ

అక్టోబర్ 18 కొనిజర్ల (తెలంగాణ పత్రిక)



కొణిజర్ల మండలం మల్లుపల్లి గ్రామంలో వరి పంటను పరిశీలించి వరిలో మానుపుండు తెగులు, బాక్టీరియా తెగులు కనిపించడం, పైన చెప్పిన తెగుళు పురుగులు అందరు రైతులు సన్నాలు వరి వేశారు ఈరకం వరి తెగ్గుళ్ళు తట్టుకొనే స్వభావం చాలా తక్కువ, ఆలస్యంగా నాటు వేసిన వరి నాటు వేసిన మొతాదుకు మించి యూరియా వేసిన అధిక గాలిలో తేమ ఉండటం వలన బెట్టా పరిస్తులలో వున్నపుడు పైన చెప్పిన తెగుల్లి వస్తాయి

1) బాక్ట్రీయ తెగుళ్ళు

ఎ) ఈ తెగుళ్ళ వున్నపుడు పొలం లో పాత నీరు నిలవాలేకుండా చేసి బయటకు పంప్పాలి మళ్ళీ కొత్త నీరు పెట్టాలి

సి) యూరియా వెయ్యవద్దు

సి) ఎకరాకు పోటాష్ 25 కేజీలు వేసుకోవాలి

డి) ప్లంటోమైసిన్ లేదా బాక్టీరియో మైసిన్ ఎకరాకు 40 గ్రాములు ఎకరాకు 10 రోజులలో రెండు సార్లు పిచకారి చెయ్యాలి

2 )మానుపుండు తెగులు

ఎ) ఈ మాను పుండు తెగులు వరి పొట్ట దశలు వున్నపుడు మబ్బులతో కూడుకున్న చిరు జల్లులు పడుతున్న సమయం లో పొట్ట నుండి గింజలు బయటకు వచ్చినప్పుడు గింజలు మీద పసుపు రంగు ఉండలు ఉండలుగా సిలింద్ర బీజలు చుట్టుకొని ఉంటాయి ఇవి గాలి వలన ఒక కంకి నుండి ఇంకొక కంక్కికి మరియు పక్క పొలానికి వ్యాపిస్తుంది మానుపుండు తెగులు ని కొందరు కాటుకు తెగులు అంట్టారు. దీనిని అదుపు చేసుకోవాలి అంటే కార్బాడి జామ్ 2గ్రా!! ఒక లీటర్ నీటికి కలిపి పిచ్ కారి చెయ్యాలి మానుపుండు తెగులు వచ్చిన తరువాత కంటే చిరు జల్లులు పడుతున్న సమయంలో ముందు గా పిచ్ కారి చేసుకుంటే ఈ తెగులు అదుపులో ఉంటుంది మల్లుపల్లిలో రైతు దామ వెంకటేశ్వర్లు వరి పొలాన్ని పరిశీలించటం జరిగింది. ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయ అధికారి దొడ్డిగార్ల బాలాజీ, రైతులు పాల్గున్నారు

## మండలంలో బిసి బంద్ విజయవంతం

మఠంపల్లి, అక్టోబర్ 18(తెలంగాణ పత్రిక)



తెలంగాణ బి సి సంఘం పిలుపు మేరకు బి సి లకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటూ శని వారం జరిగిన బంద్‌లో అన్ని రాజకీయ పార్టీలు, కులసంఘాలు, వివిధ స్వచ్ఛంద సంఘాలు పాలొన్నారు. హుజుర్‌నగర్, మఠంపల్లి ప్రధాన రహదారి పై శాంతి యుతంగా నిరసన తెలిపారు. వ్యాపా రస్థులు, వివిధ పాఠశాలల యాజమాన్యం స్వచందగా తమ పాఠశాలకు సెలవు ప్రకటించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో బి నాయకులు మఠంపల్లి మాజీ ఉపసర్పంచ్ జాల కిరణ్ యాదవ్, గ్రంధాల యం చైర్మన్ భద్రంరాజు రామారావు, వల్లపుదాస్ జోష్ గౌడ్, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రామచంద్రయ్య బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య, టి డి పి మండల అధ్యక్షులు నాగేశ్వరరావు నాయక్, స్పందన యువజన సంఘం అధ్యక్షులు భరత్ నాయక్, మఠంపల్లి మాజీ సర్పంచ్ కర్నె వెంకటేశ్వర్లు, ఎంఆర్‌పి ఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఏసుమల్ల రాములు, వల్లపు దాస్ సత్యం గౌడ్, బి జె పి మండల ఎస్సి సెల్ అధ్యక్షులు ఆరాల సైదులు, బి ఆర్ ఎస్ బి సి సెల్ నాయకుడు నరాల శెట్టి గోపి నాయుడు, ఎం ఆర్ పి ఎస్ మఠంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు కూరాకుల సైదులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 22న జాబ్ మేళా నిర్వహణ జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్

పెద్దపల్లి ,ప్రతినిధి అక్టోబర్ 18 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలోని నిరుద్యోగ యువతి ,యువకులకు బ్రహ్మోత్సవ ఇండస్ట్రీస్ సంస్థ గర్రెపల్లి, భూపతిపూర్, సుల్తానాబాద్, పెద్దపల్లి లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 22న బుధవారం రోజున రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తు న్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రహ్మోస్ ఇండస్ట్రీస్ సంస్థ పెద్దపల్లి జిల్లాలో మిషన్ ఆపరేటర్ ,సూపర్వైజర్, ప్రొడక్షన్ ఇంచార్జ్ ,మిషన్ లేబర్, క్లర్క్, ఆఫీస్ స్టాఫ్, మొత్తం 14పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మిషన్ ఆపరేటర్, సూపర్వైజర్, ప్రొడక్షన్ ఇంచార్జ్ పోస్టులకు పదవ తరగతి ,ఐటిఐ, డిప్లమా చేసిన వారు, క్లర్క్ అండ్ ఆఫీస్ స్టాఫ్ పోస్టులకు డిగ్రీ, డిప్లమా ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18-35 లోపు ఉండాలని, తెలిపారు. ఆసక్తి ఉన్నవారు అక్టోబర్ 22న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసు కోవాలని, మరిన్ని వివరాలకు 9652853295, 8985336947, 8121262441 ఫోన్ నెంబర్‌లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ల పై బిజెపి వైఖరి స్పష్టం చేయాలి

– సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్.

– బంద్ సందర్భంగా రాస్తారోకో నిర్వహించి, బిజెపి, బిఆర్ఎస్‌కు చెందిన బీసీ నేతల హోటళ్ళు మూసివేయించిన సిపిఐ నేతలు.





కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 18:

42 శాతం బీసీలకు రిజర్వేషన్ల అంశంపై కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ వైఖరి స్పష్టం చేయకపోవడం దుర్మార్గమని,ఆ పార్టీని బీసీలు నమ్మవద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు. శనివారం బీసీ రిజర్వేషన్ల పై రాష్ట్ర వ్యాప్తం గా బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ సందర్భంగా కరీంనగర్ లో సిపిఐ పార్టీ తెల్లవారుజామున బస్టాండ్ వద్ద బీసీ సంఘాలతో కలిసి బంద్‌లో పాల్గొన్నదని, ఈ రిజర్వేషన్ల పై కేంద్ర ప్రభుత్వ విధానం స్పష్టం చేయాలని సిపిఐ ఆధ్వర్యం లో రాస్తారోకో నిర్వహించడం జరిగిందని, బీసీ సామాజిక వర్గానికి చెందిన బిజెపి, బిఆర్ఎస్ నాయకుల హోటళ్ళు బంద్ పాటించకపోవడంతో వాటిని మూసివేయించడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి అటు అసెంబ్లీలో ఇటు బయట ప్రకటించి దాన్ని అమలు చేసే దిశగా అసెంబ్లీలో అందరి ఆమోదం తెలిపితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తుందని, రిజర్వేషన్ల ఫలాలు బీసీలకు దక్కాలంటే తక్షణమే కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యుల్‌లో చేర్చాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బూర్జువా రాజకీయ పార్టీలు వారి వారి అవసరాలకు, ఓట్ల కోసం, సీట్ల కోసం మాత్రమే బీసీలను వాడుకుంటూ వదిలేస్తు న్నారని, దేశ ప్రధాని నేను బీసీ బిడ్డనని, చాయ్ వాలానని గొప్పలు చెప్పడం తప్ప బీసీ జనాభాకు ఒరగబెట్టింది ఏమీలేదని, బిజెపి విధానాలను దేశ ప్రజలు మరీ ముఖ్యంగా బీసీలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో బీసీలకు అన్యాయం చేసే వారికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, కసిరెడ్డి మణికంఠ రెడ్డి,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కటికరెడ్డి బుచన్న యాదవ్, బామండ్ల పెల్లి యుగేందర్, బీర్ల పద్మ, మచ్చ రమేష్, రామారపు వెంకటేష్, నాయకులు చెంచల మురళి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సంకల్పం బీసీలకు 42% రిజర్వేషన్ ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 18

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ ఇటీవల జీవో విడుదల చేయడం జరిగింది అని ఆ జీవోను హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేయడంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ అక్టోబర్ 18 శనివారం తెలంగాణ బీసీ బంద్ కు పిలుపునిచ్చిన తరుణంలో అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి మండల కేంద్రాలలో బీసీ సంఘాలు నిర్వహించిన వివిధ ర్యాలీలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. బీసీలకు హక్కుగా లభించాల్సిన రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ కల్పించి బీసీలకు న్యాయం చేయాలని చూస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని అణిచి వేయాలని కొందరు వ్యక్తులు రాష్ట్ర హైకోర్టు ద్వారా స్టే విధించడం బాధకరమన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు పై కట్టుబడి ఉందని బీసీల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధితో న్యాయం కోసం అవసరమైతే సుప్రీంకోర్టులో పోరాడి బీసీలకు 42% రిజర్వేషన్లు అందించే వరకు కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట బీసీ యువత గట్ల నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.వి సత్యనారాయణ, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు,



తాళ్ళ శంకర్, పందేటి వెంకటేశ్వరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాకనాటి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం.డివలీపాషా, సిపిఐ పార్టీ నాయకులు సుంకిపాక ధర్మ, జనసేన పార్టీ నాయకులు ఎస్కే రహీం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు అమర్లపూడి రాము, పండూరి వీరబాబు, బిజెపి పార్టీ నాయకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# సారు వారి విధులు కోసం పెద్ద సారు ఆదేశాలు

- సీనియర్ అసిస్టెంట్ కి డిప్యూటీ తహసీల్దార్ గా విధులు కొనసాగింపు
- రెండు మండలాలలో డిప్యూటీ తహసీల్దార్ గా విధి నిర్వహణ!
- అక్రమ రేషన్ బియ్యం కేసులో పోజులిస్తున్న ఓ సీనియర్ అసిస్టెంట్ అధికారి
- స్టేట్మెంట్, పంచినామా, 6ఎ కేసు నమోదు చేసేది ఎవరు? సీనియర్ అసిస్టెంట్ లేదా డిప్యూటీ తహసీల్దార్ కా ఎవ్వరికి ఆ అధికారం ఉంటుంది?
- మిగితా సీనియర్ అసిస్టెంట్ లకు ఆ డిప్యూటీ తహసీల్దార్ అదృష్టం ఎందుకు వరించటం లేదు!.
- దీని వెనకాల DSO మరియు ట్రెసా జిల్లా అధ్యక్షులు యొక్క హస్తమా
- సార్ వారి విధులు అధికారమా! అనధికారమా!

అశ్వారావుపేట అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక

జిల్లాలోని ప్రభుత్వ అధికార యంత్రాంగంలో ప్రమోషన్లు లేకపోయినప్పటికీ వాటిపై మక్కువ కలిగిన అధికారులు ఉన్నత స్థాయి అధికారులతో ఓ ఒప్పందాన్ని ఏర్పాట్లు చేసుకొని దర్జాగా విధులు కానీ విధులకు హాజరై భద్రాద్రి జిల్లాలోనే సంచలనం సృష్టిస్తుంది. పౌర సరఫరా విభాగం నందు సీనియర్ రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి డిప్యూటీ తాసిల్దారు అవతారం ఎత్తి రెండు మండలాల్లో విధులు కాని విధులు నిర్వహించి అక్రమ రేషన్ బియ్యం ఏరువేతలో ఫోటోలకు ఫోజులిస్తూ దర్జాగా డిప్యూటీ తహసీల్దార్ అంటూ స్టేట్మెంటు మరియు పంచినామా తో పాటు 6 ఏ కేసును సైతం యదేచ్ఛగా కొనసాగిస్తున్న ఇట్టి విషయం జిల్లా స్థాయి అధికారులకు తెలిసినప్పటికీ రహస్యంగా ఉంచటం సంచలనం సృష్టిస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా పౌర సరఫరా (సివిల్ సప్లై) విభాగం నందు సీనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న గుర్రం ప్రభాకర్ రావు అనే ఉద్యోగి డిప్యూటీ తాసిల్దార్ ఉద్యోగంపై మోజుపడి గత మూడు సంవత్సరాల నుండి జిల్లాలోని నియోజకవర్గమైన అశ్వారావుపేట దమ్మపేట మండలాలకి డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తూ దర్జాగా అక్రమ రేషన్ బియ్యం ఏరువేతకు శ్రీకారం చుట్టారు. అంతేకాకుండా సారు వారు



ఆదేశాలకు పెద్దసారు వారు సైతం ఓ ఇంచార్జి ఆర్డర్ ను సైతం విడుదల చేసి సార్ వారు విధులకు ఆటంకం కలిగించకుండా సకల సౌకర్యాలను సైతం ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రజలు భారీగా చర్చించుకుంటున్నారు.

**ప్రభుత్వ ప్రమోషన్లు లేకుండా డిప్యూటీ తాసిల్దారిగా విధి నిర్వహణలు!**

ప్రభుత్వ సెక్టార్లలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు ఆయా ప్రధాన కార్యాలయాల నుండి ప్రమోషన్ ఆర్డర్లు వస్తేనే తప్ప జిల్లా స్థాయి అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ కేవలం కొన్ని నిబంధనలకు మాత్రమే వర్తిస్తాయని అందరికీ తెలిసిన నగ్న సత్యం రెవిన్యూ శాఖలో మండలం నుండి జిల్లా స్థాయి వరకు ఏ అధికారికైన ప్రమోషన్ రావాలంటే ప్రధాన కార్యాలయం అయిన భూ పరిపాలన ప్రధాన కమిషనర్ ఆఫీస్ కార్యాలయం నుండి ఆదేశాలు జారీ చేయటం తప్పని సరి మరియు తదుపరి ఉద్యోగస్తులు ప్రమోషన్ పై కింది స్థాయి నుంచి పై స్థాయికి వెళ్ళటం సర్వసాధారణమే అని అందరికీ తెలిసిందే! జిల్లా కేంద్రంలోని ఓ పెద్ద సారు సిబ్బంది కొరతతో కొన్నాళ్ల వరకు విధులు నిర్వహించవలసిందిగా ఇంచార్జి ఆదేశాలు జారీ చేయడంతో సారు వారు బరితెగించి రెండు మండలాల్లో భారీ స్థాయిలో దండుకోవటం భారీ చర్చనీయాంసంగా మారింది.

**అక్రమ రేషన్ బియ్యం పట్టివేతలో కేసులు చేసేది ఎవరు?**

కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేద కుటుంబాలకు పిడికెడు అన్నం అందించాలని సదా ఉద్దేశంతో నెల నెల ఉచితంగా రేషన్ బియ్యం అందించడంతో కొందరు అక్రమార్కులు అట్టి వాటితో భారీగా వ్యాపారాలు కొనసాగించి సొమ్ము చేసుకోవడం సర్వసాధారణమైంది ఇటువంటి వాటిని నిర్మూలించడం కోసం ప్రభుత్వం రెవెన్యూ శాఖలోని



డిప్యూటీ తాసిల్దారులకు ఆదేశాలను ఇవ్వటంతో అధికార యంత్రాంగం మెరుపు దాడులు నిర్వహించి అక్రమ వ్యాపారస్తులపై అనేక కేసులు నమోదు చేయడమే కాకుండా వారిని జైలుకు పంపిస్తున్న సందర్భాలు అనేకంగా కనిపిస్తున్నాయి ఇటువంటి సందర్భంలో రేషన్ పట్టుబడిన వ్యక్తి వద్దనుండి డిప్యూటీ తాసిల్దార్ స్టేట్మెంటు మరియు పంచనామా నిర్వహించి తదుపరి రేషన్ బియ్యాన్ని వేరే డీలర్ షాపు వద్ద అప్పగించి మరుసటి రోజు పట్టుబడిన వ్యక్తి పై 6ఏ రిపోర్ట్ తయారుచేసి సంబంధిత శాఖ జిల్లా పౌర సరఫరా శాఖ లోని డిస్టిక్ సివిల్ సప్లై (డీ ఎస్ ఓ) అధికారులకు అందించాలి. అంతేకాకుండా కేసు నమోదు చేసే కార్యక్రమాలంతాను డిప్యూటీ తాసిల్దారులదే! సదరు ఉద్యోగికి ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఇటువంటి కార్యక్రమాలు అర్హత లేదని జిల్లా ప్రజల సైతం గళం ఎత్తుతున్నారు. కానీ అశ్వారావుపేట మరియు దమ్మపేట సివిల్ సప్లై విభాగం నందు ఉద్యోగం గానీ ఉద్యోగి విధులు నిర్వహిస్తూ భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడుతున్న ఇట్టి విషయం సదర జిల్లా అధికారులకు తెలిసినప్పటికీ మౌనం వహించటం వెనుక అంతర్గత రహస్యం ఏమిటో! అని జిల్లా ప్రజలు భారీ స్థాయిలో విమర్శించుకుంటున్నారు ఇప్పటికైనా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ సదరు ఉద్యోగు పై చర్యలు చేపడితే అనేక నిజాలు బయటపడే అవకాశం ఉంటుందంటూ ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# బిసి బంద్ లో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపిన బిజెపి నాయకులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్,18)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జెఎసి పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ సంపూర్ణంగా తెలంగాణ బంద్ (బీసీ బంద్)" లో పాల్గొని మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిండు అసెంబ్లీలో చెప్పారు. అన్నీ తెలిసి కూడా బీసీలను మోసం చేస్తున్నారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసింది. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయి. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్ల పాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9 వ షెడ్యూల్ లో చేర్చారు.ఈ ప్రభుత్వం కూడా పేరుకు కమీషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదు లెక్కలు తీశారు. కానీ అవన్నీ తప్పుల తడక 52 శాంతం ఉంటే 42శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారు. ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్నంత కాలం ఆ కుటుంబం వారికే అధికారం దక్కుతుంది. అ కుటుంబమే రాజ్యం ఏలుతుంది.కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా స్వతంత్రం వచ్చినప్పటినుండి ఒక్క బీసీ,ఒక ట్రైబల్ ముఖ్యమంత్రి కాలేక పోయారు. ఈ రాష్ట్రంలో బీసీలు 8 మంది మంత్రులుండాలి.. కానీ ముగ్గురున్నారు. ఉన్నా వారికి ఇచ్చిన మంత్రి శాఖలు చిన్నవి. బీసీల పట్ల మొసలికన్నీరు కాకపోతే నామినేటెడ్ పోస్టులో ఎందుకు బీసీలకు స్థానం కల్పించలేదు. మోదీ, క్యాబినెట్ లో 27 మంది ఓబీసీ, మంత్రులు ఉన్నారు. బిజెపి నిజాయితీని ఎవరు శంకించలేరు. మాదిగ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి



అమలు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, తమిళనాడులో ఏ పద్ధతి ప్రకారం చేశారో అదే పద్ధతి లో ఇక్కడ కూడా చెయ్యాలి.ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదు. బీసీ బంద్ విజయవంతం కావడం తొలిసారి. 42 శాతం రిజర్వేషన్ల స్థానిక సంస్థలలో మాత్రమే కాదు చట్టసభల్లో కూడా రిజర్వేషన్లు వచ్చే వరకు ఆగదు మరొక్కసారి తెలంగాణ బంద్ (బీసీ బంద్)"కు సహకరించిన బీసీ సంఘాల నాయకులకు, బోయిని పల్లి మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజే స్తున్నాను. ఆశయాన్ని ముద్దాడే వరకు ఐక్యంగా ఉద్యమాలు చేద్దాం. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, నాయకులు రాజూరి కిరణ్, సారంపల్లి రాజు ,స్వామి కుమార్, కల్యాణ అనిల్ కుమార్, మధు, ప్రదీప్, సాయికుమార్ ,బ్రహ్మ ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు మద్దతు తెలిపిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



గొల్లపల్లి, అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బంధుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో, గొల్లపల్లి మండల కేంద్రంలోని బీసీ సంఘాల ఆధ్వర్యంలో 42% రిజర్వేషన్ అమలు చేయాలనే డిమాండ్‌తో బైక్ ర్యాలీ నిర్వహించి గ్రామపంచాయతీ వద్ద వంటా వార్పు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని, బీసీ సంఘాలకు పూర్తి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం బీసీ వర్గాల హక్కుల కోసం కట్టుబడి పనిచేస్తుందని, 42% రిజర్వేషన్ సాధన దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ర్యాలీలో పెద్ద ఎత్తున బీసీ సంఘులు నాయకులు వ్యాపారస్తులు సంపూర్ణంగా మద్దతు తెలిపారు ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నరు.

# నరేందర్ రెడ్డికి సన్మానం



కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 18 :

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అత్యుత్తమ ఉపాధ్యాయుని అవార్డు స్వీకరించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యా రంగంలో అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ ఉత్తమ ఫలితాలకు నాంది పలుకుతున్న ఖ్యాతి చెందిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డిని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, తాజా మాజీ సర్పంచ్, గోపాలరావుపేట కర్ర సత్య ప్రసన్నా వెంకటరామ్ రెడ్డి సన్మానించచారు రెహమాన్, మాజీ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ సిరిపురం నాగ ప్రసాద్ గారు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పటాకుల వల్ల కలిగే కాలుష్యం నియంత్రణకు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 18 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలోని ప్రజలు దీపావళి పండుగ సందర్భంగా పటాకులను నిర్విరామంగా వాడకుండా, ప్రభుత్వం, తెలంగాణ పర్యావరణ నియంత్రణ మండలి (టీ జి పీసీబి) సూచించిన విధంగా మాత్రమే వినియోగిస్తూ కాలుష్యం నియంత్రణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తాజా నివేదిక ప్రకారం, 2024లో పటాకులు వాడే దీపావళి రోజున, కాలుష్యం సాధారణ ప్రమాణాల కంటే అధికంగా ఉన్నాయి. దీని వల్ల ప్రజారోగ్యం పై దుష్ప్రభావాలు పడే అవకాశ ముందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వం విధించిన పరిమిత సమయాల్లో (రాత్రి 8:00 నుంచి 10:00 వరకు) మాత్రమే పటాకులు ఉపయోగించాలని, హాస్పిటల్స్, పాఠశాలలు, ఇతర శాంతి ప్రాంతాల్లో పటాకులు వాడటం పూర్తిగా నిషేధించబడిందన్నారు.ప్రజలందరూ శ్రద్ధగా వ్యవహరించి, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఐపీఎస్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు



పెద్దపల్లి,నియోజకవర్గం అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక)

సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు నూతన వస్త్ర వేషధారణలో రంగవల్లులతో అందంగా అలంకరించి దీపాలు వెలిగించారు.వేడుకలలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ పాల్గొని విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దీపావళి చెడుపై మంచి గెలిచిన సంకేతమని, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని,పటాకులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 42% శాతం బిసి రిజర్వేషన్ అమలు చేయాలని బందు కు సంపూర్ణ మద్దతు

- బిసిలకు 42% శాతం రిజర్వేషన్ అమలు చేయాలి.



బోయినిపల్లి (తెలంగాణ పత్రిక, అక్టోబర్,18)

రాజన్న సిరిసిల్ల జిల్లా డివిజన్ కేంద్రంగా ఉన్న వేములవాడలో సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బస్సు డిపో వద్ద బిసి సంఘాలు బందుకు పిలుపు ఇచ్చిన సందర్భంలో సిపిఎం పార్టీ పక్షాన బందుకు పూర్తి సంపూర్ణమద్దతు తెలియజేసి తెల్లవారుజామునే 5 గంటలకు, బస్సు డిపో వద్ద ధర్నా చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, అలాగే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్ట రూపకంగా అమలు చేయాలని సిపిఎం పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని,డిమాండ్ చేయడం జరిగింది. ఈరోజు బందు పిలుపుకు సహకరించిన అన్ని వర్గాల వ్యాపారస్తులకు, సాధారణ ప్రజలకు, సిపిఎం పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేములవాడ సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు ఎగమాటి ఎల్లారెడ్డి, ముక్తి కాంతా అశోక్, గురిజల శ్రీధర్,రామంచ అశోక్,చిలుక బాబు, కడారి శివ, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## సంజీవ్ మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది

- గండు సంజీవ్ మరణించడం కాంగ్రెస్ పార్టీకీ తీరని లోటు.
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు





పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 18 ( తెలంగాణ పత్రిక )

జూలపల్లి మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గండు సంజీవ్ శుక్రవారం రోజున హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండె పోటుతో మరణించటంతో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శనివారం రోజున జూలపల్లి మండలం కాచపూర్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి వారి ప్రార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తదుపరి వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి సంతాపన్ని తెలిపారు అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి గండు సంజీవ్ అంతిమ యాత్రలో పాల్గొని తన పాడే మోశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడలో బంద్ విజయవంతం బీసీ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 18:-

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్చేస్తూ, బీసీ సంఘాలు పిలుపుమేరకు శనివారం రోజున అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో బంద్ విజయవంతమైంది. శనివారం ఉదయం బీసీ సంఘం నాయకులు ఇచ్చోడ లోని వీధులలో తిరుగుతూ, దుకాణాలు తెరవకుండా మూసి వేయించారు బందుకు వివిధ రాజకీయ పార్టీ నాయకులు పూర్తి మద్దతు ప్రకటించడంతో పాటు బంద్లో పాల్గొన్నారు .బంధు సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో రాస్త రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి నరాల రమణయ్య పిల్లి నరేష్ మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల అమలు పరచకుంటే తమ ఉద్యమము తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు రిజర్వేషన్లు తమ హక్కు అని, రిజర్వేషన్లు అమలుపరిచే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదే అన్నారు .దేశానికి స్వతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్న ఆర్థికంగా, రాజకీయంగా , సామాజిక రంగాలలో అగ్రవర్ణాలే





పెత్తనం కొనసాగుతుందని జనాభాలో 56% ఉన్న బీసీలకు మొండిచేయి దక్కుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు బీసీల ఉద్యమం ఇది ప్రారంభమైందని ఇక ఈ ఉద్యమము దేశవ్యాప్తంగా కొనసాగి దేశంలో బీసీల రాజ్యాధికారం రావాల్సిందని వారు అన్నారు ఈ కార్యక్రమానికి సంఘీభావం ప్రకటించి రాస్తా రోకో లో పాల్గొన్న భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు ఏనుగు కృష్ణారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు తెహేరె రమేష్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కళ్లెం నారాయణరెడ్డి ,ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్, బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు పోశెట్టి ,న్యాయవాది దమ్మ పాల్ ,ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు బద్దం పురుషోత్తం రెడ్డిలు బీసీ సంఘం నాయకులు గాడ్జే సుభాష్,,మేరాజ్ అమ్మద్, మాధవరావు ఆమెటే కదం బాబా రావు పటేల్ అంబేకార్ పాండురంగు అబ్దుల్ అజీజ్ ,వెంకటేష్ సామల సుదర్శన్ ,బాలాజీ ,గణేష్, నరాల రవీందర్, బలగం రవి జాదవ్ కిరణ్ ముండే పాండురంగ్, జాదవ్ రాము పాన్ పట్టే సుభాష్ లక్ష్మణ్ చారీ,,శ్రీనివాస్ యాదవ్., ఖదీర్ తదితరులు పాల్గొని బీసీ రిజర్వేషన్ లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు .రిజర్వేషన్ ఉద్యమంలో తమ వంతు పూర్తి మద్దతు, సహకారం అందజేస్తామని బిజెపి కాంగ్రెస్ బీఎస్పీ ధర్మ సమాజ పార్టీ ఎంఐఎం,పార్టీ మరియు సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు రాథోడ్ ప్రవీణ్ కుమార్ నాయకులు తెలియపరిచారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేంతవరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై ఎమ్మార్పీఎస్ నీడల వెంటాడుతుంది.

- ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 18 :-

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ జాతీయ కన్వీనర్, కో కన్వీనర్లు ఆర్ కృష్ణయ్య జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర వ్యాప్త బాంద్ కు పిలుపునిచ్చినటువంటి నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ సంపూర్ణంగా బందలో భాగస్వామ్యం కావాలని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది, అందులో భాగంగా శనివారం రోజునా అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అలాగే జిల్లా కేంద్రంలో బిసి సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, చిక్కల దత్తు, కలల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బంద్లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ శ్రేణులు పాల్గొని మద్దతు తెలిపి బంద్లో భాగస్వామ్యం అవుతూ సంపూర్ణంగా శాంతి యుతంగా బంద్ విజయవంతం కోసం బీసీ సంఘాల నాయకులతో మమేకమై ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్,వామ పక్షాలు, సంపూర్ణం



గా మద్దతు తెలిపిన కూడా సమస్య పరిష్కారం కాకపోవడానికి కారణమేందో ఈ యొక్క పార్టీలు తెలపాలని ఆయన ప్రశ్నించారు? 56% జనాభా కలిగిన బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయమని, అదేవిధంగా బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలో ఉండి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చొరవ చూపే బాధ్యత తీసుకోవాలని గుర్తు చేస్తున్నాం. ఇక్కడ మాటలు చెబుతున్న బిఆర్ఎస్ క్షేత్రస్థాయిలో పోరాటాన్ని కొనసాగించాలని కోరుతున్నాం, రాజ్యాంగం 50% రిజర్వేషన్లకు మాత్రమే పరిమిత అని చెబుతున్న సాకులు సరైనవి కావని అగ్రకులాలకు జనాభాకు మించి 10% జనాభాకు మించి కల్పించడం దేనికి సంకేతం? తమిళనాడు రాష్ట్రంలో 69% రిజర్వేషన్లు అమలవుతున్నప్పుడు, దేశానికి ఒకే రాజ్యాంగం ఉండాలని జమ్మూ కాశ్మీర్ అంశంలో ఆర్టికల్ 370 డి రద్దు చేస్తూ అనేక సందర్భాలలో ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణలు చేస్తున్నటువంటి పరిస్థితుల్లో ఈ యొక్క 42% రిజర్వేషన్ కు కూడా 9 షెడ్యూల్ చేర్చి, పార్లమెంటు ద్వారా చట్టబద్ధత కల్పించి బీసీలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ తరఫున విజ్ఞప్తి చేస్తున్న డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో వారి ధర్మమైన న్యాయమైన సత్యమైన పోరాటంలో ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో భాగస్వామ్యం అవుతూ 42 శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు ముందు వరుసలో ఉంటామని ఈ సందర్భంగా కోరుతున్నాం బంద్లో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ నాయకులు ఇండ్ల ఎల్లన్న మాదిగ, పసుల వేణు మాదిగ, తరుడి శంకర్ మాదిగ,రోడ్డ గంగన్న మాదిగ, పుల్లూరి రాజన్న మాదిగ, చందల అశోక్ మాదిగ,అడ్లూరి కరుణాకర్ మాదిగ, గణేష్ మాదిగ, నవీన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదు

- కేటీఆర్ సేన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 18 ( తెలంగాణ పత్రిక )

ఓదెలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే మోసానికి ప్రతిరూపం అని బీసీ రిజర్వేషన్లతో మోసం తేటతెల్లమైంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 42% శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికల నిర్వహించాలి. రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల కపట ప్రేమ చూపిస్తుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో 9తో నాటకం





ఆడుతూ చెల్లని జీవో ఇచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా బీసీ కులాలు తిరగబడతారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కుల్చుతారని హెచ్చరించారు.బీసీ బిడ్డల నోటికాడి బుక్కను గుంజుకోవద్దని, బీసీ రిజర్వేషన్లతో నయవంచన చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల్లో 6 గ్యారెంటీలతో ఒకసారి మోసం చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి బీసీ రిజర్వేషన్లతో మరోసారి మోసం చేశారని ఇలానే తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ ఉంటే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో నూకలు చెల్లావని మరో 25 సంవత్సరాల అయినా అధికారం రాదని హెచ్చరించారు.

## సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం పెద్దపల్లి జిల్లా కోర్టు యందు నిర్వహణ







పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 18 ( తెలంగాణ పత్రిక )

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా కోర్టు యందు ఈరోజు సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసుసిటేషన్) పై అవగాహన కార్యక్రమం సునీత కుంచాల, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, పెద్దపల్లి సహకారంతో జిల్లా కోర్టు సిబ్బందికి, అడ్వకేట్ ల కొరకు నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి వాణిశ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా మౌనిక, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం పాల్గొని సిపిఆర్ చేసే విధానం పై ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ ఇచ్చారు. అనంతరం పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డా. వాణిశ్రీ మాట్లాడుతూ, జీవన శైలి లో మార్పులు తెచ్చుకోవాలి. నిత్యం వ్యాయామం చేయాలి, తక్కువ క్రొవ్వు ఉన్న ఆహారం తీసుకోవాలి, ఉప్పు వాడకాన్ని తగ్గించాలి అధిక బరువు నియంత్రణలో పెట్టు కోవాలి అని సూచించారు. “ ఎవరికైనా గుండె ఆకస్మికంగా ఆగితే వెంటనే శ్వాస ఉన్నదో లేదో పరిశీలించాలి, నాడి పనిచేయడం లేదు అని గమనించిన వెంటనే 108కు సమాచారం ఇచ్చి, సిపిఆర్ చేయడం ద్వారా పునర్జీవితం కల్పించవచ్చు. ఈ పరిజ్ఞానం అందరూ నేర్చుకోవడం ద్వారా గుండె ఆగిన వారి గుండెను పునర్ పని చేసేలా చేసే ఒక ప్రక్రియ అని అన్నారు. జిల్లా జడ్జి కె.సునీత, మాట్లాడు తూ కోర్టు సిబ్బంది, అడ్వకేట్లు ఈ ప్రక్రియ యందు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ కాలంలో జీవన శైలి మార్పుల వల్ల గుండె స్ట్రోక్ చాలా మందికి వస్తుంది. ఎవరికైనా గుండె ఆగిన సందర్భంలో సరియైన సమయంలో స్పందించి సిపిఆర్ చేసి ప్రాణాలను రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ, సెక్రటరీ శ్రీమతి కె.స్వప్న రాణి , ప్రోగ్రామ్ అధికారి డా. ఆర్. రాజమౌళి, డా. బి. కిరణ్ కుమార్,డా. మమత, న్యాయవాదులు జిల్లా న్యాయ స్థాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ బందు విజయవంతం మండల వ్యాప్తంగా సంపూర్ణ బందు

- బంద్ లో పాల్గోన్న బిజెపి, అఖిలపక్షం,ప్రజా సంఘాల నాయకులు
- రేవంత్ సర్కార్ అత్యుత్సాహం వల్లనే బీసీలకు అన్యాయం
- 42% రిజర్వేషన్ సాధించేవరకు విశ్రమించం
- బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం

**ఆత్మకూరు అక్టోబర్ 18, (తెలంగాణ పత్రిక):**

బీసీ జేఏసీ పిలుపు మేరకు చేపట్టిన బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమం ఆత్మకూరు మండల వ్యాప్తంగా విజయ వంత మయింది. ఉదయం 7 గంటల నుంచే భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందము లతోపాటు అఖిలపక్ష నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు మండల కేంద్రానికి చేరుకొని బంద్‌లో పాల్గోని దుకాణాలు, వర్తక వాణిజ్య సముదాయాలు, స్కూల్లు, కాలేజీలు, బ్యాంకులు మూసి వేయించారు. అనంతరం పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు అఖిల పక్షం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులతో కలిసి అభి వాదం చేశారు. ఈ సందర్భంగా ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి,ఇర్సడ్ల సదానందం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అత్యుత్సాహం వల్లనే బీసీలకు అన్యాయం జరుగు తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పట్ల చిత్తశుద్ధి లేదని, దీనికి కోర్టు



తీర్పు నిదర్శనమని అన్నారు. 42% బీసీ రిజర్వేషన్లపై అమలులో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలని అప్పుడే ప్రభుత్వానికి సూచించడం జరిగిందని గుర్తు చేశారు బీసీ లను కాంగ్రెస్ మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్ల పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని,42 శాతం పేరిట కాంగ్రెస్ పార్టీ బీసీలను ఆశల పల్లకిలో ఊరేగించిందని, ఏమీ కాకముందే కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండగానే, జీవో తీయడమే రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసేందుకే కుట్ర పన్నిందన్నారు. రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేసి, రాజకీయ లబ్ధి పొందాలని చూసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన చేతగాని తనాన్ని ఇతర పార్టీలపై బురదజల్లే ప్రయత్నం చేసి, రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో 42% రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని అప్పటి వరకు బీసీల పక్షాన తాముండి పోరాడుతామని



వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన విధంగా బీసీలకు 42% రిజర్వేషన్ సాధించేవరకు బిజెపి ఆధ్వర్యంలో పోరాడుతామని వారు స్పష్టం చేశారు.ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమాన్ని నిర్వహించి 42 శాతం రిజర్వేషన్లను సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు మాదిగ, మండల ఉపాధ్యక్షుడు అర్షం సుధాకర్ మాదిగ, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు మిర్యాల కుమార్ బీజేపీ జిల్లా నాయకులు వంగాల బుచ్చిరెడ్డి, సముద్రాల రవి మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్ ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్, దళిత బహుజన జిల్లా నాయకుడు మోరే ఐలయ్య ,కుక్కల కుమారస్వామి, బయ్య మాలగం కుక్కల సదయ్య,వరికెల రామకృష్ణ తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ సంకల్పం బీసీలకు 42 % రిజర్వేషన్ కల్పించాలని టీజీ ఐఐసి చైర్పర్సన్ నిర్మలారెడ్డి తెలిపారు

**సంగారెడ్డి అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక )న్యూస్ ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లాలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని కోరుతూ పాఠశాలలు బస్సులను బందు పెట్టడం జరిగింది. టీజీఐ ఐ సి చైర్ పర్సన్ మిమ్మల్ని రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డిలో బంధు విజయవంతం గా జరిగింది. కాంగ్రెస్ ఇచ్చినటువంటి హామీల్లో ఇదొక హామీగా పరిగణలోకి తీసుకొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి కుట్రలను బట్టబయలు చేసే విధంగా తెలంగాణ సర్కార్ ముందుగా ఉందని ఆమె తెలపడం జరిగినది. మొదట 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ఎడల మేము కూడా తెలంగాణలో అదేవిధంగా హామీ ఇచ్చామని ఆమె తెలపడం జరిగినది. ఇలా కోట్లకు తినడం మరియు



ప్రజల్లో వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నటువంటి మోడీ ప్రభుత్వానికి గజదించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజలో ఉండాలని ఆమె సూచించారు. ప్రజల్లో ఉన్నటువంటి వ్యతిరేకత పోవాలంటే కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ను 42 శాతంకు ఓకే చేస్తే అందరూ ప్రశాంత వాతా వరణంలో ఓటు హక్కును వినియోగించు కుంటారని



ఆమె తెలపడం జరిగినది. సంగారెడ్డి లో వివిధ ప్రాంతాల్లో వివిధ పార్టీలు అన్ని నిర్బంధంగా చేసి బస్సులను నడవకుండా చేయడం చాలా ఏళ్ల క్రితం నుండి ఇప్పుడు జరిగినటువంటి విషయం చాలా మందికి ఆలోచన రైతంగా అనిపిస్తుందని ఆమె తలపడం జరిగినది. ఇట్లాంటప్పుడు 42 శాతం రిజర్వేషన్ ఇస్తే అందరు సంతోషంగా ఉంటారని ఆమె తెలపడం జరిగినది.

# గొల్లపల్లి మండల కేంద్రంలో బీసీ బంద్ విజయవంతం

**గొల్లపల్లి మండలం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 18**

గొల్లపల్లి మండల కేంద్రంలో బీసీ సంఘాల పిలుపు మేరకు జరిగిన బంద్ విజయవంతంగా నిర్వహించ బడింది. బంద్ లో వివిధ బీసీ సంఘాల నాయకులు, యువత,మహిళలు, రైతులు, కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మండలం మున్నూరు కాపు అధ్యక్షులు, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్ మాట్లాడుతూ బీసీలు పెద్ద సంఖ్యలో ఉన్నా, రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో తమ సంఖ్యకు తగిన ప్రాతినిధ్యం లభించడం లేదు. అందుకే బీసీ రిజర్వేషన్ 42 శాతం కల్పించాలని డిమాండ్




చేస్తున్నాము. ఇది సామాజిక న్యాయం కోసం, సమాన అవకాశాల కోసం కీలకమైన అడుగు అవుతుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరడం,బీసీ జనాభాకు అను గుణంగా హక్కులు, అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేయడం, బీసీ వర్గాల ఐక్యతను చూపించడం, తమ హక్కుల కోసం బీసీల మాటను వినిపించడం జరిగింది.ఈ బంద్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ,బీసీల హక్కుల సాధనలో ఐక్యతతో ముందుకు సాగాలనే కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ మద్దతుగా బిజెపి ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

**వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 18**

భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో 42శాతం బీసీల రిజర్వేషన్‌కు మద్దతుగా అమరచింత మండల కేంద్రంలో బంద్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి కట్ట దగ్గర నుంచి ఆర్టీసీ బస్టాండ్ కూడలి వరకు బీసీ రిజర్వేషన్ల మద్దతుకి బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ యొక్క కపట ద్వంద వైఖరిని నిరసిస్తూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి డా మంగ లావణ్య అంజన్, జిల్లా ఉపాధ్యక్షులు మేరువ రాజు మండల ప్రధాన కార్యదర్శి వినోద్ ఉపాధ్యక్షులు భీమ్ సేన్ పార్టీ సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి, క్యామ భాస్కర్, ముష్టి విజయ్, బీజేపీ ఓబీసీ జిల్లా యువ మోర్చా పూర్వ నాయకులు శ్రీను యాదవ్, ప్రవీణ్ సాగర్, అనిల్ పలువురు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్‌ల పేరుతో చెల్లని జీవోలను తీసుకొచ్చి బీసీలను ప్రభుత్వం మోసం చేస్తోందని బీసీ నేతలు కాంగ్రెస్ కపట వైఖరిని బీసీ సంఘాల నాయకులు, ప్రజలు అర్థం చేసుకోవాలని రాజ్యాంగంలో మత ప్రతిపాదికన రిజర్వేషన్‌లను న్యాయస్థానాలు అంగీకరి ంచవని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లులో మైనార్టీలను చేర్చారని దీనిని బీజేపీ వెతిరేకిస్తుంది అని నిజమైన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యేలా జీవోలను పొందు పరచి ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం



కామారెడ్డిలో ఇచ్చిన హామీ నీ నిలబెట్టుకోవాలని లేని యెడల కాంగ్రెస్ ప్రభుత్వం పై బీసీ రిజర్వేషన్ అమలుకీ ఉద్యమాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు ధర్మాపురం శ్రీను, కోశాధికారి సంబారి సత్యనారాయణ కార్యదర్శులు పసుల సురేందర్ రెడ్డి మన్నెప్ రెడ్డి ,సీనియర్ నాయకులు మంగలి జగనాదం, రాకేష్ శెట్టి వీరన్న గౌడ్ టౌన్ భూత్ అధ్యక్షులు తిరుమల నరసింహ, సత్యనారాయణ, నామాల నరేష్ అర్జున్, వేద విష్ణు ,కుమ్మరి శ్రీను , స్వాగత్ నరసింహ ,క్యామ భరత్, అజంత తిరుమలేష్ , ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

## స్కూల్ కు వాటర్ ప్యూరి ఫైయర్ అందజేత



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక,అక్టోబర్,18)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామంలోని మండల ప్రజా పరిషత్ స్కూల్ విద్యార్థులకు తాగునీటి సమస్య తెలుసుకొని 100 లీటర్ల వాటర్ ప్యూరిఫైయర్ ను తడగొప్పుల మురళి, విజయ, లు స్కూల్‌కి అందజేశారు. విద్యార్థులకి తాగునీటి సమస్య దృష్టిలో పెట్టుకొని ప్యూరిఫైయర్ వితరణ చేసినందుకు విద్యార్థులు, గ్రామస్థులు, కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉష,మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, సురేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్, గ్రామ ప్రముఖులు, మొదలగువారు రజిత, లావణ్య, లు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన బిసి బంద్



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్,18)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల అనంతపల్లి గ్రామంలో ఈ రోజు బిసి బందుకు మద్దతుగా స్కూలు షాపులు ప్రశాంతంగా బందు చేసుకొని బీసీలందరూ బంధు చేపట్టడం జరిగింది ఇటి కార్యక్రమంలో అల్వాల ధర్మయ్య, జాగిరి వెంకటేష్, గంగాధర లక్ష్మణ్, నేరెళ్ల మునీందర్,గంగినేని కరుణాకర్, అల్వాల వెంకటేష్, కొమురయ్య, అనిల్, శేఖర్, సాగర్, బంధులో పాల్గొని విజయవంతం చేసారు.

## బీసీ బందులో పాల్గొన్న పెద్దగోపతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు






**అక్టోబర్ 18 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)**

కొనిజర్ల మండలం పెద్దగోపతి గ్రామ పంచాయతీలో రాజ్యాధికారంలో న్యాయమైన వాటా కోసం స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా, ఉద్యోగ రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ కు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బంద్ కు పిలుపు నిచ్చిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాలు మేరకు కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఊటుకూరి రంజిత్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దగోపతి హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మార్క్, ప్రైమరీ స్కూల్ ప్రధాన ప్రధానో పాధ్యాయులు నరసింహులుకి వినతిపత్రం ఇచ్చి స్కూల్స్ బంద్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొడ్డు కుమార్, సతీష్, రఘు సూరి,సుమన్, ఉప్పి, నవీన్, అజయ్, వరుణ్, ఆదిత్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక


## సీరిచేల్మ బంద్..!! ఏకతాటి పై బీసీ కుల సంఘాలు..!!

- 42% బీసీల రిజర్వేషన్ బంద్ తెలంగాణ జేఏసీ పిలుపు మేరకు మద్దతుగా సీరిచేల్మ బంద్ పాటించడం జరిగింది..!!
- సీరిచేల్మలో బీసీల బందుకు అన్ని కులాల మద్దతు..!!




బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 18 :-

ఇచ్చోడ మండలంలోని సిరిచేల్మ గ్రామంలో తెలంగాణ జేఏసీ పిలుపు మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలి 9వ షెడ్యూల్లో చట్టబద్ధత కల్పించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలనే జేఏసీ పిలుపు మేరకు సిరిచేల్మలో అన్ని కుల సంఘాలు ఏకమై మనవహారం నిర్వహించారు. సిరిచెల్మ గ్రామ ప్రజలు సిరిచేల్మ బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం

- మండల పశువైద్యాధికారి డాక్టర్ గోవింద్ నాయక్
- పశు సహాయకురాలు సంధ్య

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 18 :-

ఇచ్చోడ మండలంలోని గాంధీనగర్ అలాగే జున్ని గ్రామంలో శనివారం రోజునా గేదెలు గోజాతి పశువులలో గాలికుంటు నివారణ టికాలు వేయడం తో పాటు మరియు పశువులకు ఆధార్ చెవిపోగులను కూడా వేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ గోవింద్ నాయక్, పశు సహాయకురాలు సంధ్యతో పాటు పశువైద్య సిబ్బంది రమేష్, శేఖర్,ఉదయ్,గంగయ్యతో పాటు పాడి రైతులు కూడా పాల్గొన్నారు.

## బిసి బంద్‌లో అమరచింతలో తీవ్ర ఉద్రిక్తత



వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక అక్టోబర్ 18

రాష్ట్రవ్యాప్త బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా శనివారం అమరచింతలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీలు కలిసి బంద్ కార్యక్రమాలు చేపట్టాయి. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ కూడా బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ వేర్వేరుగా ప్రదర్శన నిర్వహించింది. రెండు వర్గాలు వేర్వేరు ర్యాలీలు నిర్వహిస్తుండగా, ర్యాలీలు పరస్పరం ఎదురుపడటంతో వాగ్వాదం జరిగింది.సిపిఎం, బీఆర్ఎస్ కార్యకర్తలు పరస్పరం తోపులాటకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.
బీఆర్ఎస్ పార్టీ బిజెపికి అనుకూలంగా ఉంది అంటూ సిపిఎం కార్యకర్తలు ఆరోపించారు.మా పార్టీ ఏ పార్టీకి కొమ్ము కాయదని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేస్తూ ప్రతిస్పందించారు. సంఘటన స్థలంలో పోలీసులు జోక్యం చేసుకోవడంతో ఉద్రిక్తత చల్లారింది. అనంతరం ప్రతి పార్టీ వేర్వేరుగా బంద్ ప్రదర్శనలు కొనసాగించింది.

## శ్రీరంగాపూర్‌లో బీసీ బంద్ విజయవంతం




శ్రీరంగాపూర్ మండల్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 18

మండల పరిధిలో బీసీ పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షులు ధర్మేందర్ సాగర్ ఆధ్వర్యంలో ఈ రోజు స్వచ్ఛందగా బంధులో పాల్గొనడం జరిగింది.బీసీ రిజర్వేషన్లు 42% సాధించడం ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు కాదని, తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి బీసీల భవిష్యత్తుకు బాటలు వేసుకునేలా బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని బీసీ బందు సంపూర్ణంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల బీసీ పొలిటికల్ జేఏసీ ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్ , టౌన్ అధ్యక్షులు సోప్పరి రమేష్, మండల ఉపాధ్యక్షుడు గుంటి రవి సాగర్, మండల కార్యదర్శి తోట రవి, మండల నెంబర్ ప్రవీణ్ గౌడ్, విష్ణు, నవీన్, గణేష్ , కురుమూర్తి, తిరుపతి , పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బి.సి.సంఘాల రాష్ట" బంద్"కు శ్రీరంగాపూర్ మండల బీఆర్ఎస్ మద్దతు

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ అక్టోబర్ 18

మండల పరిధిలో బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు బీసీ బందులో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని అంబేద్కర్ విగ్రహాని కి వినతిపత్రం సమర్పించిన మండల బిఆర్ఎస్ నాయకులు. బి.సి.లకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ, ఈరోజు ఉదయం రాష్ట్ర వ్యాప్త బంద్ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ శ్రీరంగాపూర్ మండల్‌లో సంపూర్ణ మద్దతు తెలిపింది. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి



వర్యులు ఆదేశానుసారం ,రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఈరోజు జరిగిన తెలంగాణ బందులో బీసీల రిజర్వేషన్ కోసం మద్దతు ప్రకటించారు. సంపూర్ణంగా బందును ప్రకటించిన వ్యాపారవేత్తలు, చిన్న చిన్న వ్యాపారులు, ప్రత్యక్షంగా పాల్గొని బంద్ కు మద్దతు తెలిపారు. బంధు కార్యక్రమంలో శ్రీరంగా పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్ వెంకట స్వామి, మాజీ ఎంపీపీ గాయత్రి పృథ్వీరాజ్ ,డిసిసిబి చైర్మన్ జగన్నాథం నాయుడు, మాజీ ఎంపిటిసి జలీల్, చంద్రయ్య, వెంకటేష్ సాగర్,అర్జున్,పర్వతాలు తెరాస మండల సోషల్ మీడియా కన్వీనర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## విజయవంతంగా బీసీ బంద్ సంపూర్ణ బంద్ కు సహకరించిన వ్యాపార వాణిజ్య సంస్థలు

వెంకటాపురం(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 18

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని వాడ బలిజ సేవా సంఘం మరియు కాపు సంఘం ,పెరిక సంఘం, మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున వెంకటాపురం మండల కేంద్రంలో శివాలయం దగ్గర నుండి కనకదుర్గమ్మ గుడి వరకు ర్యాలిగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసనలు తెలియజేస్తూ అంబేద్కర్ సెంటర్లో భూపాలపట్నం టు భద్రాచలం ప్రధాన రహదారి పై బైఠాయించి సుమారు మూడు గంటల పాటు నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42% శాతం రిజర్వేషన్ల కొరకు రాష్ట్రవ్యాప్త బీసీ బంద్‌కు జాతీయ బీసీ నాయకులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు మరియు బీసీ నాయకులు తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు వెంకటాపురం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీలు నిరసనలు తెలియజేయడం జరిగింది. 52 శాతం ఉన్నటువంటి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించలేకపోతున్న ప్రభుత్వ పాలకులకు మా హక్కులు మాకు కల్పించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% అసెంబ్లీ తీర్మానం



చేసినప్పటికీ అన్ని ఉన్న అల్లుని నోట్లో శని ఉన్నట్లు కొంతమంది అగ్రకుల నాయకులు కోర్టుకు వెళ్లడం వల్ల హైకోర్టు ఈ యొక్క రిజర్వేషన్లు కొట్టి వేయడం జరిగింది. దాని దృష్టిలో ఉంచుకొని సుప్రీంకోర్టుకు వెళ్లిన ప్పటికీ సుప్రీంకోర్టు కూడా కొట్టివేసి పాత పద్ధతిలోనే ఎలక్షన్ కు వెళ్లాలని జీవో ఇవ్వడం బీసీ సంఘాలకు ఎంతో తీరని అన్యాయం జరుగుతుందని బీసీ సంఘాలు మీకున్నటువంటి హక్కులను అడగడం లేదు మాకు రావాల్సిన వాటా మాకు ఇవ్వాలని కోరుతున్నాము తప్ప మీదే మేము అడుక్కోవడం లేదు మాకు రావలసింది మాకు ఇవ్వాల్సిందే లేనియెడల దశలవారి ఉద్యమాలు ఉధృతం చేసి మరోసారి తెలంగాణ ఉద్యమం ఎలా జరిగిందో అంతకన్నా 10 రెట్ల ఎక్కువ ఉద్యమాలు చేయడానికి బీసీ సంఘాలు ముఖ్యంగా వాడ బలిజ సంఘం వెనకాడబోమని తెలియజేశారు. ఈ బంద్ కు సహకరించి మద్దతు తెలిపినటువంటి కాంగ్రెస్ పార్టీ మరియు బిఆర్ఎస్ పార్టీ సీపీఐ పార్టీ నాయకులకు మరియు ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ఈ యొక్క బంద్ శాంతియుతంగా ప్రశాంతంగా జరుగుటకు పోలీస్ ప్రొటెక్షన్ ఇచ్చి సహకరించిన ఎస్సై కొప్పుల తిరుపతిరావు మరియు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జున రావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గగ్గూరి రమేష్, మండల అధ్యక్షులు బొల్లె సునీల్, ఉపాధ్యక్షులు దర్ర రవి, సహాయ కార్యదర్శి తోట సతీష్, యువ నాయకులు కొక్కురి ముత్యాలరావు, బానారి సమ్మయ్య, కాపు సంఘ నాయకులు కళాధర్, రావు గార్లపాటి రవి, జక్కుల శ్యాము, వెంకటేశ్వర్లు బొల్లె సారయ్య, సువ్వ వెంకటేశ్వర్లు, కొప్పుల వినోద్, నాగేశ్వరరావు, విజయ్, దినేష్, సాయి, జయరాం, పాండురాజు, నరసింహారావు, పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

## సీ పీ ఆర్ విధానం పట్ల విద్యార్థులకు అవగాహన అవసరం

- అత్యవసర పరిస్థితుల్లో 'సీపీఆర్' చేద్దాం
- ఆగిపోయిన గుండెను బతికిద్దాం

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 8 ( తెలంగాణ పత్రిక )

అత్యవసర సమయంలో ప్రాణాలు కాపాడాలి అని అనుకుంటే సీపీఆర్ రే ప్రాణాలను నిలిపే సంజీవని ఇవాళ మనకు హార్ట్ ఎటాక్ పెద్ద శత్రువు. క్యాన్సర్లు, ఎయిడ్స్, పక్షవాతం ఏవైనా సరే అవన్నీ గుండె జబ్బుల తర్వాతేనని లెక్కలు చెబుతున్నాయి. హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్టో ప్రతి 90 సెకన్లకు ఒకరు చనిపోతున్నారన్నది చేదు నిజం. ఈ ఆపత్కాలంలో సకాలంలో సీపీఆర్ ప్రక్రియను చేస్తే నిండు ప్రాణాల్ని మనం నిలబెట్టొచ్చు ఒకరి ప్రాణాన్ని కాపాడడం జరుగుతుందని విద్యార్థులకు సీపీఆర్ పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు.రాష్ట్రప్రభుత్వం చేపట్టిన సిపిఆర్ ప్రోగ్రాం ఓదెల మండలం లో ఉన్నటువంటి మోడల్ స్కూల్ విద్యార్థులకు ఇటీవల కాలంలో పెరిగిపోతున్న గుండెపోటు మరణాలు - అత్యవసర సమయాల్లో సీపీఆర్ చేస్తే ప్రాణాలు కాపాడేందుకు అవకాశం వివిధ రకాల కారణాలతో గుండె ఆగిపోయిన వ్యక్తిని హాస్పిటల్?కు తరలించేలోపు లేదా వైద్యసహాయం అందేలోపు సీపీఆర్ చేయటమనేది ఎంతో అవసరం సీపీఆర్?పై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న వైద్యశాఖ సిపిఆర్ యొక్క అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఇందులో సిపిఆర్ ఎలా చేయాలి ఎప్పుడు చేయాలి ఎందుకు చేయాలి దాని వలన ఉపయోగాలు



మిగతా విషయాలు విద్యార్థులకు వైద్య సిబ్బంది సీపీఆర్ ఏ విధంగా చేయాలో విద్యార్థులకు స్వయంగా తెలియజేశారు. అంతేకాకుండా 108 వాహనాన్ని వినియోగించుకుని విధానము వాహనంలో వెళ్లడం వలన జరిగే ఎటువంటి ప్రయోజనాలు అందులో ఉండే సదుపాయాల గురించి తెలపడం జరిగింది. గుండెలోని ఏదైనా భాగంలో రక్త సరఫరా ఆగిపోతే దానిని గుండెపోటుగా వ్యవహరిస్తారు. ఇలాంటప్పుడు అవగాహన ఉన్న వారెవరైనా వెంటనే స్పందించి సీపీఆర్ చేస్తే పునర్జీవనం పోసేందుకు అవకాశాలు ఉంటాయి. నిమిషాల వ్యవధిలో నిర్దేశించిన ప్రకారం బాధితుడి ఛాతిపై రెండు అరచేతులు ఒకదానిపై ఒకటి ఉంచి హృదయ స్పందన తిరిగి ప్రారంభమయ్యేలా నొక్కుతూ ఉంటే బతికేందుకు అవకాశాలున్నాయి.ప్రస్తుత కాలంలో పిల్లల నుంచి వృద్ధుల వరకు గుండెపోటు సమస్యను ఎదుర్కొం టున్నారు. అప్పటివరకు హాయిగా నవ్వుతూ కనిపించిన వారు అప్పటికప్పుడే కుప్పకూలు తుంటారు. ఆటలాడుతున్నవారు ఆకస్మాత్తుగా కన్నుమూస్తుంటారు. హార్ట్? అటాక్? వల్ల తరచూ ఇలాంటి ఘటనలను మనం చూస్తూ ఉంటాం. ఏళ్లపైబడిన వారిలో ఎక్కువగా కనిపించే ఈ అనారోగ్య సమస్య ఇప్పుడు వయసుతో సంబంధం లేకుండా ఎందరినో బలి తీసుకుంటోంది.ఒత్తిడితో కూడిన జీవన విధానం, శారీరక శ్రమ లేకపోవడం, ఆహారపు అలవాట్లలో మార్పుల కారణంగా ఆకస్మిక గుండెపోట్లు పెరిగినట్లు తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు కూడా ఉన్నట్టుండి ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ సీపీఆర్ (కార్డియాక్ పల్మనరీ రిససిటేషన్), లైఫ్ సేవింగ్ టెక్నిక్స్ పై అవగాహన కలిగి ఉండడం సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. తగిన వ్యాయామం లేకపోవటం, రోజువారీ ఆహారంలో తేడాలు, జంక్‌ఫుడ్ తినడంతో రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయి రక్త సరఫరాను అడ్డుకోవడం వల్ల ఈ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో బాధితుల ప్రాణాలను రక్షించటానికి సీపీఆర్(కార్డియో పల్మనరీ రీసస్కిటేషన్)పై వైద్యశాఖ అవగాహన కార్యక్రమాలను సోమవారం నుంచి ప్రారంభించింది. సీపీఆర్ చేయటానికి డాక్టర్లే అవసరం లేదు అవగాహన ఉన్న వారెవరైనా చేయవచ్చని చెబుతు న్నారు. ఈ కార్యక్రమంలో 108 టెక్నీషియన్ రాగుల మహేందర్ డ్రైవర్ తోటపల్లి రాజేందర్ కళాశాల ప్రధానో పాధ్యాయుడు ఉపాధ్యాయుని ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

## గంజాయి రహిత సమాజం-మనందరి బాధ్యత

- గంజాయి,డ్రగ్స్ నిర్మూలనలో ప్రజలు,విద్యార్థులు భాగస్వామ్యం కావాలి
- తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి
- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

వీర్నపల్లి అక్టోబర్ 18(తెలంగాణ పత్రిక)

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి సీతారం నాయక్ తండాలో శ్రీధూమ నాయక్ భూక్యా సామాజిక సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వలన కలుగు అనర్థాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "గంజాయి రహిత సమాజం%- %మనందరి బాధ్యత"అని పేర్కొన్నారు.డ్రగ్స్,గంజాయిని నిర్మూలించడంలో ప్రతి పౌరుడూ బాధ్యతగలవారిగా వ్యవహరించి,ఈ మత్తు పదార్థాల నిర్మూలనలో భాగస్వామ్యం




కావాలని ప్రజలకు,యువతకు,విద్యార్థులకు పిలుపునిచ్చారు.విద్యార్థులు,యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి పక్కా ప్రణాళికతో చదువుకొని ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.డ్రగ్స్ ను వినియోగించడం వల్ల సమాజానికి ఇబ్బంది కలిగించే పౌరులుగా మారవద్దని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని,అవసరమైతే సమయానుకూలంగా మార్గనిర్దేశనం చేయాలని సూచించారు.డ్రగ్స్ వినియోగం వల్ల మెదడు,కిడ్నీలు,ఊపిరితిత్తులు దెబ్బతినడంతో పాటు,ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుందని చెప్పారు.అలాగే డ్రగ్స్ వినియోగం శారీరక నష్టాలకే పరిమితం కాకుండా మానసిక సమస్యలు,సామాజిక రుగ్మతలను కూడా పెంచుతుందని వివరించారు.విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన పెంచుకొని వాటికి దూరంగా ఉంటూ ఉత్తమ సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములవ్వాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.గర్జనపల్లి గ్రామానికి చెందిన సీఐడీ ఎస్పీ రాంరెడ్డి భూక్య శ్రీధూమ నాయక్ భూక్యా సామాజిక సేవ ట్రస్ట్ స్థాపించి సామాజిక సేవకార్యక్రమలు చేయడం అభినందనియమని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐడీ ఎస్పీ రాంరెడ్డి,శ్రీధూమ నాయక్ భూక్యా సామాజిక సేవ ట్రస్ట్ సభ్యులు,సిఐ శ్రీనివాస్,ఎస్ఐ లక్ష్మణ్,విద్యార్థులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# 42 శాతం రిజర్వేషన్ పార్లమెంట్ లో చట్టం చేయాలి

**-బీసీ రిజర్వేషన్ పై రాజ్యాంగం కల్పించిన9వ షెడ్యూల్లో చేర్చాలి**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్**

మోతె అక్టోబర్ 18 శనివారం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో బిజెపి వ్యవహరిస్తున్న దొంగ వైఖరిని ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు , బి సి హక్కుల న్యాయ పోరాట సమితి జిల్లా నాయకులు బొడ్డు సాలయ్య డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా మండల కేంద్రంలో ఖమ్మం- సూర్యాపేట రోడ్డుపై కాంగ్రెస్ , సిపిఎం , బీసీ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బంద్ నిర్వహించారు. అనంతరం కొత్త బస్టాండు వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ , విద్య , ఉద్యోగ అవకాశాలలో వెనుకబడిన వర్గాలకు జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లును



గవర్నర్ , రాష్ట్రపతులు ఆమోదించకుండా బిల్లును పక్కకు పెట్టడం దురదృష్టకరమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల చట్టం చేయకుండా అడ్డుకుంటూ తెలంగాణలో మాత్రం బిసి రిజర్వేషన్లకు మద్దతు ఇస్తామని బిజెపి చెప్పడం అవకాశవాద రాజకీయాలకు నిదర్శనం అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లు అమలు కాకుండా అడ్డుపడుతుంది బిజెపి ప్రభుత్వమే నని అన్నారు. 77 ఏళ్ల భారతదేశ స్వాతంత్రంలో వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థల్లో సరైన రిజర్వేషన్లు కేటాయిం చకుండా తీవ్రమైన అన్యాయానికి గురి చేస్తూ ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అనగ తొక్కుతున్నారు , తెలంగాణలో రాజుకున్న బీసీ రిజర్వేషన్ల ఉద్యమం కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి శగతగిలే విధంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు ,రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ల బిల్లును బీజేపీ ఆమోదిస్తూనే కేంద్రంలో మాత్రం అడ్డుకుంటున్నదని , బీజేపీ పార్టీ నాయకులు, ఎంఎల్ఏలు , ఎంపీలు , కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్‌కు , రాష్ట్రపతికి పంపితే ఉద్దేశ్యపూర్వకంగానే ఎలాంటి ఉత్తర్వులురాకుండా, బీసీలకు రిజర్వేషన్లు అమలు కాకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటు న్నటున్నదని విమర్శించారు.దీని ఫలితంగా స్థానిక సంస్థలు ఎన్నికలు కూడా వాయిదా పడ్డాయ న్నారు.ఈబిల్లుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లీగల్‌గా సుప్రీం కోర్టులో పోరాడుతూనే , అఖిలపక్ష సమా వేశాన్ని ఏర్పాటు చేసి , కేంద్ర ప్రభుత్వంపై పోరాడి తేనే సమస్య పరిష్కార మవుతుందని చెప్పారు .ఈ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అయిత బోయిన వెంకన్న , బొల్లం నారాయణ , కారింగుల కనకయ్య , రాపర్తి కాటమయ్య , బొడ్డు నరసయ్య , సిపిఎం మండల కమిటీ సభ్యులు కిన్నెర పోతయ్య , చర్లపల్లి మల్లయ్య , దోసపాటి శ్రీను , షేక్ జహీనాభి , ములుకూరి మణెమ్మ , మేకల ఉపేందర్ , బొడ్డు రామచంద్రు అప్పల రాములు , గుండు రామకృష్ణ , అనంతుల శ్రీను , బొడ్డు కృష్ణ , లింగాల ఉమేష్ , దోసపాటి ఉపేందర్ , అండెం వీరస్వామి , రేణుకుంట్ల యాదగిరి , ఒగ్గు సైదులు , ఎల్లెంకి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా బంద్ విజయవంతం

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం ప్రాంతాల్లో అన్ని పార్టీల ఆధ్వర్యంలో సంపూర్ణ బంద్ తెలంగాణ రాష్ట్ర సెంట్రల్ జేఏసీ పిలుపు మేరకు శనివారం రాష్ట్రవ్యాప్తంగా బంద్ విజయవంతంగా జరిగింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం చేపట్టిన ఈ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు అఖండ మద్దతు తెలిపాయి.రామచంద్రపురం పరిధిలోని బీహెచ్ఈఎల్ ఆర్టీసీ బస్ డిపో ముందు



ధర్నా చేపట్టి బంద్‌ను కట్టుదిట్టంగా అమలు చేశారు. డిపో నుంచి ఒక్క బస్సు కూడా బయలుదేరలేదు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం తదితర పార్టీలు బంద్‌కు మద్దతు తెలుపాయి. పటాన్చెరు నియోజకవర్గ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు కృష్ణమూర్తి చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్, తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షుడు ఆర్కే సాయన్న ముదిరాజ్ పాల్గొన్నారు.

# కోదాడలో కదం తొక్కిన బీసీలు బంద్ విజయవంతం

కోదాడ : అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక)

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల న్యాయమైన వాటా కోసం చేపట్టిన బంద్ శనివారం కోదాడలో విజయవంతమైంది. బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు కోదాడలో కాంగ్రెస్, బిజెపి, భారత రాష్ట్ర సమితి, సిపిఐ, సిపిఎం,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, గిరిజన,మైనార్టీ, విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున రోడ్డుపైకి తరలివచ్చి షాపులను బందు చేయించి ధర్నా నిర్వహించారు. సమాజంలో 60 శాతం ఉన్న బీసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మినమేషాలు



లెక్కబెట్టకుండా రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బీసీలకు న్యాయం చేయాలన్నారు. ధర్నా కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, కుల



సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కడారి అనంతరెడ్డికి ఘన సన్మానం

కరీంనగర్ టౌన్,అక్టోబర్18(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన మానేరు విద్యాసంస్థల అధిపతి కడారి అనంతరెడ్డి ని, రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి, ఆర్.బి.వి.ఆర్.ఆర్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ డా. అనంతరెడ్డి విద్యారంగంలో అచంచలమైన కృషి




చేసి, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. ఆయనకు లభించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు విద్యారంగానికి గౌరవాన్ని తీసుకొచ్చింది అని పేర్కొన్నారు.ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మానేరు విద్యాసంస్థలను రాష్ట్రంలో ఆదర్శంగా నిలిపిన డా. అనంతరెడ్డి సేవలు అమూల్యమైనవి. గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఆయన కృషి ప్రత్యేకమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు కాంతాళ సత్యనారాయణ రెడ్డి మీడియా సెల్ కన్వీనర్ జాలి శ్రీనివాసరెడ్డి సంయుక్త కార్యదర్శి దాసరి రాంరెడ్డి సభ్యులు, మానేరు విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కి అన్ని పార్టీల మద్దతు

తెలంగాణ పత్రిక ఖమ్మం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18:

ఖమ్మం జెడ్పీ సెంటర్‌లో ఐక్య వేదికపై నేతలు – బీసీల హక్కుల సాధనకు పిలుపు ఖమ్మం టౌన్ జెడ్పీ సెంటర్ వద్ద బీసీల హక్కుల సాధన కోసం పిలుపునిచ్చిన బీసీ బంద్ ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఒకే వేదికపై నిలబడి బీసీ సమాజానికి సంఘీభావం తెలిపారు. ఉదయం నుంచే ఖమ్మం నగరంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలు, పెట్రోల్ బంకులు స్వచ్ఛందంగా మూసివేయబడ్డాయి. బీసీలకు న్యాయం చేయాలని, వారి జనగణన చేపట్టాలని, శాతం ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని నేతలు డిమాండ్ చేశారు. బీసీ బంద్‌కు కాంగ్రెస్,



బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, బీఎస్పీ వంటి ప్రధాన రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి. పార్టీ భిన్నతలను పక్కనబెట్టి అన్ని పార్టీల నాయకులు ఐక్యంగా బంద్‌లో పాల్గొనడం విశేషం. జెడ్పీ సెంటర్ వద్ద భారీగా జనసంద్రం కూకటివేళ్లలా కట్టుకున్నారు. బీసీ సంఘాలు, విద్యార్థి సంఘాలు, మహిళా సమాఖ్యలు, కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి. బీసీల హక్కుల సాధనలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా నిలుస్తామని నాయకులు ప్రకటించారు. నేతలు మాట్లాడుతూ "బీసీల అభ్యున్నతికి ఇది చారిత్రాత్మక దశ. ప్రభుత్వం వెంటనే బీసీ జనగణన చేపట్టి రిజర్వేషన్లను పెంచాలి. బీసీ సమాజం తాము మానవహక్కుల కోసం చేస్తున్న పోరాటంలో ఎవరూ వెనకడుగు వేయరాదు," అని పిలుపునిచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో బంద్ శాంతియుతంగా కొనసాగగా, ఖమ్మం నగరంలో బీసీ సంఘాలు ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి.

# కనకదుర్గమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : కపిల్ రాజ్



కూకట్‌పల్లి అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక)

కనకదుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ ఆనందోత్సాహాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని సీనియర్ నాయకులు ఎన్.కపిల్ రాజ్ అన్నారు. బెజవాడలోని కనకదుర్గమ్మను శనివారం ఆయన దర్శించుకున్నారు. దర్శనం అనంతరం కపిల్ రాజ్ ను వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బెజవాడ కనక దుర్గమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అమ్మవారి కృపాకటాక్షంతో తెలంగాణలో సకాలంలో వర్షాలు కురిసి రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి, కూకట్ పల్లి నియోజకవర్గాలకు చెందిన పలువురు నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ పెబ్బేర్ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు




తెలంగాణ పత్రిక వనపర్తి అక్టోబర్ 18:

పెబ్బేర్: బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా నేడు బీసీ సంఘాలు చేపట్టిన బంద్ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ పెబ్బేర్ టౌన్, రూరల్ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు లభించాలంటే ప్రభుత్వం తక్షణమే 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలను ఎప్పటికప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం ఆపాలని, వారికి న్యాయమైన వాటా రావాల్సిందేనని పేర్కొన్నారు. పార్టీ నాయకులు బంద్ విజయవంతం కావాలంటే ప్రతి బీసీ సంఘం, ప్రతి పౌరుడు సహకరించాలని పిలుపునిచ్చారు. బంద్ సందర్భంగా పార్టీ కార్యకర్తలు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో బీసీ సంఘాల పిలుపుకు మద్దతుగా ఫ్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ టౌన్ అధ్యక్షుడు, రూరల్ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బీసీ అఖిలపక్ష జేఏసి కార్యవర్గంఎన్నిక



ముధోల్: 18అక్టోబర్(తెలంగాణ పత్రిక)

ముధోల్ మండల బీసీ అఖిలపక్ష జేఏసీ కార్యవర్గాన్ని బీసీ సంఘం నాయకులు రోళ్ళ రమే ష్ ఆధ్వర్యంలో శనివారం ముధోల్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసి సంఘం అఖిలపక్షం జేఏసి మండల అధ్యక్షులుగా బోయిడి అనిల్, (ముధోల్ ), ఉపాధ్యక్షులుగా సాపేవార్ కిష్టయ్య(గన్నోర), గడ్డం సుభాష్ (ముధోల్ ) ప్రధాన కార్యదర్శిగా రావుల శ్రీనివాస్ ( ఆష్ట),సహాయ కార్యదర్శి రుమోల్ల జీవన్ (ముధోల్ ), సలహాదారులుగా రవికిరణ్ గౌడ్ (తరోడ),మైత్రి సాయినాథ్ (ముధోల్ ),దత్తాద్రి (ఎడ్ బిడ్), కిషన్ పటేల్ (ముధోల్ ) లను ఎన్నికయ్యారు. దీంతో నూతనంగా ఎన్నికైన ముధోల్ బీసీ అధ్యక్షులు, సభ్యులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్, రాజకీయంలో వెనుకబడిన బీసీల అభ్యున్నతికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు బీజేపీ ప్రధాన అడ్డంకిగా నిలుస్తున్నది

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దుర్గం దినకర్**

వాంకిడి/ ఆసిఫాబాద్, అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక):-



జిల్లా కేంద్రంలో బీసీ సంఘాల రాష్ట్ర వ్యాప్త బంద్ కు మద్దతు తెలుపుతూ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దుర్గం దినకర్ మాట్లాడుతూ, బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు బీజేపీ ప్రధాన అడ్డంకిగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లు గవర్నర్ ను అడ్డుపెట్టి నిలిపివేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్ లో బిల్లు ఆమోదాన్ని ఆలస్యం చేస్తూ బీజేపీ రాజకీయ నాటకాలు ఆడుతోందని ఆరోపించారు. బీసీలను ఓట్ల కోసం వినియోగిస్తూ హక్కుల విషయంలో మోసం చేస్తున్నదన్నారు. బీసీ సమాజం ఈ కుట్రలను గుర్తించి చైతన్యంతో స్పందించాలని పిలుపునిచ్చారు. బీసీల ఐక్యతే న్యాయ సాధనకు మార్గమని పేర్కొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## గంభీరావుపేటలో బీసీ బంద్ విజయవంతం

-స్వచ్ఛందంగా మద్దతు తెలిపిన వ్యాపారస్తులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 18

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో శనివారం రోజున నిర్వహించిన బీసీ బంద్ లో బీసీ నాయకులు పార్టీలకు అతీతంగా బీసీ బంద్ లో పాల్గొని విజయవంతం చేశారు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఉన్న దుకాణాలు, హెూటల్స్, వాణిజ్య వ్యాపారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, పెట్రోల్ బంకులు, మద్యం షాపులు , ఇతరత్ర దుకాణా దారులు అందరూ స్వచ్ఛందంగా బందుకు మద్దతు పలికారు ఈ బంద్ కోసం అన్ని పార్టీల నుంచి బీసీ నాయకులు బైకులపై రోడ్లపైకి వచ్చి బీసీ బంద్ లో పాల్గొని బీసీ రిజర్వేషన్ కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీసీల కోసం నినాదాలు చేశారు.

## డీపిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన నరేష్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 18

జగిత్యాల జిల్లా డిపిఆర్ఓ గా జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ నరేష్ నియమితులయ్యారు.కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో గల జిల్లా సమాచార, పౌరసంబంధాల కార్యాలయంలో పల్లికొండ నరేష్ పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది శివాని, కవిత, కొండయ్య, పర్శరాం గౌడ్ తదితరులు అభినందించారు.డిపిఆర్ఓ గా నరేష్ బాధ్యతలు స్వీకరించడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇమ్రాన్,కార్యదర్శి రవీందర్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధ్యావర సంజీవరాజు, జాతీయ కౌన్సిల్ సభ్యులు జైపాల్,రేణికుంట శ్రీనివాస్,ఆముద లింగారెడ్డి,జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరునగరి తదితరులు అభినందనలు తెలిపారు.

## జై బీసీ జైజై బీసీ జై కాంగ్రెస్ జైజై కాంగ్రెస్..

-బీసీ రిజర్వేషన్ లకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 18, (తెలంగాణ పత్రిక)



శేరిలింగంపల్లి నియోజకవర్గం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా హెచ్ సీ యు బస్ డిపో నందు తెలంగాణ బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు,సంఘీభావం తెలపాలని బస్ డిపో కార్మికులను శాంతియుతంగా కోరిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులతో కలిసి గంగారం ఎస్ బీ ఐ బ్యాంకు నుండి చందానగర్ అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టిన బీసీ బంద్ ర్యాలీ లో పాల్గొన్నరూ బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు,సాగర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్,భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు గిరి బాబు,జావీద్,భరత్,ఇతర బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన యంజాల ప్రహ్లాద్



రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక):-

బహుజన్ సమాజ్ పార్టీ సోషల్ మీడియా రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా ఇటీవల నియమితులైన యంజాల ప్రహ్లాద్ శనివారం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా ప్రహ్లాద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి ఇచ్చిందుకు శక్తివంచన లేకుండా కష్టపడి బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా పని చేస్తా అని పిలుపునిచ్చారు.సహకరించిన మిత్రులకు కూడా ధన్యవాదములు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గ్యార మల్లేష్,నాయకులు చిత్రం కృష్ణ,డొప్ప తరుణ్,బాలరాజ్ పాల్గొన్నారు.

# మండలంలో బీసీ బంద్ విజయవంతం

-స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్న ప్రజలు

-ఎలాంటి సంఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించిన పోలీసులు

మంగపేట,అక్టోబర్ 18(తెలంగాణ పత్రిక):



తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం జరిగిన బంద్ మంగపేట మండలంలో ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది. శనివారం ఉదయం నుండి మండలంలోని అన్ని దుకాణాలు, వ్యాపార సంస్థలు, పాఠశాలలు స్వచ్ఛందంగా మూసివేశారు. అత్యవసర సేవలకు మినహాయింపు ఇవ్వడంతో, ఆసుపత్రులు మెడికల్ షాపులు యథావిధిగా పనిచేశాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ పిలుపునిచ్చిన బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. భవిష్యత్తులో బీసీల సమస్యలపై ఐక్యంగా పోరాడతామని స్పష్టం చేశారు. బీసీల అభివృద్ధికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బంద్‌లో మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి నేతృత్వంలో బందోబస్తు నిర్వహించి, బంద్‌ను విజయవంతం చేశారు. ఆయన సమర్థవంతమైన పనితీరు కారణంగా ఎలాంటి అవాంతరాలు లేకుండా బంద్ ప్రశాంతంగా ముగిసింది.

# మేమెంతో మాకంత అడగాల్సింది ఎవరు? ఇవాల్సింది ఎవరు?

-42 శాతం ఇచ్చేవరకు లోకల్ ఎన్నికలు అవసరం లేదు

-రాజ్యాంగ సవరణ చేయాల్సిన వాళ్లే రోడ్లమీదికి రావడం విడ్డూరం.

-బీసీ ల వాటా రాకపోతే మరో తెలంగాణ ఉద్యమం తప్పదు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 18:



పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని సుభాష్ చంద్ర బోస్ చౌరస్తా లో బీసీ జాక్ కు మద్దతుగా బీఆర్ యస్ పిలుపు మేరకు మండల పట్టణ ఆధ్వర్యం లో బంద్ కి మద్దతుగా బిఆర్ఎస్ కార్యకర్తలు పెబ్బేరు పట్టణ మొత్తం బంద్ లో పాల్గొనడం జరిగింది. సుభాష్ చంద్ర బోస్ చౌరస్తా లో బైఠాయించి, 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బి.సి సంఘాల ఆధ్వర్యములో ధర్నా కూడా నిర్వహించడం జరిగింది. విద్యా ఉద్యోగం రాజకీయం లో 42 శాతం రిజర్వేషన్ పెంచాలని, 60 శాతం ఉన్న మాకు 30 శాతం ఇస్తే ఎలా, మెమెంతో మాకంతే మా రిజర్వేషన్ లు డిక్లేర్ చేయడానికి మీరెవరు? 60 మంది తిండే తినిడిని, 30 మందికి వడ్డించి, తినండి అంటే ఎలా, ఇంకా ఎన్నాళ్ళు అర్ధాకలితో సగం కడుపు కు తినమంటారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే వరకు తగ్గేది లేదు. అన్ని జెండాలు పక్కన పెట్టి ఒకటే ఎజెండాగా ముందుకెళ్లాలని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. డిల్లీలో పోరాటం చేయాల్సిన కాంగ్రెస్ గల్లీలో డ్రామాలు ఆడుతుందని ఎద్దేవ చేశారు. దొంగే దొంగ అన్నట్లు చట్టసవరణ చేసి 9వ షెడ్యుల్ లో చేర్చాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బంద్'లో పాల్గొనడం విడ్డూరంగా ఉందని అన్నారు. బిసిలకు రిజర్వేషన్లు కల్పించే విషయములో కాంగ్రెస్, బిజెపి కపట నాటకం ప్రజలు చూస్తున్నారని తగిన సమయంలో వాళ్ళు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.అలాగే కెసిఆర్ ప్రభుత్వం బీసీలను గౌరవించింది కాబట్టే బీసీ భవన్ లు కట్టించింది. బీసీ బంధు పెట్టి కమ్మరి కుమ్మరి వడ్రంగి వడ్డెర మంగలి చాకలి కులాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసింది. అలాగే యాదవుల కు గొర్లు ముదిరాజ్ లకు చాప పిల్లలు ఇచ్చింది. గౌండ్లకు ప్రత్యేకంగా వైన్స్ లో వాటా ఇచ్చిన ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం అని గుర్తు చేశారు.42 శాతం ఇప్పుడు రాకపోతే ఇంక ఎప్పుడు రాదు. అవసరమైతే మరో తెలంగాణ ఉద్యమానికి ఐన సిద్ధం కావాలని అన్నారు.ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వనం రాములు పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మెన్ కర్రె స్వామి బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పెద్దింటి వెంకటేష్ మరగళ్ల రాజ శేఖర్ ఎల్లయ్య గోపి బాబు సాయి విశ్వరూపం శంకర్ నాయుడు సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్ బిఆర్ఎస్ నాయకులు సంతోష్ మధు వేణు రెడ్డి రవీందర్ మజీద్ శేఖర్ గౌడ్ ప్రకాష్ శంభు రాము శివ శంకర్ గౌడ్ నాగిరెడ్డి ఆనంద్ చెన్నయ్య రవి బాలస్వామి అంజి మద్దిలేటి సొప్పరి బీచుపల్లి నాగేష్ వెంకటన్న ఆనంద్ మొగులయ్య వీరస్వామి గట్టయ్య హర్ష వర్ధన్ ఎంకె.మూర్తి కొండల్ రమేష్ ఎం.రాములు యాదగిరి గౌడ్ పరమేష్ సందీప్ రెడ్డి రాఘవేందర్ మూర్తి సాయి వసంత్ రమేష్ నాయకులు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీజేపీకి 8 ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు, ఉన్న ఏంటి ప్రయోజనం??

-బీసీ లకు మాత్రమే కాదు సబ్బండ వర్గాలన్నిటికీ మేలు చేకూర్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే,

-కట్ల చంద్రశేఖర్ రెడ్డి..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 18,(తెలంగాణ పత్రిక)



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీ.సీ రాష్ట్ర బందుకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ గంగారం ఎస్ బీ ఐ బ్యాంకు నుండి చందానగర్ అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టిన బీసీ బంద్ ర్యాలీ లో పాల్గొన్న , కట్ల చంద్రశేఖర్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఆదేశానుసారం శేరిలింగంపల్లి నియోజకవర్గం లో స్థానిక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జగదీశ్వర్ గౌడ్, ఆధ్వర్యంలో బీసీ ముఖ్య నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి చేపట్టిన తెలంగాణ రాష్ట్ర బీసీ బందు లో బీసీ లకు మద్దతుగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ యువ నేత కట్ల చంద్రశేఖర్ రెడ్డి, బీసీ బంద్ ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ, బీసీ లకు న్యాయం చేయాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18న బీసీ జేఏసీ బంద్ కు పిలుపునిచ్చిది కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుఇస్తూ, బీసీల పట్ల నిజమైన చిత్త శుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బీసీలు విద్య,ఉద్యోగ ,ఉపాధి మరియు రాజకీయాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలనే కృతనిశ్చయంతో , దృఢ సంకల్పంతో బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించే దిశగా ప్రయత్నిస్తుంది కాంగ్రెస్ పార్టీ, అసెంబ్లీలో బీసీ బిల్లు మరియు ఆర్డినెన్స్ ను ప్రవేశపెడితే బీజేపీ ,భారస పార్టీలు మద్దతు ఇచ్చినట్లే ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం లో నాటకమాడి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్ రాకుండ అడ్డుకుని,బీసీలను మోసం చేసిన బీసీ ద్రోహులు రాష్ట్రంలోని ప్రతిపక్ష నేతలు బీసీ బిల్లు కోసం తమ పార్టీలోని అగ్ర నేతలపై ఒత్తిడి తేకుండా కపటనాటకాలు ఆడుతూ బీసీలకు ద్రోహం చేస్తున్నారు, రాష్ట్రంలో బీజేపీకి 8 ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు, ఉన్న ఏంటి ప్రయోజనం, బీసీ బిల్లుకు కేంద్రంపై ఒత్తిడి తేలేనపుడు ఉపయోగమేముంది, అని తీవ్రస్థాయిలో తజమెత్తారు తెలంగాణాలో పూర్తి స్థాయిలో సమగ్ర కులగణన చేసి బీసీలకు న్యాయం చేసిందే కాంగ్రెస్ పార్టీ, ఇక నైనా తెలంగాణ రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకోవాలి బీసీ లకు మాత్రమే కాదు సబ్బండ వర్గాలన్నిటికీ మేలు చేకూర్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే, అని అన్నారు. బీసీ బంద్ ర్యాలీ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

# బీసీ రిజర్వేషన్ కోసం పోరాటం కొనసాగిస్తాం

-బీసీ రాజ్యాధికార సమితి జిల్లా నాయకురాలు నాగమణి

నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 18, తెలంగాణ పత్రిక





బీసీ రిజర్వేషన్ సాధన కోసం పోరాటం నిరంతరం కొనసాగిస్తామని బీసీ రాజ్యాధికార సమితి జిల్లా నాయకురాలు నాగమణి ప్రకటించారు.. నిజామాబాద్ ధర్నా చౌక్ లో జరిగిన బంద్ ఆందోళనలో పాల్గొన్నారు.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు.. సింహ భాగం అన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని మాత్రమే డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు.. వాళ్ళ ఇంటి సొత్తు కాదు వాళ్ళ ఆస్తులు కాదు వాళ్ళ పొలాలు కాదు వాళ్ళ సొంత ఆస్తులన్నీ అడగట్లేదు కదా తమకు కావాల్సింది బీసీలకు రిజర్వేషన్ సాధించాలని ఈ ధర్నా చేస్తున్నమని చెప్పుకొచ్చారు.. బీసీలకు 42% రిజర్వేషన్ ఇచ్చే వరకు ఇలాంటి ధర్నాలు ఇంకా ఎన్నో జరుగుతూ ఉంటాయని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు..

# పశు వైద్యశాలల ఆకస్మిక తనిఖీ

-జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ.

నర్సంపేట /దుగ్గొండి అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక





దుగ్గొండి మండలం లోని స్వామిరావు పల్లి, నాచినపల్లి, శివాజీ నగర్ గ్రామాలలో జరుగుతున్న గాలి కుంటు టీకాల కార్యక్రమం ను వరంగల్ జిల్లా పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ ఆకస్మిక తనిఖీ చేయనైనది ఈ సందర్భంగా రైతులు అందరు పశువులకు గాలి కుంటూ టీకాలు వేసుకోవాలని కోరనైనది. ఈ కార్యక్రమంలో దుగ్గొండి పశువైద్యాదికారి డాక్టర్ సోమశేఖర్, తొగర్రాయి పశు వైద్యాదికారి డాక్టర్ శారద, తిమ్మంపేట్ పశు వైద్యాదికారి డాక్టర్ బాలాజీ, పశువైద్యసిబ్బంధి రైతులు పాల్గొన్నారు

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీ సీ రాష్ట్ర బందుకు సంపూర్ణ మద్దతు,అనిల్ కుమార్ యాదవ్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 18,(తెలంగాణ పత్రిక)



టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఆదేశానుసారం శేరిలింగంపల్లి నియోజకవర్గం లో స్థానిక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, ఆధ్వర్యంలో బీసీ ముఖ్య నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి చేపట్టిన తెలంగాణ రాష్ట్ర బీసీ బందు కార్యక్రమంలో లిఅనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, బీసీలకు న్యాయం చేయాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18న బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతిస్తుంది,బీసీల పట్ల నిజమైన చిత్త శుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ, తెలంగాణలో బీసీలు విద్య,ఉద్యోగ ,ఉపాధి మరియు రాజకీయాలలో (స్థానిక సంస్థల ఎన్నికల్లో) బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలనే కృతనిశ్చయంతో , దృఢ సంకల్పంతో బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించే దిశగా ప్రయత్నిస్తుంది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీలో బీసీ బిల్లు మరియు ఆర్డినెన్స్ ను ప్రవేశపెడితే బీజేపీ ,భారస పార్టీలు మద్దతు ఇచ్చినట్లే ఇచ్చి కోర్టులో నాటకమాడి స్థానిక ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్ రాకుండ అడ్డుకుని,బీసీలను మోసం చేసిన బీసీ ద్రోహులు ఈ బీజేపీ,భారస పార్టీలు. రాష్ట్రంలో బీజేపీకి 8 ఎంపీలు (ఇద్దరు కేంద్ర మంత్రులతో )సహా ఉండి ఏంటి ఉపయోగం, సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర బీజేపీ సర్కార్ మెడలు వంచి బీసీ బిల్లును ఆమోదింపజేసి చట్టం ద్వారా 9 వ షెడ్యూల్లో చేర్చడానికి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తే సహకరించాల్సిన బీజేపీ,భారస పార్టీలు మొహం చాటేశాయి, బీజేపీ,భారస పార్టీలు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తూ బీసీలకు ద్రోహం చేస్తున్నాయి. తెలంగాణాలో పూర్తి స్థాయిలో సమగ్ర కులగణన చేసి బీసీలకు న్యాయం చేసిందే కాంగ్రెస్ పార్టీ, బీసీ ప్రధాని, బీసీ ఉపరాష్ట్రపతి,బీసీ కేంద్ర మంత్రులు ఉన్నారు అని గొప్పలు చెప్పుకునే కేంద్ర బీజేపీ పార్టీ,నిజంగా బీసీలపట్ల చిత్త శుద్ధి ఉంటే బీసీల సంక్షేమం కోసం దేశ వ్యాప్తంగా కులగణన చేసి బీసీలకు న్యాయం చేకూర్చే దిశగా పనిచేయాలి అని డిమాండ్ చేశారు, ఇట్టి కార్యక్రమంలో బిసి ముఖ్య నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలి

-బంద్ ను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు

-బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 18:



పెబ్బేరు పట్టణ కేంద్రం బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం తమకేమి సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ విమర్శించారు. వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ బంద్ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సుభాష్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో రాచాల మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజలు శాంతియుతంగా స్వచ్ఛందంగా బంద్ పాటించారని, బంద్ విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ బీసీల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఒక్కబస్సు కూడా డిపోల నుంచి బయటకు రాలేదని, ఈ బంద్ న్యాయమైనది కాబట్టి ప్రతి ఒక్కరూ సహకరించారన్నారు. ఏళ్ల తరబడి చూస్తున్న ఆకాంక్ష నెరవేర్చుకునే సమయం ఆసన్నమైందని, మొట్టమొదటి సారిగా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసి రిజర్వేషన్లు పెంచి బిల్లులను గవర్నర్ దగ్గరికి పంపితే కేంద్రం అడ్డుకుంటుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేర్చి ఉంటే న్యాయపరమైన అవరోధాలు ఉండేవి కావని, బీసీ రిజర్వేషన్ల చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదన్నారు. ఈ బంద్ వల్ల కేంద్రానికి కనువిప్పు కలుగుతుందని, పార్టీలకు అతీతంగా ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. రిజర్వేషన్ సాధించే వరకు ప్రతి బీసీ బిడ్డ పోరాటం సాగించాలని కోరారు. ఇకనైనా రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు వివి గౌడ్, దేవర శివ, రాఘవేందర్ గౌడ్, బత్తుల జితేందర్, వడ్డె రాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, నాగరాజు, నరేందర్ సాగర్, ధర్మేంద్ర సాగర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరూ శాఖాహారులే రొయ్యల ముల్లె ఎటువాయే అన్నట్టుంది

-బీసీ బంద్ కు బీఆర్ఎస్,బీజేపీ కాంగ్రెస్ మద్దతు

-మరి ఎవరిపైన ఈ బీసీ బంద్?

ముస్తాబాద్ అక్టోబర్ 18(తెలంగాణ పత్రిక)




శనివారం రోజు బీసీ బంద్ ప్రశాంతంగా ముగిసింది. 42% రిజర్వేషన్ కోసం బీసీ సంఘాలు రాష్ట్ర బంద్ చేపట్టాయి దానికి మద్దతుగా బీజేపీ,బీఆర్ఎస్ తో పాటు అధికార పార్టీ కాంగ్రెస్ కూడా మద్దతు తెలిపింది. మరి అన్ని పార్టీలు మద్దతు తెలిపితే రాష్ట్ర బంద్ ఎవరికీ వ్యతిరేకంగా జరుగుతుందని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపితే మరి రిజర్వేషన్ లు ఎందుకు అమలు కావడం లేదని విశ్లేషకుల ప్రశ్న? అందరు శాఖహరులే గానీ రొయ్యల ముల్లె ఎటువాయే అన్న సామెత గుర్తుకు వస్తుందని విమర్శకులు అంటున్నారు. మరి ఈ బీసీ బంద్ తో అయినా రిజర్వేషన్ లపై క్లారిటీ ఏ మేరకు వస్తుందో అని విమర్శకులు అంటున్నారు.

## బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామా ఆడుతుంది

-చట్టబద్ధత లేకుండా బిల్లును తయారు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా

-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమం ఆగదు: బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ,కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను పూర్తిస్థాయిలో అమలు చేయాలి: బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ అన్నీ తెలిసి కూడా హడావుడిగా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా : బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ,ఇంకా బీసీలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తే ఊరుకోరు,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ కొత్తగూడెం బీసీ బంద్ నిరసన కార్యక్రమంలో పాల్గొని బంద్ కు మద్దతు తెలిపిన : బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ దేశానికి స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్న బీసీలు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని బీఆర్ఎస్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ ఆవేదన వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా శనివారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా పోస్ట్ ఆఫీస్ చౌరస్తాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలు 42 శాతం రిజర్వేషన్లను సాధించుకునే అంతవరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని, రాజకీయ పార్టీలు బీసీలను ఓ పావుగా వాడుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అధికారంలోకి రావాలనే కుటిల బుద్ధితో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు బీసీలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. 50 శాతం మించకుండా రిజర్వేషన్లను కేటాయించాలని రాజ్యాంగంలో పొందుపరిచినప్పటికీ, తమ ఇష్టానుసారంగా బీసీలను మరో మారు మోసం చేసేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తున్నామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం, తీరా చట్టబద్ధత లేకుండా తీర్మానాలు చేసి హడావుడిగా రిజర్వేషన్లను ప్రకటిస్తే కోర్టు అడ్డుకోకుండా ఉంటుందా? అని ప్రశ్నించారు. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తిగా రాజ్యాంగ పరిధిలో ఉంటుందని, ఆ మేరకు నిర్ణయం తీసుకోవాల్సింది పోయి ఇష్టానుసారంగా చట్టాన్ని రూపొందించారని, రిజర్వేషన్లు చెల్లవనే విషయం ప్రభుత్వానికి తెలిసి కూడా రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా చేస్తుందని ఆవేదన వ్యక్తిత్వం చేసినారు, అందరూ శాకాహారులే.. రొయ్యల మూట ఎలా మాయం చట్ట సభల్లో తీర్మానంకు ఒకే చేసిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు కట్టుబడి పని చేయాల్సిన అవసరం ఉందని, కానీ ఆ పార్టీల ప్రజా ప్రతినిధులు ఈ బందులో పాల్గొనడం చూస్తుంటే అందరూ శాకాహారులే రొయ్యల మూట ఎలా మాయమనే తీరులో ఉండటం కొంత విస్మయానికి గురిచేస్తుందన్నా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్,ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ కౌన్సిలర్లు అంబుల వేణు, వేముల ప్రసాద్, జేఏసీ చైర్మన్ కొదమూరు సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగబాబు, నవత, హుస్సేన్, బొమ్మిడి రమాకాంత్, బొమ్మిడి శ్రీకాంత్, సత్యనారాయణ (సంపూ), హైమద్, అచ్చ నరేందర్, కరాటే శీను, గటుమళ్ళ కనకరాజు, పూర్ణ ,తుంపిరి ప్రసాద్, వినోదు, వడ్డరి రాజు, మహేష్, పొగాకు వెంకటేశ్వర్లు, భార్గవ్, జగేదేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణా పట్టివేత

-ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం.2 వద్ద పోలీసులు సీజ్

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా కొల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెంబర్%-%2 వద్ద భారీగా రేషన్ బియ్యం పట్టుబడింది. విశ్వసనీయ సమాచారం మేరకు మాదాపూర్ ఎస్‌ఓటీ, కొల్లూరు పోలీసుల సంయుక్త దాడుల్లో ఈ పట్టివేత చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ నుంచి కర్ణాటక వైపు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న డీసీఎం లారీని పోలీసులు అడ్డుకున్నారు. తనిఖీలో సుమారు 12 టన్నుల రేషన్ బియ్యం బయటపడింది. డీసీఎం వాహనాన్ని స్వాధీనం చేసుకొని, ఒకరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. పట్టుబడిన వ్యక్తిని మాదాపూర్ ఎస్‌ఓటీ అధికారులు కొల్లూరు పోలీసులకి అప్పగించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కేసు నమోదు చేసి, తదుపరి చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన

-టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు బి.శంకర్



పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక)

నూతనంగా ఎన్నికైన రిక్రియేషన్ క్లబ్, పెద్దపల్లి కార్యవర్గ సభ్యులకు టీఎన్జీఓ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ ఆధ్వర్యంలో శనివారం శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గల శ్రీ.వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించారు. క్లబ్ సభ్యులు సెక్రటరీ కొట్టే సదానందం,వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్ రావు,డైరెక్టర్లు అక్కపాక తిరుపతి, మాదాసు వీరేశ్వర రావు,మహేందర్,లింగారావు, సదానందం,రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు బొంకూరి శంకర్ కొత్త కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉద్యోగులు,క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిని ఘనంగా, సన్మానించిన,

-కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై,గడ్డం ప్రవీణ్

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కు వచ్చిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జ జస్టిస్ జే. శ్రీనివాస్ రావు ను కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్సై గడ్డం ప్రవీణ్ శాలువాతో సత్కరించి సన్మానించారు. న్యాయమూర్తితో సంబంధాలను కొనసాగిస్తూ జిల్లాలో చట్టవ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి పోలీస్ శాఖ కృషి చేస్తుందని ఎస్ఐ గడ్డం ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు రాఘవయ్య, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలని కాంగ్రెస్, సిపిఎం నాయకుల ధర్నా



పాలకీడు తెలంగాణ పత్రిక అక్టోబర్ (18)

పాలకీడు మండలంలో బీసీ సంఘాల బందు సందర్భంగా కాంగ్రెసు సిపిఎం నాయకులు కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లులను రాష్ట్రపతి, గవర్నర్లు వెంటనే ఆమోదించాలని బీసీ బిల్లును పార్లమెంట్లో పెట్టి పాస్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## సిపిఆర్, పై విద్యార్థులకు అవగాహన కల్పించిన 108 సిబ్బంది.

తెలంగాణ దినపత్రిక : అక్టోబర్ 18.





బోధన్ మండలం అమ్లాపూర్ గ్రామంలో గల జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఉదయం విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం 108 సిబ్బంది నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భాగంగా ఒక వ్యక్తి కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు సిపిఆర్ చేసి ఎలా ప్రాణాలు కాపాడగలమే అత్యవసర సమయంలో ఎలా ప్రాథమిక చికిత్స చేయాలో పాఠశాల విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది లక్ష్మణ్, కేశవ్ కుమార్, పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా బీసీ బందు సంపూర్ణం

**-బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని బందుకు మద్దతిచ్చిన అఖిలపక్షం**



**ఆళ్లపల్లి మండలం అక్టోబర్18( తెలంగాణ పత్రిక):**

బీసీలకు 42%శాతం రిజర్వేషన్లు కల్పించాలని మండల వ్యాప్తంగా సంపూర్ణంగా బంధు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆళ్లపెల్లి మండల బీసీ సంఘం నాయకులు అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ బీసీలకు42% రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా బీసీ బందు నిర్వహించడం అందుకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వడంతో పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే ఆమోదించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో.తాళ్లపల్లి వెంకన్న,తాళ్లపల్లి రవికుమార్,తాళ్లపల్లి చిరంజీవి,పొదిల రాము,యాసారపు బాబు,మాజీ ఎంపీపీ పడిగసమ్మయ్య,మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు,మాజీ ఎంపిటిసి కొమరం హనుమంతు,రేసు ఎల్లయ్య, వాసం శ్రీకాంత్,రణం మల్లికార్జున్,తాళ్లపల్లి శ్రవణ్,శేఖర్, నవజీవన్,అన్వేష్,వికాస్,దొడ్డి రాము సాగర్,కోతిశేఖర్,నరేందర్,నరేష్, కనకాచారి,గోవింద చారి,ముప్పారపు నరసింహులు,అంజన్న,కోటేష్ బీసీ సంఘం నాయకులు, అఖిలపక్షం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హక్కుల సాధనకు పాపటపల్లి బంద్ విజయవంతం



**తెలంగాణ పత్రిక రఘునాథపాలెం మండలం, అక్టోబర్ 18:**

పాపటపల్లి గ్రామంలో బీసీ బంద్ కార్యక్రమం శనివారం ఉత్సాహంగా జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా బీసీ హక్కుల సాధన కోసం చేపట్టిన బంద్‌కు గ్రామస్థులు విశేష మద్దతు తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు, పెట్రోల్ బంకు, వాణిజ్య సంస్థలు పూర్తిగా మూతపడ్డాయి. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. బీసీలకు రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాల్లో సమాన హక్కులు కల్పించాలని, బీసీ జనగణనను వెంటనే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు బీసీల అభ్యున్నతికి వాస్తవిక చర్యలు తీసుకోవాలని గ్రామ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో దుంపటి నగేష్, దుంపటి లక్ష్మణ్, అరేంపుల వెంకటేశ్వర్లు (డాక్టర్ బాబు), మాధవచారి, పరుశురాం, పావురాల శ్రీను, తోట లక్ష్మణ్, ఎల్లయ్య, జూల మల్లి, మీరా, శ్రవణ్, శివసాయి, తగరం ప్రశాంత్, గంగుల సాయి, చైతన్, లల్లూ, కాజా, భార్గవ్, భాను, సతీష్, తాజు, రాజా, కిరణ్, తేజ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో శాంతిభద్రతల పర్యవేక్షణకు పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారు. బీసీ సంఘాల పిలుపు మేరకు పాపటపల్లి గ్రామం మొత్తం బంద్‌లో ఐక్యంగా పాల్గొని బీసీల ఐక్యతను చాటింది.

## బీసీ రిజర్వేషన్ల అమలు కోసం ఏన్కూర్ లో అఖిలపక్షం ఆధ్వర్యంలో ర్యాలీ



**ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 18:**

బీసీ రిజర్వేషన్ల అమలు కోసం ఏన్కూర్ లో అఖిలపక్షం నేతలు శనివారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, తెదేపా, సీపీఎం, సీపీఐ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తక్షణమే బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీ నాయకులు పాల్గొన్నారు.లో అఖిలపక్షం ఆధ్వర్యంలో ర్యాలీ.. బీసీ రిజర్వేషన్ల అమలు కోసం ఏన్కూర్ లో అఖిలపక్షం నేతలు శనివారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, తెదేపా, సీపీఎం, సీపీఐ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తక్షణమే బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెబ్బేరు శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

**-తీవ్ర గాయాలతో ఇద్దరు మృతి**

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 18**



పెబ్బేరు శివారులోని నందగోకుల్ హోటల్ సమీపంలో తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తెల్లవారుజామున సుమారు 3.30 గంటల సమయంలో కర్నూల్ వైపుకు వెళ్తున్న ఒక డీసీఎం లారీ డ్రైవర్ ఎలాంటి ముందస్తు హెచ్చరిక లేకుండా వాహనాన్ని రహదారి పక్కన అకస్మాత్తుగా ఆపడంతో వెనుక నుంచి వస్తున్న కారు ఢీకొట్టింది. వివరాల్లోకి వెళ్తే ం హైదరాబాద్‌లోని కొంపల్లి ప్రాంతానికి చెందిన బ్యాండ్ బృందం సభ్యులు కర్నూల్ వైపుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఢీకొన్న క్షణంలోనే కారులో ఉన్న మనీష్ (24), నివాసం కొంపల్లి, సొంత రాష్ట్రం రాజస్థాన్, డ్రైవర్ నాగరాజు, నివాసం కామారెడ్డి అనే వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. అదే వాహనంలో ఉన్న విశాల్, రాజేష్, నివాసం కొంపల్లి, హైదరాబాద్ (రాజస్థాన్ సొంత రాష్ట్రం) తీవ్రంగా గాయపడి స్థానిక ఆసుపత్రికి తరలించబడ్డారు. ఈ ఘటనపై మృతుడు మనీష్ తండ్రి జంగాల రాజేష్ పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా, పోలీసులు నిర్లక్ష్యంగా వాహనాన్ని ఆపిన డీసీఎం డ్రైవర్‌పై కేసు నమోదు చేశాం అన్ని ఎసై యుగేందర్ రెడ్డి తెలిపారు.

# బంద్ కు అందరూ సహకరించాలి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే వరకు పోరాడుతాం

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఏడవల్లి కృష్ణ**

**కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక )**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నది బిజెపి ప్రభుత్వం ం బీసీ బంద్ కు కాంగ్రెస్ మరియు అఖిల పక్ష పార్టీల మద్దతు ఏడవల్లి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణం టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన ఆదేశాల మేరకు బంద్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమములో అఖిల పక్ష పార్టీలు పాల్గొన్నాయి అంబేత్కర్ సెంటర్ నందు ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం ఏర్పాట్ చేసిన ప్రసంగం లో రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రమేలి. బిజెపి నైజం రాష్ట్ర ప్రజలకే కాదు, దేశం మొత్తానికీ బహిర్గతమైంది.రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షంగా రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని కలిసి ఈ అంశంపై విజ్ఞప్తి చేసేందుకు పదేపదే లిఖితపూర్వకంగా అభ్యర్థించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు అనుమతి ఇవ్వకపోవడం దురదృష్టకరం. అందువల్ల, బీసీ హక్కుల పరిరక్షణ కోసం, బిజెపి వైఖరిని వ్యతిరేకిస్తూ బీసీ లకు 42శాతం రిజర్వేషన్ అమలు అయ్యేవరకు పోరాడుతాం అని ఏడవల్లి కృష్ణ యొక్క కార్యక్రమంలో ప్రజా సంఘాలు మిత్రపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు జిల్లా 4 వా మహాసభల ను జయప్రదం చేయండి

**-పోరాటాల వారధి సిఐటియు జిల్లా మహాసభలను సదాశిపేట పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నాం**

**-వి ప్రవీణ్ కుమార్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిలుపునిచ్చారు**

**సదాశివపేట, అక్టోబర్ 18,(తెలంగాణ పత్రిక)**



ఈరోజు సదాశిపేట పట్టణంలో ఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో రేపు జరగబోవు సిఐటియు జిల్లా నాలుగో మహాసభల ఏర్పాట్లను సమీక్షించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా సదాశివపేట పట్టణంలో ఘనంగా కార్మిక సంఘ నాలుగో మహాసభలను నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు ఈ మహాసభలకు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు జిల్లా నలుమూలల నుండి సిఐటి ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవుతున్నారు వారందరికీ ఈ యొక్క నాలుగో మహాసభల ఏర్పాట్ల సందర్భంగా స్వాగతం తెలియజేస్తూ సదాశివపేట పట్టణం లో నిర్వహించే సిఐటి జిల్లా మహాసభలు విజయవంతంగా నిర్వహించడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి ఒక్క నాయకుడు అహర్నిశలు కృషి చేస్తూ ఈ మహాసభల విజయవంతం కోసం కష్టపడుతున్నందుకు కార్యకర్తలను నాయకులను అభినందిస్తున్నానని అన్నారు ఈ మహాసభలు రాబోయే రెండు సంవత్సరాల పాటు జరిగే కార్యక్రమాలను రూపొందించడం కోసం ఇదొక వేదికగా కానుందని అన్నారు ఈ మహాసభలు కార్మిక లోకానికి సమస్యల పరిష్కారం కోసం పనిచేసే ఒక వారధిగా ఇక్కడ నిర్వహించడం జరుగుతుందని దీనికి సహాయ సహకారాలు ప్రతి ఒక్కరు అందించి ఈ మహాసభలు విజయవంతం కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అనిల్ శ్రీకాంత్ శ్రీనివాస్ మల్లేష్ నర్సింలు శ్రీను ఆనందం గణేష్ ప్రసాద్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీ.సీ లకు రిజర్వేషన్ విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తోంది

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల, ఎడవల్లి కృష్ణ**

**కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక )**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు,42 శాతం,రిజర్వేషన్ కల్పించే విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తున్నదని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు.,బీ.సీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన తెలంగాణ బంద్‌లి లో భాగంగా పాల్వంచలో బంద్ సంపూర్ణంగా జరిగింది.బంద్ కు,కాంగ్రెస్ పార్టీతో పాటు వివిధ రాజకీయ పార్టీలు,కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు,కుల సంఘాలు, మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.ప్రజలు బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక,అంబేద్కర్ సెంటర్లోలి ఏర్పాటు చేసిన సభలో,కొత్వాల, మాట్లాడుతూ బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తేనే వారికి సముచిత న్యాయం జరుగుతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి చట్టసభలో ఆమోదించి తీర్మానం చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం దానిని తుంగలో తొక్కిందన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే వరకు ఆందోళన చేస్తామని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమాల్లో బిసి జేఏసీ జిల్లా కన్వీనర్ కొదుమూరు సత్యనారాయణ,పాల్వంచ కన్వీనర్ రవి,కో కన్వీనర్ వేణుగోపాల్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కుల సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు పాల్వంచ మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,నూకల రంగారావు కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ,బాలినేని నాగేశ్వరరావు,మహిపతి రామలింగం,బద్దికిషోర్,పైడిపల్లి మహేష్,ఉండేటి శాంతి వర్ధన్, బాదర్ల జోషి,కాపర్తి వెంకటాచారి, సాధం రామకృష్ణ,చింతా నాగరాజు, వై వెంకటేశ్వరరావు,ఎస్.కె చాంద్ పాషా,సందు ప్రభాకర్,డిష్ నాగేశ్వరరావు,కొమర్రాజు విజయ్, గంధం నరసింహారావు,కాపా శ్రీను, ఓల్లపల్లి రాంబాబు,భూక్య గిరిప్రసాద్,ధర్మ సోత్ ఉపేందర్, ఎస్.కె గద్దర్ భాష,భూశెట్టి సాంబయ్య,కటుకూరి శేఖర్,నందిని, లింగం శ్రీను,కలగట్ల నాగిరెడ్డి,అడపు చిన్న వెంకటరామయ్య,మార్గం అంకయ్య, అరిగే గోపి,అజ్మీర జగదీష్,భవాని,ఇజ్జగాని రవి గౌడ్, బండి నాగరాజు,ఎస్కే సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రావలసిన 42 % శాతం రిజర్వేషన్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

**-బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు, కొట్టి వెంకటేశ్వరరావు**

**కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక )**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశానుసారం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు, మరియు కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ ఎస్ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, పిలుపుమేరకు బిఆర్ఎస్ లక్ష్మీదేవి పల్లి మండలం అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, ఆధ్వర్యంలో బీసీ లకు రావాల్సిన 42% రిజర్వేషన్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరియు బీజేపీ విఫలమై బీసీలకు తీవ్ర అన్యాయం చేసింది దీనికి నిరసనగా ఈరోజు బీసీ సంఘాలు బందుకు పిలుపునివ్వడం జరిగింది,ఈ బంద్ కు మద్దతుగా బి ఆర్ఎస్ లక్ష్మీదేవి పల్లి మండలం నాయకులు మరియు కార్యకర్తలు లక్ష్మీదేవి పల్లిలోని వ్యాపార సముదాయాలను విద్యాసంస్థలను బంద్ చేయించి లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో ధర్నా చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, కౌన్సిలర్ వేణు ఆత్మకమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, టీ టైప్ మునీర్ భాయ్,మాజీ సర్పంచులు కోరం చంద్రశేఖర్ తాడూరు రజాక్ మాజీ వార్డు సభ్యులు శ్రీకాంత్ నాయక్ చిత్రా వెంకన్న పొదిలి వెంకటాచలం గోన సురేష్ మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా ఆత్మకమిటీ డైరెక్టర్ పొగాకు వెంకటేశ్వర్లు, మండల ప్రచార కార్యదర్శి బట్టు కనకరాజు, బిఆర్ఎస్ మండల నాయకులు కొంపల్లి వెంకన్న పూర్ణాచారి త లావుడియా వెంకటేష్ బోడ మంగ్య బట్టు రవి బట్టు హుస్సేన్ బుక్య హుస్సేన్ బుక్య కృష్ణమూర్తితరాల మల్లేష్ తరాల దాము తరాల మహేష్ జక్కుల శ్రీనివాస్ మేకల కోటేశ్వరరావు నాగేందర్ మాలోత్ రాంజీ రాజు, జలారాపు ప్రవీణ్,అరెఫ్, కారట శీను, తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ లక్ష్మీదేవికి పీహెచ్డీ

**-వినూత్న ఔషధ పంపిణీ విధానాలపై పరిశోధనకు గీతం యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం**

**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక**



ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని జి. లక్ష్మీదేవికి డాక్టరేట్ పట్టా లభించింది. 'రెట్రోవైరల్ వ్యతిరేక మందుల సులువుగా మింగడం కోసం సూత్రీకరణ, అభివృద్ధి, ఘన వ్యాప్తి యొక్క తులనాత్మక మూల్యాంకనం, నానోసస్పెన్షన్స్, సెల్ఫ్-నానోఎమల్సిఫైయింగ్ డెలివరీ సిస్టమ్స్' అంశంపై ఆమె పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసం సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహించిన ఫార్మసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పాతూరి రఘువీర్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ లక్ష్మీదేవి వినూత్న సూత్రీకరణ పద్ధతుల ద్వారా డోలుటెగ్రావిర్ ఔషధం యొక్క ద్రావణీయత, జీవ లభ్యతను మెరుగుపరచడంపై దృష్టి సారించారని తెలిపారు. ఘన వ్యాప్తి, నానోసస్పెన్షన్స్, SNEDDS వంటి అధునాతన ఔషధ పంపిణీ వ్యవస్థలు డీటీజీ యొక్క కరగడం, చికిత్సా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయని ఆమె పరిశోధన విజయవంతంగా నిరూపించిందన్నారు. డాక్టర్ లక్ష్మీదేవి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, విభాగాధిపతులు, సిబ్బంది తదితరులు అభినందించారు.

# సుందరగిరిలో బీసీ బంద్ విజయవంతం

చిగురుమామిడి,అక్టోబర్18 (తెలంగాణ పత్రిక):

స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా కూడా బీసీలు రాజకీయంగా, విద్యాపరంగా,ఉపాధి పరంగా, అభివృద్ధి పరంగా,హక్కుల పరంగా వెనుకబడి ఉన్నారు అలాంటి బీసీలకు రాష్ట్రంలో 42% రిజర్వేషన్ను వెంటనే అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం చిగురుమామిడి మండల కమిటీ ఆధ్వర్యంలో బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల బీసీ కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలు, వాణిజ్య సముదాయాలు, బ్యాంకులు,పెట్రోల్ బంకులు బందు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం



రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్, చిగురుమామిడి మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజకుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి,జిల్లా కార్యదర్శి చల్వూరి విష్ణుమాచారి,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు మార్క రాజ్ కుమార్,మండల యూత్ అధ్యక్షులు గడిపే మల్లికార్జున్, కార్యదర్శి గంగుల లింగం, ఆయా గ్రామాల అధ్యక్షులు సిరవేణి సంపత్,పెసరి శ్రీనివాస్,కందుకూరి శ్రీనివాస్, బరిగెల సదానందం,కూన తిరుపతి,గందె సాయి కృష్ణ, సుధగోని రాజు,బింగి రాజశేఖర్,శ్రీరాముల రాజు, దంచునోజు చంద్రశేఖర్,పెసర మొగిలి,ముసాపూరి సంపత్ బీసీ నాయకులు పెసరి శ్రీనివాస్,పైడిపెల్లి ఆంజనేయులు,బొమ్మగాని కృష్ణ,చిట్టంపల్లి మహేందర్, నాంపల్లి సురేష్,కంది రమేష్, శ్రీమూర్తి శ్రీనివాస్,బొల్లబత్తిని శ్రీకాంత్,గ్గైని తిరుపతి,కక్కర్ల వెంకటేశ్వర్లు,నునుగొప్పల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు చౌరస్తాలో బీసీ రిజర్వేషన్లపై నిరసనలు - అసలు ఎవరిమీద?

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 18: పెబ్బేరు:

జీవో 9 ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నేడు పెబ్బేరు చౌరస్తాలో బీజేపీ, టీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ పార్టీలు, బీసీ సంఘాలు సంయుక్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాయి. చేతుల్లో ప్లకార్డులు, నినాదాలతో చౌరస్తా మొత్తాన్ని బీసీ హక్కుల పట్ల గళమెత్తిన వేదికగా మార్చారు. అయితే ప్రజల మదిలో ఒక్క ప్రశ్న మాత్రం తారసపడుతోంది ఈ నిరసన ఎవరిమీద? అని. ఎందుకంటే, ప్రతి పార్టీ నాయకులు ఒకరినొకరు తప్పుబడుతూ, తామే బీసీలకు మద్దతు అని ప్రకటించుకున్నారు. బీజేపీ నాయకులు పాత ప్రభుత్వాలను విమర్శిస్తే, కాంగ్రెస్, టీఆర్ఎస్ నేతలు కేంద్రంపై నిప్పులు చెరిగారు.



సీపీఐ, బీసీ సంఘ నాయకులు కూడా అదే వేదికపై వేర్వేరు మాటలు పలికారు. బీసీల రిజర్వేషన్ అనే కీలక అంశం ప్రజా సమస్యగా కాకుండా రాజకీయ వేదికగా మారిందని భావన. ఎవరూ స్పష్టంగా బాధ్యత తీసుకోకుండా, మాటలకే పరిమితమయ్యారన్న విమర్శ వినిపిస్తోంది. నిరసనలకు హాజరైన బీసీ సంఘాల ప్రతినిధులు “మేము ఏ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదు, కానీ మా హక్కులు సాధించేవరకు పోరాటం ఆగదు” అన్నారు. అయితే పార్టీ నాయకుల తీరును గమనిస్తే, ఈ పోరాటం ప్రజల హక్కులకన్నా రాజకీయ బలపరీక్షలా మారిందనే అభిప్రాయం స్థానికంగా వ్యాప్తి చెందింది. మొత్తానికి, పెబ్బేరు చౌరస్తా నేడు ఆందోళనలతో మార్మోగినా ు ఆ గళం ఎవరిమీద ఎత్తబడిందో, దాని ఫలితం ఎక్కడకు చేరుతుందో అన్న ప్రశ్న మాత్రం ఇంకా సమాధానం లేకుండా మిగిలిపోయింది.

# కరాటే వేణు శైలజ దంపతుల పెళ్లిరోజు వేడుక కు హాజరైన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా ఖమ్మం పట్టణంలోని గాయత్రి దివ్యాంగుల మానసిక కేంద్రం లో కరాటే వేణు, శైలజ దంపతుల పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మానసిక దివ్యాంగ పిల్లలతో కలిసి ఆనందంగా కేక్ కట్ చేస్తూ, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి (ఆర్బిజీ జిల్లా అధ్యక్షులు, ఎల్ఐసి ఎండీఆర్టీ ఏజెంట్, కేర్ హెల్త్ సీనియర్ అడ్వైజర్) మాట్లాడుతూ “కరాటే వేణు గాయత్రి దివ్యాంగుల మానసిక వికలాంగుల కేంద్రంలో పిల్లల మధ్య పెళ్లిరోజు జరుపుకోవడం నిజంగా



హృదయాన్ని హత్తుకునే విషయం. సమాజానికి ఒక ఆదర్శంగా నిలుస్తున్న ఈ దంపతులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను” అని తెలిపారు. ఈ సందర్భంగా నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు గారిని శాలువాతో సత్కరించి, స్మారక చిహ్నం అందజేశారు. అనంతరం పిల్లలతో కలిసి ఆనందంగా పాల్గొని,



మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గాయత్రి మానసిక వికలాంగుల కేంద్రం అధ్యాపకులు లక్ష్మీనారాయణ గారు, సిబ్బంది మరియు పిల్లలు పాల్గొన్నారు. కరాటే వేణు శైలజ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు.

# కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 18.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి సహకార సంఘంలో పోతంగల్ మండల కేంద్రంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్య సేకరణకు సంబంధించిన పూర్తి వివరాలను రిజిస్టర్లు నమోదు చేయాలని కేంద్రాల నిర్వహకులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లెకుండా రైతులకు అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. గన్ని బ్యాగుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రం నుండి రైస్ మిల్లులకు ఎన్ని వందల బస్తాలను, ఎన్ని లారీలను



తరలించారని వివరాలను కొనుగోలు కేంద్రాల ఇన్చార్జి నిర్వహకులకు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలలో పలు రిజిస్టర్లను పరిశీలించారు. ట్రాక్ సీట్లను వచ్చిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలను చేయాలని ఆదేశించారు. రైతుల ఖాతాలో త్వరగా డబ్బులు జమా అయ్యేల చూడాలన్నారు. ఆయన వెంట కొత్తపల్లి సహకార సంఘ అధ్యక్షులు డాక్టర్ వేణిగళ్ళ సునీల్ కుమార్ చౌదరి అధికారులు... అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ డిసిఓ శ్రీనివాసరావు తహసీల్దార్ గంగాధర్



ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి చందర్ అంబర్ సింగ్ ఎస్సై మరియా పుష్ప కుమారి మండల వ్యవసాయ అధికారులు రాజు నిషిత ఏ ఈ ఓ లు సతీష్ కుమార్ గౌస్ సుప్రియ కొత్తపల్లి పొతంగల్ ఇంచార్జ్ సీఈఓలు కమలేష్ శివాజీ మాజీ ఏఎంసీ డైరెక్టర్ కోటగిరి సుదర్శన్ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు కోలా సీతారాం నాయక్ మాడెం సాయిలు రైతులు వీరేషం తదితరులు ఉన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

-టిపిసిసి రాష్ట్ర నాయకులు కొత్త కుర్మ శివకుమార్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక):-

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి అని టిపిసిసి రాష్ట్ర నాయకులు కొత్త కుర్మ శివకుమార్ అన్నారు.తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ బీసీ రిజర్వేషన్ సాధన కోసం,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అని అఖిల పక్షం పార్టీ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తాలోని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ సర్పంచ్,కౌన్సిలర్ కొత్త కుర్మ




మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మోడీ నిరంకుశ వైఖరిని వీడి,బీసీలకు న్యాయం చేసేందుకు,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం మద్దతు తెలియజేయాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం,సిపిఐ,బీఎస్పీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో బీసీ బంద్ విజయవంతం అఖిలపక్ష నేతల ర్యాలీ, మొగిలిచెర్ల సైదులు నాయకత్వం



(తెలంగాణ పత్రిక ఆగస్టు 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం, అక్టోబర్ 18: బీసీల హక్కుల పరిరక్షణకు నిర్వహించిన బీసీ బంద్ కార్యక్రమం ఖమ్మం జిల్లాలో విజయవంతంగా సాగింది. ఖమ్మం నగరంలో ప్రముఖ బీసీ నాయకుడు మొగిలిచెర్ల సైదులు ఆధ్వర్యంలో ఈ బంద్ నిర్వహించబడింది. బీసీ హక్కుల సాధనకు ఇది కీలక ఘట్టమని నేతలు అభిప్రాయపడ్డారు. బంద్ అనంతరం నగరంలో భారీగా ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు భారీగా పాల్గొన్నారు. కాంగ్రెస్, బీజేపీ, టీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం పార్టీలతోపాటు ఇతర స్వతంత్ర ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు కూడా బంద్‌కు మద్దతుగా రావడం విశేషం. ఇది రాజకీయ భేదాలను మరిచి బీసీ హక్కుల సాధనకు సమష్టిగా పోరాటం చేసిన దృశ్యంగా నిలిచింది. మొగిలిచెర్ల సైదులు మాట్లాడుతూ, “బీసీ వర్గాలకు న్యాయం జరగాలి. ఉద్యోగాలు, విద్య, రాజకీయాల్లో సరైన వాటా రావాల్సిన సమయం ఇది. అందుకే ఈ బంద్ నిర్వహించాం. ప్రతి బీసీ వాడి గొంతు వినిపించేలా ఈ ర్యాలీ జరిగింది.” అని అన్నారు. ర్యాలీలో ప్రజల మధ్య పెద్ద ఎత్తున చైతన్యం వచ్చింది. విద్యార్థులు, మహిళలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని బీసీల సమస్యలపై సంఘీభావం తెలిపారు. అఖిలపక్ష సమన్వయంతో విజయవంతమైన ఈ బంద్, ప్రభుత్వం గమనించేలా, బీసీలపై దృష్టి పెట్టేలా చేసే అవకాశం ఉందని ప్రముఖులు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న చంచల్ గూడ జైల్ సూపరిండెంట్

-ఆడబిడ్డ పెళ్లికి పుస్తె మట్టెలు బట్టలు అందజేత



హుజురాబాద్ అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి కి చెందిన నిరుపేద ఆడబిడ్డ పెండ్లికి పుస్తే మట్టెలు బట్టలు అందించి తన మానవత్వాన్ని చాటుకున్న చంచల్ కూడా జైల్ సూపరిండెంట్ నవాబ్ శివకుమార్ గౌడ్ ఐపీఎస్. కొత్తపల్లిలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఒక ఆడబిడ్డ వివాహం ఈనెల 30వ తేదీన జరగనుండగా ఆ విషయం తెలుసుకున్న చంచల్గూడా జైలు సూపరిండెంట్ శివకుమార్ గౌడ్ ఆ అమ్మాయికి తన వంతు కానుకగా సుమారు 25 వేల రూపాయల విలువ చేసే పుస్తె మట్టెల తోపాటు ఒక పట్టు చీరను కానుకగా పంపారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ యువత వివాహానికి అండగా నిలిచిన శివకుమార్ గౌడ్ ఐపీఎస్ కు కృతజ్ఞతలు తెలిపిన స్థానిక బిజెపి నాయకులు సట్ల సునీల్ కుమార్ గౌడ్ గట్టు రాకేష్ గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఏఊరి శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేంత వరకు మా పోరాటం ఆగదు. స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ పిల్లే



సూర్యాపేట,అక్టోబర్ 18,(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా కేంద్రం లో బిసిల ఉద్యమం కోసం గత 35 సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్న అని తెలంగాణ స్టేట్ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిల్లే యాదవ్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మట్టి పెల్లి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీ బందు కార్యక్రమం విజయవంతంగా సాగుతుంది. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.అగ్రవర్ణాలను ఒక విధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీలను ఒక విధంగా చూస్తున్నారని అన్నారు. బీసీలకు 42 శాతం అమలు చేయాలని హైకోర్టు ఇచ్చిన స్టేలను ఎత్తివేసి చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈరోజు అఖిల పక్షాలు అన్ని బిసి బందు కు మద్దతు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కంచి కొమ్ముల వెంకట్, మన్నె హరి, జిల్లా ఉపాధ్యక్షులు గోడిశాల బిక్షపతి గౌడ్, మహిళా అధ్యక్షురాలు బత్తుల కౌసల్య, అన్నేపర్తి పద్మ, భూతరాజు వెంకన్న, సుధాకర్, కొమ్ము వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



జన్నారం మండల ప్రతినిధి అక్టోబర్ 18(తెలంగాణ పత్రిక)

జన్నారం మండల కేంద్రంలో సిపిఎం నాయకులు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా వారు శనివారం జన్నారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొండగొర్ల లింగన్న, సిపిఎం సీనియర్ నాయకులు బుచ్చయ్య, ఐద్వా సంఘం నాయకురాలు పోతు విజయ శంకర్, మగ్గిడి జయ, అంబటి లక్ష్మణ్,దాసండ్ల రాజన్న, యశోద, ప్రమీల, చంద్రయ్య, అంజయ్య, జి. రాజన్న, పి.కనకయ్య, కే. గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

## పత్తిని విక్రయించేందుకు స్లాట్ బుక్ చేసుకోవాలి



జన్నారం మండల ప్రతినిధి అక్టోబర్ 18(తెలంగాణ పత్రిక)

జన్నారం మండలంలోని వివిధ గ్రామాలలో పత్తిని పండించిన రైతులు ఆ పంటను విక్రయించేందుకు కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని జన్నారం మండల వ్యవసాయ అధికారి సంగీత, ఏఈఓ త్రి సంధ్య సూచించారు. శనివారం జన్నారం మండలంలోని ధర్మారం గ్రామంలో పలువురు రైతులకు కిసాన్ యాప్ పై అవగాహన కల్పించారు. సీసీఐ ద్వారా ఏర్పాటు చేయబడే కొనుగోలు కేంద్రాలలో పత్తిని విక్రయించేందుకు రైతులు ముందుగానే స్లాట్ ను బుక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అలాగే మొబైల్ నెంబర్ ను తప్పుగా ఇచ్చి ఉంటే సంప్రదించి అప్డేట్ చేయించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## బోదకాలు రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలి



జన్నారం మండల ప్రతినిధి అక్టోబర్18(తెలంగాణ పత్రిక)

బోదకాలు రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని జన్నారం మండలంలోని కలమడుగు పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ గంగాదేవి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మురిమడుగు గ్రామంలో బోదకాలు సర్వేను నిర్వహించి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్లు కొల్లూరి కమలాకర్, పోచయ్య, ల్యాబ్ టెక్నీషియన్ సత్యం, ఏఎన్ఎంలు విశ్వాస, సులోచన, ఆశా వర్కర్లు రాజేశ్వరి, భూమక్క, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## జన్నారంలో బంద్ సంపూర్ణం

జన్నారం మండల ప్రతినిధి అక్టోబర్18(తెలంగాణ పత్రిక)



జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో బంద్ సంపూర్ణంగా జరిగింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఉదయం జన్నారం మండల కేంద్రంలోని దుకాణాలను, విద్యా సంస్థలను బీసీ నాయకులు మూసి వేయించారు. అలాగే అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ సంఘం నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించి సామూహికంగా భోజనాలు చేశారు. బంద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, పలు పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ రాజకీయ డ్రామా

-కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఏమైంది.

-బిజెపి పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్

నర్సంపేట అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక



నర్సంపేట పట్టణంలో బీసీ ఐక్యవేదిక పిలుపుతో జరిగిన రాష్ట్ర బంద్లో భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తల తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ,మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల విషయంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ఉద్దేశమే లేదని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పారదర్శకంగా, ట్రిపుల్ టెస్ట్ ప్రమాణాల ప్రకారం ఇవ్వాలని నిపుణులు సూచించినా ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా జీవోల పేరుతో కాలయాపన చేస్తోందని చెప్పారు. ప్రభుత్వమే తన అనుచరుల ద్వారా కేసులు వేసి హైకోర్టు నిర్ణయాలను నిలిపివేయించుకుని, ఇప్పుడు న్యాయస్థానాల పేరుతో తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని బిజెపి పట్టణ అధ్యక్షులు విమర్శించారు..బీసి రిజర్వేషన్ గురించి మాట్లాడే అర్హత నర్సంపేట బిఆర్ ఎస్ పార్టీకి లేదు, అధికారంలో ఉన్న మీరు 10 సంవత్సరాల నుండి మార్కెట్ కమిటీ చైర్మన్ బీసి రిజర్వేషన్ ఉన్నందున మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికి ఇవ్వకుండా మోసం చేసిన ఘనత మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ది,మీకు బీసీ రిజర్వేషన్ గురించి మాట్లాడే హక్కు,ఈ రోజు బంద్ లో పాల్గొనే నైతిక విలువ లేదు,ఇప్పటికైనా ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు కళ్ళు తెరచి కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ ఎస్ పార్టీ బీసీల విషయంలో పాటిస్తున్న ద్వంద్వ విధానాలను ప్రజా పోరాటంతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీసీ సమాజం ఐక్యంగా ముందుకు వచ్చి ప్రభుత్వ నిర్లక్ష్యానికి బుద్ధి చెప్పినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్ సినీయర్ నాయకులు పొనుగోటి రవీంద్ర చారి, ముత్యాల శ్రీనివాస్, గోలి యుగేందర్,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షులు కొంకిస విగ్నేష్ గౌడ్, బిజెపి ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, తాళ్లపల్లి రాము బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు,బోయిని సుధాకర్ కార్యదర్శి చేను నరేష్,ఘౌటం నిశాంత్,కేశబోయిన నరేష్, చీకటి శ్రీనివాస్ యువమోర్చా నాయకులు యువమోర్చా నాయకులు కోమండ్ల సప్తగిరి, చిలువేరు అన్వేష్, తప్పెట్ల సతీష్, చోప్పరి రాజేష్, దామెర ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేస్తున్న బిజెపి బంద్ లో పాల్గొనడం సిగ్గుచేటు

-42 శాతం రిజర్వేషన్ల ను తొమ్మిదో షెడ్యూల్లో ఎందుకు చేర్చడం లేదు

-సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్

హుజురాబాద్ అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక)



రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర గవర్నర్ కు బిల్లు పంపి 6 నెలలు గడుస్తున్నా బిల్లును ఆమోదించకపోవడం మూలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లోబీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, బీసీలను మోసం చేసింది ముమ్మాటికి బిజెపి పార్టీ అని సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మోత్కులగూడెం చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా మీదుగా అట్లాగే గాంధీ చౌరస్తా నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి బందులో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శీలం అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒక వైపు బీసీ బిల్లు ఆమోదించకుండా దొంగే దొంగ దొంగ అని అరిచినట్లు బీసీల పట్ల మొసలి కన్నీరు కారుస్తుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు పై హైకోర్టులో స్టే రావడం, సుప్రీంకోర్టులో కూడా నిరాశ గురి కావడం బలహీన వర్గాలను నిరాశపరచిందని ఆందోళన వ్యక్తం చేశారు 42 శాతం బీసీ బిల్లుని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర బీజేపీ సర్కార్ స్పందించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి ప్రత్యేక ఆర్డినెన్స్ గవర్నర్కు పంపి మూడు నెలలు గడిచినా కూడా ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడంతో బీసీ రిజర్వేషన్ల బిల్లు జీవో నెంబర్ 9 ద్వారా అమలు చేయడానికి ప్రయత్నం చేసి అది నిలబడకుండా పోయిందని దీనికి పూర్తి బాధ్యత కేంద్ర బిజెపి ప్రభుత్వం వహించాలన్నారు ఇప్పటికైనా తెలంగాణలో 8 మంది ఎంపీలు 8 మంది ఎమ్మెల్యేలు కేంద్ర బీజేపీ ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి బీసీ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్,వడ్లూరి కిషోర్ కుమార్,కన్నం సదానందం, సిరికొండ పోచయ్య, సల్ల కుమార్, గిరవేణి రాజు, ఎం కిరణ్, సిరికొండ మదనయ్య, సల్ల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ హృద్రోగులకు పునర్జన్మయిస్తుంది..

-సిపిఆర్ స్పెషల్ ట్రైని డాక్టర్ వరుణ..

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 18 ( తెలంగాణ పత్రిక)







వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శుక్రవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వీణవంక డాక్టర్స్ బృందం చే గుండెపోటు వచ్చినప్పుడు సిపిఆర్ పై అవగాహనను విద్యార్థి విద్యార్థులకు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ కె రాజిరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా డాక్టర్ వరుణ మాట్లాడుతూ.. గుండెపోటు వచ్చినప్పుడు అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడటానికి సీపీఆర్ విధానాన్ని ప్రయోగాత్మకంగా విద్యార్థులకు వివరించారు. సీపీఆర్ మ్యాన్ కిన్ బొమ్మ ద్వారా చేసి చూపించారు ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు వెంటనే 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి వ్యక్తిని పిలిచినప్పుడు సిపిఆర్ స్పందన లేకున్నా వ్యక్తి శ్వాసను పరిశీలించి వెంటనే సిపిఆర్ చేయాలని తెలిపారు. సి పి ఆర్ విధానము ద్వారా చావు బతుకులో ఉన్న వ్యక్తిని బ్రతికించి వచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రజనీకాంత్, డాక్టర్ తేజస్విని,ఆశా వర్కర్లు కళాశాల గ్రంథ పాలకుడు ఎన్ రామ్మోహన్ అధ్యాపకులు రవీందర్, భాస్కర్,కత్తెర శాల, శోభన్ బాబు,జయపాల్ రెడ్డి,కరుణ,కల్పన, శైలజ,స్వప్న, రాజశేఖర్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలలో బీసీలకి 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలి

-గూట్ల తిరుపతి

చిట్యాల,అక్టోబర్ 18( తెలంగాణ పత్రిక):



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని చిట్యాల మండల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు శనివారం మండలంలోని వ్యాపార వాణిజ్య, షాపులను మూసి వేయించి బంధులో పాల్గొన్నారు.అనంతరం భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గూట్ల తిరుపతి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎన్నికల ముందు రాహుల్ గాంధీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఇచ్చిన మాటకు బీజేపీ అడ్డుపడటం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర బీసీ జేఏసీ ఐక్య కార్యాచరణ సంఘం తీసుకున్న నిర్ణయం ప్రకారంగా ఈరోజు రాష్ట్ర బంద్ లో పాల్గొన్నానని చెప్పారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి 42 శాతం బీసీ రిజర్వేషన్ పార్లమెంట్లో బిల్లు పెట్టి పాస్ చేయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య,చిలుకల రాయకుమురు, ఏకు రవి, గడ్డం కొమురయ్య,తడుక కుమార్,బుర్ర శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్,చిలుముల రాజ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ కు మద్దతుగా న్యాయవాదుల విధుల బహిష్కరణ

-బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

వేములవాడ, అక్టోబర్,18,తెలంగాణ పత్రిక.



తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు నేడు తలపెట్టిన రాష్ట్ర బీసీ బంద్ కు మద్దతుగా వేములవాడ కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులు విధులు బహిష్కరించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు గుడిసె సదానందం మాట్లాడుతూ. రాష్ట్ర జనాభా ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని పోరాటం చేయడం న్యాయబద్ధమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నేరెళ్ల తిరుమల్ గౌడ్, నాగుల సత్యనారాయణ, పిట్టల మనోహర్ ,కోళ్ల శ్రీనివాస్, కిషోర్ రావు, పర్లపల్లి అంజయ్య, పెంట రాజు, జంగం అంజయ్య, రేగుల రాజ్ కుమార్, బొడ్డు గంగరాజు, పంపరి శంకరయ్య ,కనపర్తి రాజశేఖర్, జనార్ధన్, గుడిపల్లి మహేష్, ప్రశాంత్, అజయ్, మల్లేశం మహిళా న్యాయవాది పావని పాల్గొన్నారు.

# హై కోర్ట్ లో ఉన్నటువంటి 42% బీసీ రిజర్వేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి

**-బీసీలకు రాజ్యాధికారం రావాలి అంటే 42% రిజర్వేషన్ అమలు చేయాలి**

మంగపేట,అక్టోబర్18 (తెలంగాణ పత్రిక)

ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రం లో బీసీ రిజర్వేషన్ హై కోర్ట్ లో ఉన్న 42% రిజర్వేషన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలనీ బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు రాజుపేట నుండి కమలాపురం అంబెద్కర్ సెంటర్ వరకు సుమారు రెండు వందల టువీలర్ బండ్లతో ర్యాలీ నిర్వహించడం జరిగింది మంగపేట మండలంలో అన్ని షాపులు స్కూల్ లు సంపూర్ణ బంద్ చేయడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వలు 42% రిజర్వేషన్ అమలు చేయకపోతే రాబోయే రోజులలో బీసీ జేఏసీ సంఘాలు తగిన గుణపాఠం చెప్పుతాం అని బీసీ జేఏసీ ప్రజా సంఘాలు మరియు ఎమ్మార్పియస్ మాల మహానాడు నాతికన కుల సంఘాలు బీజేపీ,బిఆర్ఎస్ , రాజకీయ పార్టీలు మద్దతుగా తెలుపడం జరిగింది ఎన్నో దశబ్దలుగా



బీసీ రిజర్వేషన్ లేక ఇబ్బదులకు గురి అవుతున్నాం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ అమలు చేసి మమ్ములను రాజ్యాధికారం లోనికి తీసుకెళ్ళేవిదంగా బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఇట్టి బంద్ ర్యాలీ కార్యక్రమం లో అన్ని కులాల నాయకులు మరియు అన్ని పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కారిక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది తదాంతరం కమలాపురం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగిందిప్రతి వర్గానికి సమాన హక్కులు ఇవ్వాలని స్పష్టంగా పేర్కొంది.బీసీ వర్గాలు కూడా ఈ దేశ నిర్మాణంలో, అభివృద్ధిలో కీలకమైన పాత్ర పోషించాయి.అయితే రాజకీయంగా, ఆర్థికంగా, విద్యలో వెనుకబడిన బీసీ వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వడం రాజకీయ ఉపకారం కాదు – రాజ్యాంగబద్ధమైన హక్కు.డాక్టర్ అంబేద్కర్ దృష్టిలో "సమాజంలో వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక రక్షణ" అవసరం అని ఆర్టికల్ 15(4), 16(4), 340 వంటి రాజ్యాంగ ఆర్టికల్స్ ద్వారా స్పష్టంగా చెప్పారు. ఆర్టికల్ 15(4) %-% సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక ప్రణాళికలు ఆర్టికల్ 16(4) -ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ హక్కు ఆర్టికల్ 340 %-% వెనుకబడిన వర్గాల కమిషన్ ఏర్పాటు ఇది బాబాసాహెబ్ చూపిన సమానత్వం మార్గం. ఇప్పుడు తెలంగాణలో 42% బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రజాస్వామ్యానికి శక్తివంతమైన సంకేతం. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లుకు ఆమోదం ఇవ్వడం ద్వారా బీసీ వర్గాలపై న్యాయం చేయాలి. ఇది రాజకీయ నిర్ణయం కాదు, రాజ్యాంగ

# రాజ్యాంగం కల్పించిన పద్ధతి లో బిసి రిజర్వేషన్ బిల్లును వెంటనే పార్లమెంట్ లో ప్రవేశ పెట్టాలి

**-మలి దశ తెలంగాణా ఉద్యమకారుడు, రాష్ట్ర నాయుకులు న్యాయవాది నగేష్ రాథోడ్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 18

హుజూర్ నగర్ నియోజకవర్గ స్థాయిలో పట్టణం నందు అఖిలపక్ష పార్టీ, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలోనిర్వహించిన బీసీ బందుకు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిది. బీసీల ఆత్మగౌరవం కోసం.. 42% రిజర్వేషన్ల సాధన కోసం.. అఖిలపక్ష నాయకత్వంలో నేడు చేపట్టిన పట్టణ బంద్ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో సంపూర్ణ బంద్! జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కే వరకు పోరాటం ఆగదని,బీసీల న్యాయమైన హక్కుల పరిరక్షణ కోసం, చట్టబద్ధత కోసం తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ పిలుపునిచ్చిన 'తెలంగాణ బంద్'



ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోందని న్యాయమైన డిమాండ్ల కోసం పార్టీ ఎప్పుడు బీసీ ల పక్షాన ఉంటుంది అని,స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని,బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం చట్టం చేసి, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని .బీసీ జేఏసీ నాయకుల నిర్వహించిన బంద్ కార్యక్రమం లో టిఆర్ఎస్ వాణి ని నాయకులు బలంగా వినిపించడం జరిగింది అని సామాజిక న్యాయం, సమానత్వం కోసం జరుగుతున్న ఈ బంద్కు మనమంతా స్వచ్ఛందంగా మద్దతు తెలిపి, విజయవంతం చేద్దాం అని అఖిలపక్ష నాయకులు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మలి దశ తెలంగాణా ఉద్యమకారుడు, రాష్ట్ర నాయుకులు న్యాయవాది నగేష్ రాథోడ్ మాజీ సర్పంచ్ కీతారామారావు,సంకబుడ్డి నరసయ్య మాజీ సర్పంచ్, కీతవారిగూడెం,మామిడి వెంకటేశ్వర్లు గ్రామ శాఖ అధ్యక్షులు కీత వారిగూడెం,కీత నాగరాజు, బీసీ సెల్ ఉపాధ్యక్షులు, గరిడేపల్లి,బానోత్ సైదా నాయక్,మల్లెపల్లి నరసింహారావు, కీతా కృష్ణమోహన్, ముత్తినేని సంజయ్ బాబు, ములకలపల్లి రాంబాబు,సుందరయ్య, రామిశెట్టి మురళి,ఇస్లావత్ బాలాజీ, భూక్య చంద్రమౌళి, గోబ్బి రాము, అంజి, మేరిగ సాయికుమార్, ఎస్కే సైదా హుస్సేన్, బెల్లంకొండ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల బందుకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతుతో విజయవంతం

**-బిజెపి అండతో ఒక బీసీ ప్రధాని కేంద్రకాబినెట్లో 27 మంది ఓబీసీ మంత్రులు**

**-రాష్ట్రంలో ఉండాల్సిన 8 బీసీ మంత్రులు అయితే ముగ్గురు మంత్రులే ,కాంగ్రెస్ ఇదే బీసీల పట్ల చిత్తశుద్ధి**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 18:

జిల్లా కేంద్రంలో బీసీ సంఘాల బందుకు పిలుపునివ్వడంతో భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతుతో జిల్లా కేంద్రంలో ప్రధాన కూడలిలో ర్యాలీగా వెళ్లి ఉన్న వాణిజ వర్తక సంస్థలు రోడ్డు రవాణా, విద్యాసంస్థలు షాపింగ్ మాల్ లో బందుకు సహకరించమని చెప్పి స్వచ్ఛందంగా బందుకు సహకరించడం జరిగింది. తదనంతరం వనపర్తి రోడ్డు రవాణా సంస్థ బస్ డిపో ముందర ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వనపర్తి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డిలో 42% రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పి, కాంగ్రెస్ ప్రభుత్వమే కోర్టు కేసు వేసి అడ్డంపడుతున్నారు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా ప్రజలని మోసం చేస్తున్నారు. జనాభాల శాతం పరంగా 52 ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను 42 శాతం కాకి లెక్కలు



చూపించారు, 42% రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో కాకుండా చట్టసభల్లో కూడా అమలు చేసి ఇచ్చిన హామీని కూడా నిలబెట్టుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అంత చిత్తశుద్ధి ఉంటే ఈ రాష్ట్రంలో బీసీలు 8 మంది మంత్రులనుండాలి ముగ్గురే ఉన్నారు ఉన్నవారికి ఇచ్చిన మంత్రి శాఖలు చిన్నవి బీసీ వెల్ఫేర్, దేవాలయ, మత్స్యశాఖ కేటాయించారు మున్సిపాల్ అడ్మిషన్ రెవెన్యూ ఆర్థిక శాఖ లాంటి పెద్ద ఫోటోపోలియో ఇవ్వరు బీసీల పట్ల మొసలి కన్నీరు కాకపోతే నామినేటెడ్ పోస్టుల్లో ఎందుకు బీసీలకు స్థానం కల్పించలేదు. బీసీలలో ఆత్మఘోష ఉంది అంతర్మాదనం ఉంది కాబట్టి. తెలంగాణలో బీసీలు సీఎం ప్రకటించింది ప్రధాన నరేంద్ర మోడీ, క్యాబినెట్లో 27 మంది ఓబీసీ మంత్రులు ఉన్నారు ఒక బీసీని ప్రధాని చేసిన ఘనత బిజెపి బిజెపి నిజాయితీని ఎవరు శంకరించలేరు మందకృష్ణ మాదిగ, చేస్తున్న పోరాటం చూసి మాదిగ రిజర్వేషన్ చేశామని మాట ఇచ్చి అమలు చేసిన ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యమైందో, ప్రతి బీసీ ఇంట్లో సాధించాలనే తపన ఉంది బిసి రాజాధికారం కూడా సాధ్యమవుతుంది 42 రిజర్వేషన్ అమలు చేసేంతవరకు పోరాటం చేసామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, మాజీ ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్,మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ, జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్ జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, చిత్తారి ప్రభాకర్, మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాములు, కదిరే మధ, జిల్లా పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శి సుగురు రాములు,నవీన్, అరవింద్, విజయ్, రాయన్న సాగర్, మధుసూదన్ రెడ్డి ఉపాధ్యక్షులు ఉపేందర్, అంజి ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు రవి బీజేవైఎం పట్టణ అధ్యక్షులు రాజు, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు చాణిక్య శివ చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ బంధు లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, అక్టోబర్ ,18,తెలంగాణ పత్రిక.

వేములవాడ బస్ డిపో ముందు బైఠాయించి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బీసీ సంఘాల జెఏసీ ఇచ్చిన పిలుపు మేరకు వారికి మద్దతుగా వేములవాడ ఆర్టీసీ డిపో వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అధ్వర్యంలో ధర్నా. వేములవాడలో కొనసాగుతున్న బంద్...బైక్ పై వెళ్ళి స్వయంగా పరిశీలిస్తున్న వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్.తెల్లవారుజామున నుండే డిపో నుండి బస్సులు బయటకు వెళ్లకుండా ధర్నా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే



ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా, రిజర్వేషన్లపై ప్రధాని మోడీ దగ్గర ఎందుకు మాట్లాడలేకపోతున్నారని ప్రశ్నించారు. బీజేపీ ఎంపీలు ఇక్కడ "సై" అంటూనే, ఢిల్లీకి వెళ్ళాక "నై" అంటున్నారని తీవ్రంగా విమర్శించార బీసీ బిడ్డల నోటివద్దకు వచ్చిన బుక్కను తీసివేయవద్దని హెచ్చరించారు అలాగే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల పోరాటానికి బీఆర్ఎస్ నేతలు మద్దతు ఇవ్వలేకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు బిల్లుకు మద్దతుగా బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడలేని బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా బీసీ బిల్లుకు అనుకూలంగా స్పష్టమైన వైఖరి వెల్లడించాలని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# వేములవాడ రాజన్నను దర్శించిన శ్రీ శ్రీ శ్రీ దత్తగిరి మహారాజ్

వేములవాడ, అక్టోబర్ ,18,తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని బర్దిపూర్ (సంగారెడ్డి జిల్లా) కు చెందిన శ్రీ శ్రీ శ్రీ దత్తగిరి మహారాజ్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి రాగానే ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య స్వస్తి వచనాలతో స్వాగతం పలికారు. శ్రీ స్వామి వారి దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదాన్ని ఆలయ అధికారులు మహారాజ్ కి అందజేశారు.వారి వెంట ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వహణ అధికారి జి అశోక్ కుమార్ ఆలయ పర్యవేక్షకులు రాజేందర్ ఆలయ అర్చకులు వేద పండితులు ఉద్యోగులు ఉన్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై బోధన్ పట్టణం 18తేదీ. న బంద్ విజయవంతం.

**పార్లమెంట్ లో బీసీలకు 42% రిజర్వేషన్లు హక్కుల సాధనకోసం పోరాటం.**



తెలంగాణ దినపత్రిక : అక్టోబర్ 18.

బోధన్ పట్టణంలోని బిసి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి 18తేదీ. న బంద్ కు బీసీ సంఘాల ఐక్యవేదిక కు స్థానిక అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు ఇస్తూ శనివారం రోజున ఉదయం 6 గంటల నుండి బందులో జెండాలు ఏజెండాలు పక్కన పెట్ట, బీసీ సంఘాల నేతలతో అంబేద్కర్ చౌరస్తా నుండి న్యూ బస్ స్టాప్ మార్గమున ఆచంపల్లి, పోస్టు ఆఫీస్,వరకు ర్యాలీని నిర్వహించడం జరిగింది.అనంతరం బోధన్ బస్ డిపో ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పార్లమెంట్ లో అమలు చేయాలని బీసీ సంఘాల నేతలు రాజకీయ పార్టీ నాయకులు కలిసి నినాదాలు చేశారు. బీసీ జేఏసీ నాయకులు స్థానిక అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఈ బంద్ కు సంపూర్ణంగా మద్దతిచ్చి బోధన్ లో ఉన్న ప్రయివేటు విద్యాసంస్థలు ప్రభుత్వ విద్యా లయాలు, బ్యాంకు లు వాణిజ్య సంస్థలు వ్యాపా రస్తులు, పెట్రోల్ బంకు లు, స్వచ్ఛంగా బంద్ చేసి,18తేదీ.న బంద్ ని విజయవంతం చేయడం జరిగింది.బోధన్ నియోజకవర్గం బంద్ కు అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు తెలిపినందుకు బీసీ సంఘాల ఐక్యవేదిక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జాక్ చైర్మన్ గాండ్ల రవీందర్ యాదవ్,వైస్ చైర్మన్ సుధాకర్ చారి జాక్ నేతలు గుమ్ముల అశోక్ రెడ్డి. బీర్కూర్ శంకర్(బుజ్జి) సంజీవ్ కుమార్, గంగాధర్ గౌడ్ .మాజీ ఏఎంసీ. చైర్మన్ వి.ఆర్. దేశాయ్. ఎంఏ.రజాక్ నాగుల రవిశంకర్ గౌడ్, జిమ్ శ్రీను, శేఖర్, పవన్ కుమార్, అశోక్ చారి, గుంత గంగాధర్, ప్రభాకర్ చారి హన్మడ్లు చారి, అబ్బన్న, భావానిపెట్ శ్రీనివాస్,శంకర్ గౌడ్,లక్షన్ పటేల్, నర్సింగ్ అప్ప,సంజీవ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి దీపావళి పండగ ఆఫర్లపై అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ



సంగారెడ్డి అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

సంగారెడ్డి లో దీపావళి పండుగ సందర్భంగా ఆఫల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తున్నారని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారిక వెబ్సైట్లో మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. ప్రజలు ఎమ్మెస్సీ ఎం వాట్సాప్ లలో మాత్రమే బుక్ చేసుకోవాలని లేని ఎడల మోసపోతే 1930 కి ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ కోరారు. దీపావళి పండుగ అంటే అందరికీ పెద్ద పండుగ కాబట్టి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పండుగలను బట్టి ప్రమాదకరమైన వెబ్సైట్ మోసగాళ్లు ఉన్నారు కాబట్టి అందరిని గుర్తి చేసుకొని మోసపోకుండా పని జరుపుకొని పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన తెలియజేశారు.

# క్యాన్సర్ తో మృతి చెందిన బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

వేములవాడ, అక్టోబర్,18, తెలంగాణ పత్రిక.



క్యాన్సర్ వ్యాధితో చనిపోయిన కుటుంబానికి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ ఆర్థిక సాహయం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగర వెంకటస్వామి మార్కర్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూరగాయల కొమరయ్య నాగుల విష్ణు ఖమ్మం గణేష్ కొండ శేఖర్ తదితరులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# ఇటీవల మృతి చెందిన రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన నర్సాగౌడ్

**50 కిలోల బియ్యం వంట సామాగ్రి అందజేత**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 18



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దోసలగూడెం కాలనీకి చెందిన తుమ్మల రమేష్ గ్రామపంచాయతీలో వాటర్ మేన్ గా పనిచేస్తూ ఇటీవల దురదృష్టవశాస్తు మరణించగా నేడు వారి కుటుంబాన్ని మా అనాధ అభాగ్యుల వ్యవస్థాపకులు ఆశ్రమ నిర్వహకలు "మల్లుగారి నర్సగౌడ్" వారి ఓదార్చి పరామర్శించి బాధిత కుటుంబానికి తనవంతు సహాయంగా 50 కిలోల బియ్యం తోపాటు వంట సామాగ్రిని అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఆ దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుతూ ప్రభుత్వం వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం అన్ని డివిజన్ వాళ్లంతా పాదయాత్రతో నిరసన తెలిపారు (జూలైవాడ నుంచి అంబేద్కర్ విగ్రహం)



తెలంగాణ పత్రిక అనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 18

బీసీలకు 42% రిజర్వేషన్ కచ్చితంగా ఇవ్వాలని డివిజనల్ అందరూ పాదయాత్రలతో నిరసన తెలిపారు. జులైవాడ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా బీసీ బంద్

-బీసీ బిల్లును వెంటనే ఆమోదించాలి

-బీసీ బంద్ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఓదెల అక్టోబర్ 18 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణ బీసీ జేఏసీ మరియు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేటు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి కేంద్ర బిజెపి ప్రభుత్వనికి వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు సీఎం రేవంత్ రెడ్డి బి.సిలకు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి జీవో నంబర్ 9 ను తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టి బీ.సీలకు న్యాయం చేయాలని ఎంతో కృషి చేసారని డిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర వేలాది మందితో ధర్నా నిర్వహించినప్పటికీ కూడా కేంద్ర బీజేపీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు అని తెలంగాణ నుండి 8 మంది ఎంపీలు మరియు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడంలో విఫలం అయ్యారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరీ రవి గౌడ్,జంగం కొమురయ్య ,గాజుల శివశంకర్, తుమ్మల బాబు,మధ్యల రామకృష్ణ, ఆసరి ఎర్రయ్య,తోట్ల ఉదయ్, మాటూరి ఎల్లయ్య,తుమ్మల సదయ్య, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురంలో అక్రమంగా నిల్వ చేసిన బాణాసంచా

-ఒకరిపై కేసు నమోదు చేసిన పోలీసులు



మంగపేట,అక్టోబర్ 18( తెలంగాణ పత్రిక):

మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన తాటిపల్లి రాజేందర్ అనే వ్యక్తి ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా చిలకలూరిపేటలో గుర్తుతెలియని వ్యక్తుల వద్ద నుండి తక్కువ ధరకు దీపావళి బాంబులు కొనుగోలు చేసి జనావాసాల మధ్య గల తన ఇంటిలో అక్రమంగా నిలువ చేసిన విషయం తెలుసుకొన్న మంగపేట ఎస్సై సూరి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం దాడులు నిర్వహించగా సుమారు 1,89,265 రూపాయల విలువ గల (బాణాసంచా) దీపావళి బాంబులను స్వాధీనం చేసుకొని తాటిపల్లి రాజేందర్ మీద కేసు నమోదు చేశామని తెలిపారు. మంగపేట మండలంలో ఎవరైనా అనుమతి లేకుండా దీపావళి బాంబులు అమ్మిన లేదా అక్రమంగా నిలువ ఉంచుకున్న వారి మీద చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును అని సూరి హెచ్చరించారు.దీపావళి బాంబులు అమ్మే వర్తకులు తప్పనిసరిగా అగ్నిమాపక, గ్రామపంచాయతీ, పోలీసు వారి అనుమతి తీసుకొని షాపుల వద్ద తగిన భద్రత ఏర్పాట్లు చేసుకొని షాపులు ఏర్పాటు చేసుకోవాలని సూరి కోరారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 18



రాష్ట్ర పార్టీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల కేంద్రంలో 42 శాతం బీసీ బిల్లుకు అమలు చేయాలని మద్దతుగా తెలంగాణ బందులో భాగంగా బి ఆర్ ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలో బైక్ ర్యాలీ స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో .బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాయత్రి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# బీసీ బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

-మాజీ మంత్రి జీవన్ రెడ్డి,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 18

బీసీ బిల్లును అడ్డుకునే వారు కూడా బంద్‌కు మద్దతు తెలుపుతున్నారని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ, దివ్యాంగుల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. బీసీ బందుకు నిరసనగా చేపట్టిన బందులో భాగంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల భారీ వాహన ర్యాలీ అనంతరం శనివారం మధ్యాహ్నం తహసిల్ చౌరస్తా వద్ద మంత్రి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవడానికి బీసీ సంఘాల



జేఏసీ బంధుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మద్దతు పలికిందని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. బీజేపీ నైజం రాష్ట్ర ప్రజలకే కాదు, దేశం మొత్తానికీ బహిర్గతమైందన్నారు.ప్రజల హక్కులను అడ్డుకోవడం, సామాజిక న్యాయాన్ని నిరాకరించడం వారి అలవాటని, అందుకే ఈ బంద్ కేవలం బీసీల కోసం మాత్రమే కాదు న్యాయం, సమానత్వం కోసం ప్రతి పౌరుడు ముందుకు రావాల్సిన రోజు అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తరఫున అఖిలపక్ష ప్రతినిధులు రాష్ట్రపతి, ప్రధానమంత్రిని కలవాలని పదేపదే లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసినా, కేంద్ర ప్రభుత్వం సమయం ఇవ్వడం లేదన్నారు. ఇది కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి బీసీల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ప్రజల హక్కుల కంటే రాజకీయ లాభాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,వివిధ కుల సంఘాలు, యూత్ నాయకులు,మహిళా నాయకులు పాల్గొన్నారు.

# కల్వరాల గ్రామంలో సంపూర్ణంగా బీసీ బంధు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 18:

వీపనగండ్ల మండల పరిధిలోనో కల్వరాల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు బీసీ బంధును విజయవంతం చేసిన కల్వరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు కాకుండా అడ్డుకుంటున్న కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నేడు నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ ఆధ్వర్యంలో కల్వరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ



నాయకులు బీసీ విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్స్ ఎందుకు అవసరమో తెలియజేసి జడ్పిటిసి పాఠశాల, ఎంపీపీస్ పాఠశాలను గ్రామంలోని 4 అంగన్వాడీ సెంటర్ లలో నేడు బంధు చేయడం జరిగింది. అంతకముందు జడ్పిటిసి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డికీ పాఠశాలలు బంధు చేయాలని కోరడం జరిగింది. అదే విధంగా గ్రామంలోని అన్ని బెల్ట్ షాప్ లు, హెూటల్స్,కిరణ్ షాప్ కూడా మూసివేయించడం జరిగింది. గ్రామ ప్రజలు అందరూ బీసీ బంధులో స్వచ్ఛందంగా పాల్గొని సహకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత దయాకర్, కొత్తకోట భాస్కర్, పొచమోని తిరుపతయ్య, సత్తూరు భాస్కర్ గౌడ్, మండ్ల రాముడు, పొచమోని మల్లేష్, జలకం నితీష్, తడకల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండల కేంద్రంలో బీసీలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్..

తల్లాడ, తెలంగాణ పత్రిక అక్టోబర్ 18

తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బీసీ అనుబంధ సంఘాల నాయకులు భారీ ఎత్తున పాల్గొని ర్యాలీలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర బీసీల బంద్ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వెనకబడిన వర్గాల ప్రజలు ఉన్నారని గతంలో ప్రభుత్వాలు ఏమి బీసీల రిజర్వేషన్ గురించి పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చిత్తశుద్ధితో 42% రిజర్వేషన్ ప్రకటించినప్పటికీ బిజెపి కేంద్ర ప్రభుత్వం దీనిని పెడచెవిన పెట్టిందన్నారు. అన్ని రంగాలలో బీసీలు చైతన్యవంతం కావాలని అన్ని రంగాలలో రాణించాలని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్





గాంధీ ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లు క్యాబినెట్లో ఆమోదం పొందింది కానీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బీసీల పట్ల చిన్న చూపు చూస్తుందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏదైనా మాట ఇస్తే ఆ మాట నెరవేర్చేందుకు ఖచ్చితంగా కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి నాయకులు బీసీ నాయకులను నమ్మించి మోసం చేస్తుందని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తల్లాడ మండల కాంగ్రెస్, సిపిఎం నాయకులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు అందరు పాల్గొనడం జరిగింది.

## సంగారెడ్డి పట్టణంలో బస్సులతో సహా అన్ని బంధు పాటించడం జరిగినది

సంగారెడ్డి అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

సంగారెడ్డి పట్టణంలో బస్టాండు నుంచి మొదలుకొని సంగారెడ్డి నేషనల్ హైవే చౌరస్తా వరకు నిరాహార దీక్షలు చేశారు. కొత్త బస్టాండ్ నుంచి సంగారెడ్డి చౌరస్తా నేషనల్ హైవే వరకు నడుచుకుంటూ వెళ్లి రహదారిపై ఎన్ని అడ్డంకులు ఉన్నా ఎండలో ప్రజలు మాకు 42% కావాలని రిజర్వేషన్ల తడాకా ఏందో చూపిస్తామని దహంతో యాత్ర చేశారని వారు తెలిపారు. ఇస్తామన్నటువంటి గవర్నమెంట్ తెలంగాణలో ఏం జరుగుతుందో అర్థం కాకుండా ఉందని రేవంత్ రెడ్డిని గద్దదించేలా పనిచేయాల. లేదా రేవంత్ రెడ్డి కొనసాగింపు ఉండాలా అని ప్రశ్నార్థకంగా మిగిలిన సమస్య ఆత్మకంగా సంగారెడ్డిలో జరుగుతున్నటువంటి విభేదాలు ఏడికి పోతాయో అర్థం కాకుండా ఉన్నది. ఇలాంటి అప్పుడు పార్టీలకు అనుగుణంగా కాకుండా ప్రతి పార్టీ వారు కూడా బీసీ బందుకు పిలుపునివ్వడం జరిగినది. హైవేను నిలిపివేస్తూ ధర్నాలో వివిధ రకాలుగా మాట్లాడుతూ ఎన్ని రకాలుగా ప్రయోగం చేసిన 42 శాతం రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని ధర్నాలో ఉన్నటువంటి వ్యక్తులు వాళ్ళ ఉన్న ఉద్వేకాన్ని వ్యక్తం చేశారు ఇలాంటి అప్పుడు రొయ్యలు గానీ ప్రభుత్వం గానీ పట్టించుకునే విధంగా ఉండాలని లేని పక్షంలో ఎవరికి వారే





యమునా తీరే అన్నట్టు ఉంటుందని తెలంగాణ ప్రజలు ఆరోపించారు. సంగారెడ్డి చౌరస్తాలో రకరకాలుగా ధర్నాలు చేస్తూ రకరకాలుగా రేవంత్ రెడ్డి పై వెన్నుపోటు పొడిచిన అటువంటి రేవంత్ రెడ్డిని గద్దెదించేలా ఉండాలని తెలపడం జరిగినది. అలాంటప్పుడు ఇలాంటి గవర్నమెంట్ ఎందుకని ఏ ఒక్క వాగ్దానం లేని గవర్నమెంట్ కానీ ఆరు గ్యారంటీలని అందరినీ నిండా ముంచిన రేవంత్ రెడ్డి. ఏమి చేయలేని టిఆర్ఎస్ పార్టీ అని. అసలే పూనుకొని బిజెపి పార్టీ ఏమనాలో ఆలోచన తెలవకుండా రైతులు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పార్టీలు ఒకటేనని అందులో విభేదాలు ఉన్న విషయాలు అందరికీ తెలుసని ప్రతి చిన్న పిల్లవాడికి అడిగిన ఏ పార్టీ అంటే టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ఈ మూడు పార్టీలనే తప్ప మిగతా పార్టీలు అని చెప్పే పరిస్థితుల్లో చిన్నారులు కూడా లేరని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. రెండు సంవత్సరాల మూడు నెలలైనా సర్పంచ్ ఎలక్షన్లు పెట్టకపోవడం గవర్నమెంట్ యొక్క నిర్లక్ష్యమని ప్రజలు మండిపడుతున్నారు. అది చేస్తాం ఇది చేస్తాం అని వాగ్దానాలు చేసినటువంటి ప్రభుత్వం ఏది చేయకుండా పోయిందని ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలి ప్రభుత్వాలు గానీ ప్రభుత్వాలు వారికి వారగా దోచుకుని ప్రయత్నాలు చేస్తున్నటువంటి ప్రయోగాలను ప్రజలు తెంపుకొట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలకు పార్టీలు ఆమె ఇవ్వడమే తప్ప హామీలను అమలు చేయడం కూడా అదొక అనుభూతిలా ఉంటుందని ప్రజలు ముందుకెళ్లే అవకాశం ఉంటుందని తెలపడం జరిగినది.దీని పరిణామాలు రేపు మాకు ఎలా ఉంటాయో ఎవరికి తెలవకుండా ఉన్నాయని విశ్లేషకులు విమర్శిస్తున్నారు.

## పోత్కపల్లి గ్రామంలో 42%రిజర్వేషన్ అమలు చేయాలనీ రాస్తారోకో కార్యక్రమం

ఓదెల అక్టోబర్ 18 ( తెలంగాణ పత్రిక )

ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామములో బీసీలకు మద్దతుగా 42% రిజర్వేషన్ కల్పించాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పెద్ద ఎత్తున ఒక గంట పాటు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించి పెద్ద ఎత్తున్న నినాదాలు చేసి.42% రిజర్వేషన్ బిల్లు వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. అనంతరం పోత్కపల్లి ఎస్ఐ దీ కొండ రమేష్ పోలీసులతో వచ్చి ఆందోళన



కార్యక్రమాన్ని వీరమింపజేశారు. ఓదెల మండలంలోని అన్ని గ్రామాలలో వాణిజ్య వ్యాపార సంస్థలు,బ్యాంకులు,పాఠశాలలు,కాలేజీలు స్వచ్ఛందంగా బంద్ కి సహకరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండలం అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,మాజీ జడ్పీటీసీ రెడ్డి శ్రీనివాస్ గౌడ్,చర్లపల్లి సురేష్ గౌడ్,బినవేణి పర్శరాములు,గోవిందుల ఎల్లస్వామి,వేయిగాండ్ల తిరుపతి,గడ్డం అజయ్,జీల రాజు,గట్టు వినయ్ గౌడ్, మారెల్లి రవీందర్, వేణు మరియు బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు